



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 27-7-2025 పేజీలు: 23


### బెంగాల్ విద్యార్థిని మిస్టరీ కేసులో
# కొత్త మలుపు..!



- రెండు ఏళ్లగా న్యాయం కోసం తండ్రి పోరాటం
- ఎట్టకేలకు సిబిఐ విచారణకు ఆదేశించిన సుప్రీంకోర్టు
- హత్యగా విద్యార్థి తల్లిదండ్రుల అనుమానం
- అప్పటి ఫోర్త్ టౌన్ పోలీసుల నిర్వాహకం.. నేడు సీబిఐ దర్యాప్తు
- గత ముగ్గురు సీపీ హయాంలో తూతూ మంత్రంగా సాగిన విచారణ
- నాడు స్పెషల్ ఆఫీసర్.. నేడు విశాఖ సీపీగా అదే అధికారి
- విశాఖ పోలీసులతో న్యాయం జరగలేదని సుప్రీంకోర్టును ఆశ్రయించిన తల్లిదండ్రులు
- స్పందించిన సుప్రీంకోర్టు
- నేడో రేపో సీబిఐ ముందు విశాఖ పోలీసులు..!




2వ పేజీలో

### పారిశుధ్య కార్మికులు కృషే
# సఫాయి మిత్ర అవార్డు



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషితోనే భారతదేశంలో సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరీలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ప్రధమ స్థానం దక్కిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు,విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .శ్రీ భరత్ పేర్కొన్నారు. శనివారం విశాఖ బీచ్ వద్ద గల ఎ.యు. కన్వెన్షన్ నందు జీవీఎంసీ నిర్వహించిన స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమానికి వారు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ కమిషనర్ కె.ఎస్ విశ్వనాథన్, విశాఖ పార్లమెంటు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఏపీ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, డి.సి.సి.బి చైర్మన్ కోన తాతారావు లతో కలిసి (తరువాయి 2వ పేజీలో)

### మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరితగతిన
# పట్టాలెక్కించాలి



- ఆగస్టులో టెండర్లు ముగించి, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభించండి
- వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్లతో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, జూలై 26, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరితగతిన పట్టాలెక్కించాలని, సంబంధిత అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని, ప్రణాళికాయుతంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఎన్.హెచ్.ఎ.ఐ. పీడీ ప్రభాకర్, ఆర్&బి ఎస్.ఈ., ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. (తరువాయి 2వ పేజీలో)

### అయోధ్య రామ మందిర నమూనా
# ఆలయం మూసివేత..!






- నిర్వాకుడికి శఠగోపం పెట్టిన దేముడు
- భక్తి ముసుగులో దందాకు పాల్పడిన నిర్వాహకులు
- నిర్వాహకులపై వరుస ఆరోపణలు, విమర్శలు
- రాముడు పేరుతో భారీ మోసం
- నమూనా ఆలయ మూసివేతకు పోలీసుల ఆదేశాలు
- సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వాళ్లపై కేసులు నమోదు చేయాలి
- భక్తుల మనోభావాలు దెబ్బ తీశారు
- సూర్య కథనానికి స్పందించిన పోలీసులు

సూర్య ఎఫెక్ట్

2వ పేజీలో









# సఫాయి మిత్ర అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనే ధ్యేయంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పడిందని తెలిపారు. విశాఖ నగరం దేశంలోనే జాతీయస్థాయిలో సఫాయిమిత్ర సురక్షిత్ షహేర్ అవార్డు గా ప్రథమ స్థానం దక్కిందని ,విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దిన పారిశుధ్య కార్మికులకే ఈ అవార్డు దక్కుతుందని అందుకు వారందరికీ మేయర్ అభినందనలు తెలిపారు. ఈ అవార్డును డిల్లీ లో జరిగిన కార్యాక్రమం లో అందుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అవార్డులు పొందిన రోజే తిరుపతిలో అందరూ సమానమే అంటూ చీపురు పట్టి పారిశుద్ధ్య కార్మికులతో కలసి రోడ్లను ఊడ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నగరంలో 5800 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని విశాఖ నగరం చాలా పెద్ద నగరం అయినందున ఉన్న పారిశుద్ధ్య కార్మికుల కు అదనంగా పారిశుధ్య కార్మికుల నియామకాన్ని పెంచవలసిన అవసరం ఉందన్నారు. నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడంతో పాటు అవార్డుకు తోడ్పాటు అందించిన పారిశుద్ధ్య కార్మికులతో పాటు అధికారులు, నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ స్వచ్ఛ అవార్డుల సన్మాన కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ మంచి టెక్నాలజీని అందిపుచ్చుకొని విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని జీవీఎంసీ ఒక ఉద్యమంగా చేపట్టి ప్రజల సహకారంతో నిత్యం కృషి చేస్తుందన్నారు. స్వచ్ఛత పై ప్రజల్లో అవగాహన కల్పించకపోతే పారిశుద్ధ కార్మికులు ఎంత పని చేసినా ఫలితం శూన్యం అన్నారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ నగరం అభివృద్ధి చెందాలంటే మరింత పరిశుభ్రత అవసరమని, పెట్టుబడులు పెట్టే సంస్థలు పరిశుభ్రత, వాతావరణం, ట్రాఫిక్, రోడ్లు, మంచినీరు మొదలైనవి చూస్తారని, అందరి సమిష్ఠ కృషితోనే దేశంలో సఫాయిమిత్ర సురక్షిత్ షహేర్ అవార్డు జీవీఎంసీ కి ప్రథమ స్థానంగా దక్కిందని, అందరూ కలిసి పని చేస్తే మరిన్ని అవార్డులు జీవీఎంసీ కి దక్కుతాయని విశాఖ జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కష్టపడి పని చేయడం వలన జీవీఎంసీ కి స్వచ్ఛతలో మొదట ర్యాంకు వచ్చిందన్నారు. నెహ్రూ బజార్ వద్ద రాత్రి 12 గంటలకు ఇంట్లో పిల్లల్ని, కుటుంబాన్ని వదిలి విశాఖ పరిశుభ్రత కొరకు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికుల సేవలను స్వయంగా గమనించానన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# పట్టాలెక్కించాలి

విశాఖపట్టణం, విజయనగరం, అనకాలపల్లి జిల్లాల వరకు విస్తరించిన వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లపై సమీక్షించారు. ఏయే చోట్ల ఎంత భూమి అవసరం, స్థానిక సమస్యలు, ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా అనకాపల్లి, విజయనగరం, పాత, కొత్త జాతీయ రహదారులకు, బీచ్ కారిడార్ కు అనుసంధానం చేస్తూ 25 రోడ్లు కొత్తగా వేయనున్నామని, వాటిలో ఏడింటికి టెండర్లు పూర్తయ్యాయని, మిగిలిన వాటికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని వీఎంఆర్డీఏ కమిషనర్ తెలిపారు. ఆగస్టు మాసంలో అన్ని రకాల ఒప్పందాలు, టెండర్ల ప్రక్రియలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ నిర్దేశించారు. ఇప్పటి నుంచి మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించిన అన్ని రకాల పనులను ముమ్మరం చేయాలని, 2026 జూన్ లేదా జూలై నాటికి రోడ్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్ అండ్ బి, ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారులు సమన్వయం వహించి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు. నిబంధనల ప్రకారం భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి సమస్యలూ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రోడ్ల అభివృద్ధికి అనుగుణంగా సంబంధిత ప్రాంతంలో ఉండే విద్యుత్ స్తంభాలను మార్చాలని, పాత భవనాలను తొలగించాలని, ఫారెస్ట్ భూమికి సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. స్థానికుల నుంచి ఏమైనా సమస్యలు ఎదురైతే సావధానంగా మాట్లాడి పరిష్కరించాలని, ప్రాజెక్టు ప్రయోజనాల గురించి చెప్పి ఒప్పించాలని చెప్పారు. వచ్చే గిరి ప్రదక్షిణలోగా హనుమంతువాక, వెంకోజిపాలెం కూడళ్ల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు వేయాలని ఎన్.హెచ్.ఎ.ఐ. ప్రాజెక్టు స్థానిక డైరెక్టర్ ప్రభాకర్ కు కలెక్టర్ సూచించారు. ఏటా గిరి ప్రదక్షిణ సమయంలో ప్రజలు హైవే దాటే క్రమంలో ఇబ్బందులు ఎదురవతున్నాయని, ఈ ఏడాది కూడా సమస్య తలెత్తిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందీ రాకుండా, ప్రమాదాలు జరగుండా త్వరితగతిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, వినూత్నంగా ఆలోచించి ప్రాజెక్టు చేపట్టాలని, అలా చేస్తే ప్రజలకు ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. స్పందించిన పీడీ ఉన్నతాధికారులతో

# అయోధ్య రామ మందిర నమూనా ఆలయం మూసివేత..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ బీచ్ రోడ్ పార్క్ హెూటల్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గరుడ అయోధ్య రామ మందిర నమూనా ఆలయ నిర్వాహకులపై మొదటి నుంచి పలు ఆరోపణలు, విమర్శలు వెలువెత్తాయి. నిర్వాహకుల ప్రకటనకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న శైలిపై పలు అనుమానాలు రేకెత్తాయి.భక్తి ముసుగులో దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.నమూనా ఆలయం ప్రారంభం నుంచి లోపలికి వెళ్లే భక్తుల నుంచి 50 రూపాయల టికెట్ మేర వసూలు చేశారు. సుమారు 50 రోజులకు భక్తుల నుంచి టిక్కెట్ రూపేనా ఐదు కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తుంది.ఆలయ నమూనా నిర్మాణానికి తాము పెట్టిన పెట్టుబడి మూడింతలు రావాలనే ఆలోచనతో సీతారాముల కళ్యాణం పేరట మరో డ్రామాకు తెర లేపారు. ఒక్కొక్కరి నుంచి సుమారు మూడు వేల రూపాయల పైగా ఈ మేరకు వసూలు చేయడం జరిగింది.కోటి రూపాయల పైగా సీతారాముల కళ్యాణం పేరటం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. భద్రాచలం దేవస్థానం వేద పండితుల చేతులు మీదుగా సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని భారీ ఎత్తున ప్రచారం కూడా మొదలుపెట్టారు.ఆ దేవస్థానం అనుమతి లేకుండా ఇలా ప్రచారం చేయడంతో నిర్వాహకులపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చి పడ్డాయి. భద్రాచలం దేవస్థానం నిర్వహణ అధికారి సైతం విశాఖ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.తర్వాత నిర్వాహకులు హడావిడిగా ప్రెస్ మీట్ పెట్టి ఏదో సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోయింది. దేవుడి పేరుతో దందా చేస్తున్న నిర్వాహకుల అరాచకాలను సూర్య దినపత్రిక మొదటి నుంచి వరుసగా కథనాలు రాయడం మొదలు పెట్టింది. సూర్య దినపత్రిక కథనాలకు అటు జిల్లా యంత్రాంగం ఇటు పోలీసుల సైతం స్పందించడం జరిగింది. నిర్వాహకులపై పెద్ద ఎత్తున ఆరోపణలు అలాగే విమర్శలు వస్తుండడంతో పోలీసులు నమూనా ఆలయాన్ని మూసివేయాలని ఆదేశించడం జరిగింది. దీంతో తప్పనిసరి నిర్వాహకులు శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాన్ని మూసి వేయడం జరిగింది. సుమారు రెండు నెలలు ఈ నమూనా ఆలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఈ ఆలయ ప్రారంభం రోజునే నిర్వాహకులు తెలియజేయడం జరిగింది. సుమారు 50 రోజులపాటు టిక్కెట్ రూపేనా నిర్వాహకులు ఐదు కోట్ల రూపాయలను వెనకేసుకున్నట్లు తెలుస్తుంది.ఇంకా భారీగా ఆదాయాన్ని సంపాదించాలనే అత్యాశతో నిర్వహకులు భక్తి ముసుగులో పలు కార్యక్రమాలు నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే నమూనా ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని ప్రకటనలు చేశారు.అంతేకాకుండా విశాఖలో నిర్వహించిన గిరి ప్రదక్షిణ సందర్భంగా నగరవ్యాప్తంగా శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహణకు సంబంధించి ఫ్లెక్సీలను, స్టిక్కర్లను అంటించి బాగా ప్రచారం చేయించారు.పలువురు యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా కూడా వీడియో రూపంలో ప్రచారం చేయించారు. అయినప్పటికీ వారు అనుకున్న టార్గెట్ రీచ్ కాకపోవడంతో వివిధ రూపాలలో ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. దీనికి తోడు సీతారాముల కళ్యాణం ఏర్పాట్లకు సంబంధించి ఫ్లెక్సీ ఓనర్ తో మాట్లాడిన కాల్ రికార్డింగ్ కూడా బయటకు రావడంతో నిర్వాహకులు పై మరిన్ని విమర్శలు వచ్చి పడ్డాయి.దేవుడి పేరు చెప్పి భక్తుల మనోభావాలతో ఆటలాడుకున్న నిర్వాహకులపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరాముడు పేరుతో దందా చేపట్టిన నిర్వాహకుల తీరును ఎండగట్టారు.సోషల్ మీడియాలో విచ్చలవిడిగా ప్రోమోట్ చేసిన వ్యక్తుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.వీరి మూలన భక్తుల మనోభావాలు దెబ్బ తినేలా సోషల్ మీడియా పైడ్ ఆర్టిస్టుల తో విస్తృతంగా ప్రచారం చేయించారు. అలాగే మీడియాలో వచ్చిన కథనాల మేరకు పోలీసులు స్పందించి ఎట్టకేలకు విశాఖ బీచ్ రోడ్డు పార్క్ హెూటల్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గరుడ అయోధ్య రామ మందిరం నమూనా ఆలయాన్ని మూసి వేయించడం జరిగింది.

# బెంగాలీ విద్యార్థిని మిస్టరీ కేసులో కొత్త మలుపు..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలోని ఆకాష్ బైజుస్ విద్యార్థిని రీతు సాహు ఆత్మహత్య కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసు విచారణ బాధ్యతను సుప్రీంకోర్టు సిబిఐ కు అప్పగించింది. నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజ నిర్ధారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించింది. 2023 వ సంవత్సరంలో సాధన హాస్టల్లో ఉంటూ నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న రీతు సాహు 2023 జూలై 14న రాత్రి పదిన్నర గంటల సమయంలో భవనం పైనుంచి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. జులై 16 వ తేదీన ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె టెర్రాస్ మీదకు వెళ్ళినప్పుడు ఓ డ్రస్సు వేసుకున్న ఆ బాలిక, కింద పడిన సమయంలో మరొక డ్రస్సు ఒంటిపై ఉండటమే పలు అనుమానాలు తావిచ్చింది. కళాశాల యాజమాన్యం ఇది ఆత్మహత్యగా చెబుతున్నప్పటికీ బాలిక తల్లిదండ్రులు మాత్రం ఇది హత్య అంటూ గట్టిగా తెలియ చేయడం జరిగింది. టెర్రస్ పైనుంచి కిందన పడిన వెంటనే ఆమె అడ్రస్సు మారడం పట్ల బాలిక తల్లిదండ్రులు సందేహాలను వెలిబుచ్చారు. కింద పడిన వెంటనే ఆమె డ్రస్సును మార్చారని ఆరోపిస్తున్నారు.ఇందులో కచ్చితంగా కుట్ర కోణం ఉందని, కళాశాల యాజమాన్యం దీనికి బాధ్యత వహించాలంటూ విశాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.స్థానిక ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం కూడా జరిగింది.విచారణలో తీవ్ర జాప్యం కొనసాగుతూ ఉండటంతో చివరకు బాలిక తల్లిదండ్రులు హైకోర్టును కూడా ఆశ్రయించారు అలాగే బెంగాల్ సీఎంకు కూడా ఈ విషయం తెలియజేసి ఫిర్యాదు చేయడం జరిగింది. బెంగాల్ ప్రభుత్వం ఒత్తిడి మేరకు అప్పటి రాష్ట్రస్థాయి అడిషనల్ డీజీ డాక్టర్ శంకబ్రత బాగ్చీ విశాఖ వచ్చి ఈ ఘటనపై విచారణ చేయడం జరిగింది.అప్పటి సీపీ తో పాటు స్థానిక పూర్తిగా పోలీసులను కూడా ఈ కేసు పై విచారించడం జరిగింది.ఈ కేసు విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫోర్త్ టౌన్ సిఐ పై తూతుమంత్రంగా చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఆ బాలిక టెర్రస్ పైనుంచి కింద పడటం నుంచి సేకరించిన సిసి ఫుటేజ్ ఆధారాలతో అలాగే కళాశాల యాజమాన్యం అదేవిధంగా అక్కడ విద్యార్థులను ఈ కేసు విచారణలో భాగంగా ప్రశ్నించి పలు వివరాలు సేకరించడం జరిగింది.

ఇది హత్య అంటూ ఒకపక్క ఆ బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తూ ఉంటే, మరోపక్క కళాశాల యాజమాన్యం ఇక్కడ పోలీసులు ఆత్మహత్యగా భావిస్తున్నారు.విశాఖ పోలీసులు విచారణ పై నమ్మకం లేని బాలిక తల్లిదండ్రులు హైకోర్టు ఆ తర్వాత సుప్రీమ్ కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. తమ కుమార్తెను హత్య చేసి దానిని ఆత్మహత్యగా చూపించారని బాలిక తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు స్పందించిన సుప్రీంకోర్టు ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించింది.

### త్వరలో సిబిఐ విచారణ..?

సుప్రీంకోర్టు ఆదేశాలతో త్వరలోనే సిబిఐ ఈ కేసు విషయంపై విచారణ చేపట్టే అవకాశం ఉంది. విచారణలో భాగంగా సిపిఐ విశాఖ వచ్చే అవకాశం కూడా ఉంది. కళాశాల యాజమాన్యాన్ని అలాగే విశాఖపట్నం పోలీసులను కూడా ఈ కేసు విషయమై సి.బి.ఐ ప్రశ్నించనుంది. బెంగాలీ విద్యార్థి ఆత్మహత్య చేసుకుందా లేదా ఎవరైనా హత్య చేసి దానిని ఆత్మహత్యగా చిత్రీకరించారా అనే దానిపై సిబిఐ కూలంకషంగా విచారించే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.




# కుట్ర పూరిత ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి



**నర్సీపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త రాజకీయ కుట్ర జరుగుతుందని, కుట్ర పూరిత ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ రత్నాకర్ అన్నారు. శనివారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ పేరుతో వందమందిలో కేవలం నలుగురికి మాత్రమే లబ్ది జరుగుతుందన్నారు. ఈ రిజర్వేషన్ పేరుతో మనకు పడేసేది ఎంగిలి మెతుకులు మాత్రమేనని, ఈ ఎంగిలి మెతుకుల్లో ఎస్సీ వర్గీకరణ ముసుగులో వాటాల కోసం దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలు, నిరంతరం ఘర్షణ పడే విధంగా, మోడీ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి కుట్రపన్నారన్నారు. దీనికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, చంద్రబాబు ఇచ్చిన హామీలను, పక్కదోవ పట్టించేందుకే, రాష్ట్రంలో వేరే ఏ సమస్య లేనట్టు ఎస్సీ వర్గీకరణను తెరపైకి తీసుకు వచ్చారని, తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజిక వర్గాన్ని అన్ని రాజకీయ పార్టీలు, టార్గెట్ చేస్తూ అణగ తొక్కుతున్నాయన్నారు. దళితులందరికీ ఉమ్మడి మేనమామ, ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి మేనమామ అయిన జగన్మోహన్ రెడ్డి కనీసం ఈ విషయంపై నోరు మెదపక పోవడం, అత్యంత దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో ఎంగిలి మెతుకుల్లో వాటాల కోసం ఎస్సీ కులాలన్నీ నిరంతరం మాటల యుద్ధం చేస్తూ, రాజ్యాధికారం వైపు కనీసం కన్నెత్తకుండా, చూసే విధంగా కుట్ర పన్నాయన్నారు. ఉత్తర భారతంలో రైతులు వ్యవసాయ చట్టాన్ని వెనక్కి తీసుకునేంత వరకు, ఏ విధంగా పోరాటం కొనసాగించారో అదే తరహాలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా శాంతియుత నిరంతర పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కొప్పుల ప్రేమ్ బాబు, కొంద్రు కళ్యాణ్ నెల్లి సూరిబాబు, తనికెళ్ళ నాని, గుడాల శివ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

## వామపక్ష, ప్రజా సంఘ నాయకులు డిమాండ్



**పలాస, జూలై 26, మేజర్‌న్యూస్:** ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల పైన భారం మోపిందని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. శనివారం కాశీబుగ్గలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, సిపిఎం నాయకులు ఎన్.గణపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంకల మాధవరావు, రామారావు, కుసుమ, బాలకృష్ణ లు మాట్లాడుతూ.. పేదలపై విద్యుత్ భారాలను మోపడం సరికాదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయంలో స్మార్ట్ మీటర్లను బిగించినప్పుడు కూటమి ప్రభుత్వ నాయకులు స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయమని చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయో.. ప్రజలకు చెప్పాలని అన్నారు. ఆదానితో ఏర్పాటు చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దు చేయమని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాటగా ప్రభుత్వం కొనసాగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగించవద్దని అన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కరెంట్ చార్జీల భారాన్ని పేద ప్రజలపై వేయడం తగదని, స్మార్ట్ మీటర్ల తో సాగుతున్న దోపిడీని అరికట్టాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ఆదానితో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పారదర్శకత నిరూపించుకోవాలని అన్నారు. అదే విధంగా ఒక ప్రక్క పేద ప్రజలు పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కరెంట్ చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్ లను రద్దు చేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ఆగస్టు 5వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి, వీరస్వామి, అప్పన్న, ముకుందరావు, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

## : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్యుతాపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం అచ్యుతాపురం జంక్షన్ మోసయ్యపేటలో కొహెన్స్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ కంపెనీ వారు చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ముందుగా ఆయన డ్రైనేజీ క్లీన్ చేసి చెత్తను ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడానికి అందరు సహకరించాలన్నారు. ప్రతి గ్రామాన్ని స్వర్ణాంధ్ర స్వచంద్రగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రవికుమార్, నాయకులు రాజాన సన్యాసినాయుడు (బీజేపీ నాయుడు) బైలపూడి శ్రీరామదాసు, డ్రీమ్స్ నాయుడు, పుర్రె శ్రీనివాసరావు, రాజు, కంపెనీ కార్మికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

- కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సిఎస్ఆర్ నిధులతో 40 రిక్షాలు పంపిణీ
- కోహెన్స్ పరిశ్రమ ప్రతినిధులకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే విజయకుమార్



**అచ్యుతాపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ అందరి బాధ్యతని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. శనివారం అచ్యుతాపురం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సిఎస్ఆర్ నిధులతో చెత్త సేకరణకు 40 మూడు చక్రాల రిక్షాలను కలెక్టర్ విజయ కృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నుంచి బజారుకు వెళ్ళేటప్పుడు ప్రతీ ఒక్కరూ తమ వెంట గుడ్డ సంచిని తీసుకువెళ్లాలని కోరారు. మనం ప్రస్తుతం వాడేదంతా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నే గనుక వాటిని మరలా మరలా వాడితే క్యాన్సర్ కి గురవుతుండటం కూడా ఇప్పుడు మన కళ్ళముందే చూస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వేస్ట్ మ్యానేజ్మెంట్ లో ద్వారా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వీలవుతుందన్నారు. కలెక్టర్ తో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని ప్లెయిన్ ఏరియాలలో ఈ 40 రిక్షాలు సరిపోయినప్పటికి, జగన్నాధపురం వంటి కొండవారు ప్రాంతాల్లో రిక్షాలు లాగడం ఇబ్బందిగా ఉంటుంది కనుక ఆ ప్రాంతాలకు అవకాశం ఉన్నంతవరకు ఈ వి ఆటోలు కానీ, ట్రాక్టర్ లు కానీ ఇప్పించాలని కోరామన్నారు. మోసయ్యపేట గ్రామస్తులు డ్రైనేజీ నిర్వహణ సమస్య వలన అనేక ఇబ్బందులు పడుతున్నారను వారి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే ఆ గ్రామంలో కూడా పనులు ప్రారంభించామన్నారు. ఈ సి ఎస్ ఆర్ నిధులతో 40 రిక్షాలు సమకూర్చిన కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదావరి అసోసియేషన్ వార్షిక సమావేశం



**నర్సీపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** సెంటినరీ బాప్టిస్ట్ దేవాలయం చెందుర్తి, గొల్లప్రోలు మండలం నందు గోదావరి అసోసియేషన్ కార్యవర్గ సమావేశం రెవ. డి. జి. స్వరూప్ బాబు అధ్యక్షతన ఘనముగా నిర్వహించబడినది. ఈ సమావేశంలో. నర్సీపట్నం అనకాపల్లి ఎలమంచిలి తుని పిఠాపురం సామర్లకోట ఉత్తర కాకినాడ దక్షిణ కాకినాడ మరియు రామచంద్రపురం కు సంబంధించిన గోదావరి బాప్టిస్ట్ ఫీల్డ్స్ నుండి వచ్చిన సంఘ కాపరులు మరియు రాయబారులు హాజరై సభను ఘనంగా నిర్వహించారు. దీనిలో అందరి ఆమోదంతో కొన్ని కీలక నిర్ణయాలు తీర్మానం చేశామని అధ్యక్షులు స్వరూప్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో రెవ. డి. జి. స్వరూప్ బాబు అధ్యక్షులు, ఎన్ ఆర్ నవీన్ కుమార్ సెక్రెటరీ, చిట్టూరి ఏసుదాసు ట్రెజరర్, శ్రీమతి జి.విద్యాల్లత శేఖర్, వైస్ ప్రెసిడెంట్ మరియు మోహన్ బళ్ళా, రికార్డింగ్ సెక్రటరీ మరియు అన్ని ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### విద్యుత్ మీటర్ తీసుకున్నది షెడ్ కొరకు..
## వినియోగిస్తున్నది వ్యవసాయ పంపు సెట్‌కు





**లక్కవరపుకోట, జూలై 26, మేజర్ న్యూస్**మండలంలోని గేదవానిపాలెంపంచాయతీ వేచలపు వాని పాలెం గ్రామం సర్వే నెంబర్ 188- 12 లో వాణిజ్య అవసరాలు నిమిత్తం షెడ్డుకు లైటింగ్ కోసం అంటూ వెచల వాని పాలెం గ్రామానికి చెందిన చిటి కి రెడ్డి సన్యాసప్పుడు విద్యుత్ మీటర్ తీసుకుని ఇప్పుడు ఆ విద్యుత్ మీటర్ కి మోటార్ కనెక్షన్ ఇచ్చి పంట పొలానికి నీటిని తోడుతు పూర్తి గా పొలానికి నీరు పెట్టుకునేందుకు వాడటం పట్ల చుట్టు ప్రక్కల గల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు చిటికీ రెడ్డి సన్యాసప్పుడు భూగర్భ జల వినియోగ చట్టంకి విరుద్ధంగా బోరును తవ్విన కారణంగా అప్పట్లో విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు నిరాకరించారని ఐదు సంవత్సరాల తర్వాత ప్రభుత్వం మారగానే ఇదే విద్యుత్ అధికారులు తిరిగి నిబంధనలకు విరుద్ధంగా తవ్విన బోరు వాడుకునేలా క్యాటగిరీ 2 రూపంలో మీటర్నిచ్చి అతనికి సహకరిస్తున్నారని అడిగితే కేటగిరి 2 పంచాయతీ అధికారుల లెటర్ ప్రకారం ఎక్కడైనా ఇవ్వవచ్చు అని చెబుతున్నారని ఇదంతా ఒక పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతుందని విద్యుత్ అధికారులకు బోరకు సప్లై ఇచ్చి నీరు తోడుతున్న సమయం లో కంప్లైంట్ ఇవ్వగానే ఆ సమాచారం సంబంధిత రైతుకు చేరిపోయి వారు వచ్చే లేపు మోటారుకున్న పైపులు కనెక్షన్ తొలగిస్తూ దోబూచులాట ఆడుతూ తన పంట పొలానికి నీరును తోడీ వేస్తూ చుట్టుపక్కల ఉన్న రైతు పొలాలకు నీరు అందకుండా నష్టం చేకూర్చే విధంగా చిటికె రెడ్డి సన్యాసప్పుడు ప్రవర్తిస్తున్నారని తెలిపారు కోర్టులో కేసు వేయడం జరిగిందని ఈ సమయంలో ఎటువంటి చర్యలకు పాల్పడకూడదని కోర్టు తెలిపినప్పటికీ కూడా అతను అవన్నీ పక్కనపెట్టి ఇదే విద్యుత్ మీటర్ను వాడుతూ నిబంధనలకు నిబంధనలకు విరుద్ధంగా తీ పిన బోరును వినియోగిస్తూ ఇటు కోర్టును రైతులను విద్యుత్ అధికారులను హేళన చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చట్ట విరుద్ధంగా వినియోగిస్తున్న సన్యాసప్పుడు విద్యుత్ కనెక్షన్ తొలగించాలి అని రైతులు కోరుతున్నారు

## ఘనంగా కమ్యూనిస్ట్ జిల్లా 14వ మహాసభలు



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా 14వ మహాసభలు కార్యక్రమం శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక సిబిఎం స్కూల్ నుండి పోలీస్ స్టేషన్ మీదగా జెండా మహల్ సెంటర్, చర్చి జంక్షన్,మేదరబంద సెంటర్ మీదుగా బజార్ మెయిన్ రోడ్ మీదగా సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీ అనంతరం తాండ్రపాపారాయ జంక్షన్ వద్ద జిల్లా మహాసభలను పిలుపునిస్తూ బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శ కే రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు, ఆహ్వానం సంఘం అధ్యక్షులు ఖండాపు ప్రసాదరావు,జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన




**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మ్యానిఫెస్టోలో మాటఇచ్చిన విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రమంతటా పేదలకు కేవలం రూ5/- లకు అన్న క్యాంటీన్లలి ద్వారా భోజనం సదుపాయం కల్పించింది. అయితే, ప్రభుత్వం ఏర్పడనంత వరకు గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) తన సొంత ఖర్చులతో అన్న క్యాంటీన్ ను బొబ్బిలి లో నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే. అటువంటి బృహత్తర కార్యక్రమంలో భాగంగా, ప్రజలకు నాణ్యమైన భోజనం అందుతున్నదీ లేనిదీ ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయన పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేబీనాయన అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా సందర్శించి, భోజనం నాణ్యత గురించి ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు భోజనం సంతృప్తికరంగా ఉందని చెప్తూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి డిపార్ట్‌మెంటు పరీక్షలు

### పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి
### జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి



**విజయనగరం, జూలై 26 మేజర్ న్యూస్ :** ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని, వివిధ శాఖల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై తన ఛాంబర్‌లో శనివారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, అభ్యర్ధులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలని కోరారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని, త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, ప్రాధమిక చికిత్సా కేంద్రాన్ని , పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. సెల్‌ఫోన్లు ఇతర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. సిబ్బంది కూడా సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పరీక్షకు 8.30 నుంచి 9.15 వరకు, మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుంచి 2.15 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకున్నా, పరీక్షా కేంద్రాల ఛీప్ సూపరింటిండెంట్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ విధివిధానాలను ఎపిపిఎస్‌సి అధికారులు వివరించారు. ఈ పరీక్షలు ఎపిపిఎస్‌సి ఆధ్వర్యంలో ఈనెల 27 వ తేదీ నుంచి ఆగస్టు 1 వరకు, అయాన్ డిజిటల్, లెండి కళాశాలలో జరుగుతాయని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే ఈ పరీక్షలు పరీక్ష ఉదయం 10 గంటలు నుంచి 12 వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5 వరకు జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు పరీక్ష రాసేందుకు పరీక్షకు అదనంగా 20 నిమిషాలు, స్క్రయిబ్‌లను అనుమతించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్లు పివి నవజ్యోతి, ఎ.నాగలక్ష్మి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ భాస్కరరావు, వివిధ శాఖల ప్రతినిధులు, లైజనింగ్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీకే ట్రస్ట్ ఉచిత సైకిల్స్ పంపిణీ



**రామభద్రపురం, జూలై 26, మేజర్. న్యూస్:** బూసాయవలస జడ్పీ పాఠశాలలో చదువుతూ దూరప్రాంతం నుండి పాఠశాలకు వస్తున్న అమ్మా,నాన్న లేని విద్యార్దినులకు బాలికా విద్యను ప్రత్సహించటంలో భాగంగా అమెరికాకు చెందిన వికె యూనివర్సిల్ ఫ్యామిలీ ఫౌండేషన్ మరియు క్రేజీబీ సర్వీసెస్ వారు ఇటీవల జిల్లాలో 9లక్షల విలువగల 150 సైకిల్స్ పంపిణీ చేయగా బూసాయవలసకు 3 సైకిల్స్ అందజేశారు వీటిని ప్రధానోపాధ్యాయులు టి జేమ్స్ విద్యార్థినులకు అందజేశారు ఈ సందర్బంగా వికె ట్రస్ట్ మరియు సైకిల్స్ రావటంలో సహాయపడిని ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావుకి ఉపాధ్యాయులు,విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలి



**నెల్లిమర్ల, జూలై 26, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని హెచ్ ఎం కామేశ్వరి చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం లెప్రసీ బాధితుల అంగవైకల్యం నివారణకు రూ.5215 విరాళం అందించారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎక్జిక్యూటివ్ లెంక రమణకు హెచ్ఎం కామేశ్వరి అందజేశారు. ఆమె మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వారిపై వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రిలో జిల్లా కుష్ఠ నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియోథెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎరువులు: ఏడీఏ



**నెల్లిమర్ల, జులై 26, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సరిపడే ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏడీఏ కోటేశ్వరరావు, ఏఓ శ్రీలక్ష్మి తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణాల్లో నిల్వలను శనివారం తనిఖీ చేశారు. గోదాముల్లో నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 180 టన్నుల యూరియా, 110 టన్నుల డీఏపీ, 160 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నానో ఎరువులు వినియోగించడం వల్ల దిగుబడి పెరగడమే గాకుండా పర్యావరణానికి మేలు చేకూరుతుందని చెప్పారు. రైతులు నానో ఎరువుల వాడకానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.




## వైద్యసేవల్లో లోపాలు ఉపేక్షించం
### : జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**నరసన్నపేట, జూలై 26, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ శనివారం నరసన్నపేట పర్యటన సందర్భంగా స్థానిక సామాజిక ఆసుపత్రి సందర్శించారు. నిలిచిన ఆసుపత్రి భవనాల పరిస్థితిని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని, రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రోగుల వైద్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదని వైద్యులను హెచ్చరించారు.

ఆసుపత్రికి వచ్చిన రోగులకు చిత్తశుద్ధితో వైద్య చికిత్సలు అందించి సంతృప్త స్థాయి పెంచాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ వైద్యులను ఆదేశించారు.స్థానిక వైద్య విధాన



పరిషత్ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి కలసి ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపతికి వచ్చిన రోగుల వివరాలను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ లో నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఔట్ పేషంట్, ఇన్ పేషంట్ ఎంతమంది వస్తుంది, ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలో సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఎముకలు (ఆర్తో), ఆప్తమాలజీ కేసుల శస్త్ర చికిత్సలు జరగకపోవడానికి గల కారణమేంటని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కళ్యాణ్ బాబును కలెక్టర్ ప్రశ్నించగా ఆపరేషన్ థియేటర్ సౌకర్యం లేక శస్త్ర చికిత్సలు నిర్వహించలేకపోతున్నామని తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఔషదాల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , కలెక్టర్ కలిసి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల ఆప్యాయంగా మెలిగి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ, పేదల సాధికారతకు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. సమయపాలన పాటించి వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని, వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అంతకుముందు నిర్మాణంలో ఉన్న ఏరియా ఆసుపత్రి నూతన భవనాన్ని పనుల ప్రగతిని పరిశీలించారు. పనుల్లో జాప్యానికి గల కారణాలను ఏపీ ఎంఐడిసి ఈఈ సత్య ప్రభాకర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతన భవన నిర్మాణ పనులు వేగవంతానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ , ట్రైనీ కలెక్టర్ ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృధ్వీరాజ్ కుమార్ , ఆసుపత్రి సూపరిండెంట్ డా,శ్రీను బాబు , ఎ పీ ఎంఎస్ ఐ డి ఈ ఈ సత్య ప్రభాకర్, సి ఎస్ ఆర్ ఎం ఓ డాఅరుణ్ కుమార్ , ఆసుపత్రి ఏ ఓ ఎ.పి. వి.రమణ మూర్తి , వైద్యులు బి.రమణ రావు , ఆర్.భార్గవ్ గారు, రమేష్ నాలుగు మండలాల తహశీల్దార్లు ,ఎంపీడీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ సర్వీస్ మాన్ జాయింట్ ఆక్షన్ కమిటీ సేవలు అమూల్యం
### - శాసనసభ్యులు గొండు. శంకర్




**శ్రీకాకుళం టౌన్, జూలై 26, మేజర్‌న్యూస్:** రక్తదాతలకు పాదాభివందనమని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ లోభాగముగా, ఎక్స్ సర్వీస్ మాన్ జాయింట్ ఆక్షన్ కమిటీ, బీహెచ్ ఆర్సీ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో శాసనసభ్యులు గొండు. శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఎక్స్ సర్వీస్ మాన్ జాయింట్ ఆక్షన్ కమిటీ సేవలు అమూల్యమని, దేశ సేవచేసి, సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తుండటం గొప్పవిషయమని, దేశ సేవకు మించిన సేవ ఇంకేముందని, జై జవాన్ సేవలను కొనియాడారు. రక్త కొరతలేని జిల్లాగా, శ్రీకాకుళం నిలవాలని, కష్టతరమైనా సాధించి తీరుతామని, స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు వచ్చి రక్తదానంపై అవగాహన కల్పిస్తే సాధ్యమవుతుందని, అవసరమైతే నేను కూడా బాగసౌమ్యున్ని అవుతూ, కీలకపాత్ర పోషిస్తానన్నారు. అనంతరం రక్తదాతలకు, ఎక్స్ సర్వీస్ మాన్ జాయింట్ ఆక్షన్ కమిటీ సబ్యులకు, బీహెచ్ ఆర్సీ బృందానికి జ్ఞాపికను అందించి, దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, ఎక్స్ సర్వీస్ మాన్ జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులు, బీహెచ్ ఆర్సీ బృందం, టీడీపీ నగర నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్పీ శాంతారావు మృతి పట్ల కృష్ణ దాస్ సంతాపం



**పోలాకి, జూలై 26, మేజర్‌న్యూస్:** యాదాద్రి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం డోల గ్రామానికి చెందిన డీఎస్పీ జల్లు శాంతారావు మృతి చెందడంపై మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శాంతారావు శ్రీకాకుళం జిల్లా గర్వంగా నిలిచిన యువ అధికారి,ఎంతో భవిష్యత్తు ఉన్న పోలీసు అధికారి నిజాయితీకి మారుపేరైన శాంతారావు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడం తట్టుకోలేని విషాదమని కృష్ణదాస్ చెప్పారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు శాంతి, ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. ఇది వారి కుటుంబానికి పూడ్చలేని లోటు అని అన్నారు.

## సమష్టి కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శనివారం నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. నియోజకవర్గ వాస్తవిక పరిస్థితులను అధికారులు వివరించాలని,నిర్దేశిత లక్ష్యాలను సమష్టి కృషి తో పూర్తి చేసి నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు అధికారులు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరము జిల్లా కలెక్టర్ వివిధ శాఖలతో నియోజక వర్గ పురోగతిపై శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తి కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా లక్ష్యాలను, ప్రగతిని అడిగితెలుసుకున్నారు. పట్టణంలోని రాజుల చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేయాలని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, విద్యుత్ దీపాలు, పార్కు నిర్మించాలని, చెరువులోకి మురుగు కాలువలు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ చెరువు ఆక్రమణలపై పంచాయతీ ఈవోని ప్రశ్నించారు. చెరువులోని ఆక్రమణలు తొలగించాలని, గతంలో స్నానాలకు అనువు గా ఉన్న ఘాట్ ల పునర్నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని, జలవనరుల శాఖ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు కలిసి ఆక్రమణల తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులోకి మురుగు కాలువల నీరు వెళ్లకుండా ప్రత్యామ్నాయం చూపించాలని తాసిల్దార్, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పట్టణంలోని మినీ స్టేడియం నిర్మాణంపై ప్రశ్నించగా వుడెన్ ఫ్లోరింగ్, లైటింగ్ పనులు పెండింగ్లో ఉన్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా శాప్ చైర్మన్ తో మాట్లాడి పనులు పూర్తికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. రోడ్లు, భవనాల విశ్రాంతి భవనం వద్ద పార్క్ నిర్మాణం చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతానికిగురవుతున్నాయని ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరగా రెవెన్యూ, పంచాయతీ అధికారులు కలసి పరిశీలించి ప్రభుత్వ భూములు, కోర్టు కేసుల్లో ఉన్నవి వివరాలను వారం రోజుల్లో నివేదిక అందజేయాలని అన్నారు. ప్రభుత్వం పేదల ఇళ్ల కల సహకారం చేసేందుకు సుడా నుండి భూములను కొనుగోలుచేసి లే అవుట్ ల నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృధ్వీరాజ్ కుమార్,జిల్లా ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు వర ప్రసాద్ , శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు సాయి ప్రత్యూష, ఎం.కృష్ణ మూర్తి, డిసిహెచ్ ఓ కల్యాణ్ బాబు, ప్రత్యేక అధికారి అనురాధ, తహసీల్దార్ సత్యనారాయణ , ఎంపీడీవో కె.వి.ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# భవిష్యత్‌లో మరింత సంక్షేమం: ఎమ్మెల్యే గంటా



భీమిలి, జూలై 26, మేజర్‌న్యూస్: ప్రజలకిచ్చిన హామీల మేరకు భవిష్యత్ లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.. అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం.. నిరుద్యోగ భృతి.. తదితర పథకాలను అందజేయడానికి చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శనివారం భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయతీ ఎల్లమ్మపేట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని ఉద్ఘాటించారు. 62 లక్షల మందికి సామాజిక పెన్షన్లు.. 67 లక్షల మందికి తల్లికి వందనం.. ఇస్తున్నామన్నారు. మరోవైపు చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు.

రూ.46.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేఖవానిపాలెం పంచాయతీ పరిధిలోని రేఖవానిపాలెం, కీతినపేట, రాయపాలెంలో రూ. 46.50 లక్షలతో ప్రతిపాదించిన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన చేశారు. అనంతరం రేఖవానిపాలెం నుంచి ఎల్లమ్మపేట వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు గాడు వెంకటప్పడు, సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, యరబాల అనీల్ ప్రసాద్, గొలగాని నరేంద్ర, కొప్పల రమేష్, శ్రీకాంత్ రాజు, పాసి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మ భూమి ఋణం తీర్చుకోవాలి!

## 60 మంది విశ్రాంత సైనికుల ఘన సత్కార సభలో...

### సీ పీ డా.శంఖ బ్రత భాగ్చి



విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్: కళావేదిక కల్చరల్ & చారిటబుల్ ట్రస్ట్ 31 వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా "భారతీయ సైనికా నీకు వందనం అభినందనం" అన్న శీర్షికతో శనివారంనాడు పౌరగ్రాదాలయంలో వివిధ హోదాలలోని సేవలందించిన అరవై మంది సైనిక అధికారులను విశాఖ మహానగర పోలీస్ కమీషనర్ డా.శంఖ బ్రత బాగ్చి దుస్సాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా బాగ్చి ప్రసంగిస్తూ "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి" అని శ్రీరాముడు అన్నారనీ, జన్మనిచ్చిన మాతృ మూర్తి, జన్మభూమి ఋణం తీర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని,.దేశభద్రతకై అహర్నిశలు సరిహద్దులలో అప్రమత్తంగా ఉంటూ దేశభక్తిని చాటుతూ, కొందరు తమ ప్రాణాలను సైతం త్యాగం చేయటం సైనికులకే చెల్లిందని, వారిని సత్కరించిన కళావేదిక కృషి అభినందనీయమన్నారు. కళావేదిక గౌరవ అధ్యక్షులు డా.కమల్ బైద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి డా.సత్యప్రసాద్, విశాఖమహానగర్ సంఘ్ చాలక్ పి. వి. నారాయణరావు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ని విజయ వంతం చేయడంలో సైనికుల పాత్ర అమోఘమన్నారు.

# దాతల సహకారంతో పాఠశాల మరింత అభివృద్ధి

## బక్కన్నపాలెం హైస్కూల్‌కు సామగ్రి అందజేత



విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్: ప్రభుత్వ తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో బక్కన్నపాలెం ఉన్నత పాఠశాల మరింత అభివృద్ధి కానుందని ఆ స్కూల్ హెచ్‌ఎం గుండాల నారాయణరావు పేర్కొన్నారు. పాఠశాలలో కంప్యూటర్ బోధనకు సంబంధించి ఐడీబీఎల్ బ్యాంకు సహకారంతో మూడు కంప్యూటర్లతో పాటు పాఠశాలకు అవసరమైన అధునాతన సౌండ్ సిస్టం, రెండు బీరువాలు, 30కుర్చీలు, ఒక ప్రింటర్, మూడు పంకా లు సమకూరాయి. ఐడీబీఐ మధురవాడ బ్యాంకు రూ. 2 లక్షల నిధులతో ఐడీబీఐ బ్యాంకు విశాఖ డివిజన్ జీఎం కె.దాస్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు ఆర్.సింహాచలం, పి. శ్రీకిరణ్, పి. సతీష్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పి.దివ్య, టీడీపీ నాయకులు పోతిన రఘు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీల్లో విజేతగా పాలచర్ల అభిషేక్

## ట్రోఫీను అందజేసిన విమ్స్ డైరెక్టర్ రాంబాబు



ఆరిలోవ, జూలై 26, మేజర్‌న్యూస్: విమ్స్ హాస్పిటల్ ప్రాంగణం లో నిర్వహించిన విశాఖ చెస్ ఛాంపియన్షిప్ పోటీలలో పాలచర్ల అభిషేక్ విజేతగా నిలిచారు. ఆయనకు విమ్స్ డైరెక్టర్ ? రాంబాబు ఈనాడు విశాఖ బ్రాంచ్ జీఎం చేతుల మీదుగా ట్రోఫీ అందించారు. వి మ్స్ డైరెక్టర్ కె రాంబాబు మాట్లా డుతూ, ప్రతి క్రో డ్ల ల లో నూ ముందుండే అభిషేక్ మైండ్ గేమ్ లో కూడా విజేతగా నిలవడం సంతోషంగా ఉందంటూ అభినందించారు. భవిష్యత్తో తన ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు.

# ఉత్తరాంధ్ర నేతలకు అపూర్వ గౌరవం - ఎంపీ శ్రీభరత్



విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా నాయకుల భాగస్వామ్యంతో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చూపిస్తున్న కృషి అభినందనీయమని విశాఖ ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రలోని ప్రజల ఆశయాలు, అవసరాలు బాగా అర్థం చేసుకున్న నాయకత్వం చంద్రబాబు గారిదే. ప్రజలు మెచ్చుకున్న నాయకులైన శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారిని కేంద్ర మంత్రిగా, అశోక్ గజపతి రాజు గారికి గౌరవంగా ఇచ్చిన గవర్నర్ బాధ్యతలు దీనికి నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్య, రవాణా రంగాల్లో ముఖ్య పెట్టుబడులు ఉత్తరాంధ్రకు రాబట్టేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కృషి చేస్తున్నారని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. "సీమాంధ్ర, ఉత్తరాంధ్ర సమాన అభివృద్ధి కోసం గడచిన కొన్ని రోజులుగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తుకు మైలురాళ్లుగా నిలుస్తాయి" అని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు లభిస్తాయని, భవిష్యత్తులో పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల విస్తరణతో ఉత్తరాంధ్ర శాశ్వతంగా అభివృద్ధి పథంలో అడుగులు వేస్తుందని ఎంపీ శ్రీభరత్ అన్నారు..

# ఉత్తరాంధ్రకే గవర్నర్ దక్కడం గర్వకారణం

## వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్: వెనుక బడిన ఉత్తరాంధ్రకి చెందిన అశోక్ గజపతి రాజు గారికి గవర్నర్ రావటం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు సారధ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం దక్కిందని, ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేయడంలోనే కాదు, ఇక్కడి నాయకుల్ని ప్రోత్సహించటంలో కూడా టీడీపీ ముందు ఉంటుంది అనే విషయం మరోసారి స్పష్టమైందని తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజు గారికి గవర్నర్ గా పదవి రావటం, కింజరపు రామ్మోహన్ నాయుడు గారిని కేంద్ర విమానయాన మంత్రిని చేయటం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడు గారిని ఎంపీ గా చేయటం టీడీపీ కే సాధ్యమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర లో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను ధారాదత్తం చేసిన అశోక్ గజపతి రాజు గారిని గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని, నీతి నిజాయితీ లకు చిరునామాగా ఉన్న అశోక్ గజపతి రాజు గారిని అక్రమ కేసులు పెట్టి వేధించటంతో పాటు అనేక రకాలుగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్సీపీ హయాంలో ఉత్తరాంధ్ర ను దోచుకోవటమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదని, ఇక్కడి ప్రజల అభివృద్ధి నీ పట్టించుకోలేదని తెలిపారు. కానీ నేడు ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని , ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన టి సి ఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లు విశాఖ తరలివస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ లో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ రైల్వే జోన్ ఇలా



ఉత్తరాంధ్ర కు ఒక్క ఏడాదిలోనే సాధించామని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చూపుతున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, జూలై 26, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనకాపల్లి జోన్ పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి నీల బాబు లతో కలిసి అనకాపల్లి జోన్ 84వ వార్డు పరిధిలోని సాలాపువాని పాలెం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనకాపల్లి అభివృద్ధికి శ్రీకారం చుట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం చేపడుతుందని తెలిపారు. 84వ వార్డు లోని సాలాపువానిపాలెంలో సీసీ రోడ్లు, సీసీ కాలువలు, ఆర్ సి సి కల్వర్టులు, 5 కెఎల్ వాటర్ ట్యాంకు, పైప్ లైన్ లు నిర్మాణానికి జీవీఎంసీ నిధులు సుమారు రూ.132.02 లక్షల వ్యయంతో అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనంతరం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి నియోజవర్గం లో పేదరిక నిర్మూలన, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా 84 వార్డులోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తదుపరి పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గం పరిధి ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, 84వ వార్డు పరిధిలో కోట్లాది రూపాయలు జీవీఎంసీ నిధులు వెచ్చించి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను, అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస్, జోనల్ కమిషనర్ చక్రవర్తి జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీరు శేఖర్, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జోన్-2లో తాగునీటికి అంతరాయం



**విశాఖపట్నం, జూలై 26, మేజర్ న్యూస్:** జి.వి.యం.సి టి.ఎస్.ఆర్ నుండి కొమ్మాది పంపింగ్ మెయిన్ లైన్ విశాలాక్షినగర్ రామాలయం వద్ద హైవే కి ఆనుకొని ఉన్న పంపింగ్ లైన్ ఇంటర్ కనెక్షన్ తీసుకున్న 300 ఎమ్.ఎమ్ డయా పైప్ లైన్ యొక్క 250 ఎమ్.ఎమ్ వాల్వ్ లీకేజీ కారణంగా వాటి యొక్క మరమ్మతుల చేయు నిమిత్తం ఈ నెల 28న (సోమవారం) తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వహక ఇంజనీరు సుధాకర్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-2 పరిధిలో 10వ వార్డులో వెటర్నరీ కాలనీ, రాజీవ్ నగర్, ఇందిరాగాంధీ నగర్, ఆదర్శ నగర్, సుందర్ నగర్, వివేకానంద నగర్, నాగేశ్వరరావు పేట, రామాలయం వీధి, రవీందర్ నగర్, ఎస్ఐజి నగర్, బిఎస్ఆర్ నగర్ ప్రాంతములకు. 11వ వార్డులో కైలాష్ నగర్, డ్రైవర్స్ కాలనీ, శివాలయం వీధి, టి.ఎస్.సి పాయింట్, శ్రీరామనగర్, గాంధీ నగర్, బాలాజీ నగర్, ముస్తఫా కాలనీ, వికలాంగుల కాలనీ, అన్నా నగర్, తోట గురువు, సుందరయ్య నగర్, పాత ఆరిలోవ, పార్వతి నగర్ ప్రాంతములకు. 12వ వార్డులో లీలా సుందర్ నగర్, హిందీ కాలేజీ రోడ్, నెహ్రూ నగర్, గణబాబు నగర్, పెద్దగదిలి శివాలయం వీధి, పెద్ద గదిలి పోస్ట్ ఆఫీస్ వీధి, పెద్దగదిలి రామాలయం వీధి, పెద్దగదిలి అంబేద్కర్ కాలనీ, పెద్దగదిరి పోలమ్మ టెంపుల్, వినాయకుడి నగర్, సాలిపేట, చిన్న గదిలి, సంతపాలెం, రామలక్ష్మీపురం, నేతాజీ నగర్, న్యూ శాంతినగర్ సంబందించిన మొత్తము ప్రాంతములకు నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ వారి తరపున కోరుచూ, అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటిసరఫరా చేయబడుతుందని కార్యనిర్వహక ఇంజనీరు తెలియజేశారు.

## అర్ధరాత్రి పారిశుధ్య పనులను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 26, మేజర్ న్యూస్:** విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో రాత్రిపూట పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలను నియంత్రించే చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-4 పరిధిలో పూర్ణ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో అర్ధరాత్రి పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర పరిశుభ్రత దృష్ట్యా రాత్రి పారిశుధ్య పనులను తరచుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ నెల 23వ తేది బుధవారం అర్ధరాత్రి డైమెండ్ పార్కు, శంకరమఠం పరిసర ప్రాంతాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి పరిశీలనలో కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ వారు నిత్యం నిర్వహిస్తున్న విధి విధానాలను, విధులకు సంబంధించి అందుతున్న పనిముట్లు, యూనిఫామ్ లు, ఇతర సౌకర్యాలు గురించి, అలాగే రోడ్లను శుభ్రం చేసి పోగు చేసిన వ్యర్ధాలను క్లాప్ వాహనాలు ద్వారా తరలించే ప్రక్రియను కమిషనర్ పారిశుధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. రాత్రిపూట విధి నిర్వహణలో వీధి కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, తద్వారా విధులకు ఆటంకం ఏర్పడుతుందని, వాటినుండి కాపాడేలా రక్షణ కల్పించాలని కమిషనర్ కు పారిశుద్ధ్య కార్మికులు విజ్ఞప్తి చేయగా కమిషనర్ స్పందిస్తూ.. వీధి కుక్కలను విధులకు ఆటంకం లేకుండా రక్షణ కల్పించే చర్యలు వెంటనే చేపడతానని, భయభ్రాంతులకు గురికాకుండా చిత్తశుద్ధితో నిత్యం విధులు నిర్వహిస్తూ రోడ్లను, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దాలని వారికి కమిషనర్ సూచించారు. నగరంలో నిత్యం రాత్రి పూట పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల విధులకు వీధి కుక్కలు ఆటంకం కలిగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, వెంటనే వీధి కుక్కలను పట్టివేసి తగిన చర్యలు చేపట్టి తరలించాలని, వీధి కుక్కలను పట్టి వేసే కార్యక్రమాన్ని రాత్రిపూట కూడా నిర్వహించాలని సిటీ వెటర్నర్ అధికారి డాక్టర్ ఎన్ .కిషోర్ కుమార్ కు కమిషనర్ అర్ధరాత్రి ఆదేశించారు. అలాగే నగర ప్రజలకు వీధి కుక్కల వలన ఆటంకాలు ఏర్పడకుండా తగిన చర్యలు చేపట్టాలని కూడా ఆయనకు ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం శనివారం ఉదయం పూర్ణా మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వీధి కుక్కలను పట్టి వేసి, వాటికి వ్యాక్సినేషన్ వేసి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగినదని, రాత్రి సమయాలలో కూడా ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు ఇబ్బందులు కలగకుండా వీధి కుక్కలను పట్టి వేసి తగిన చర్యలు చేపడుతున్నామని సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్ స్పందిస్తూ తెలిపారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయని చంద్రబాబు: బెల్లాన



**చీపురుపల్లి, జూలై 26, మేజర్ న్యూస్:** అధికార దాహంతో ఎన్నికల ముందు అమలు చెయ్యలేని హామీలు ఇచ్చి అమలు చెయ్యకుండా ప్రజల్ని చంద్రబాబు మోసం చేశారని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ విమర్శించారు. మండలంలోని నిమ్మలవలస, దేవరపొదిలాం గ్రామాల్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం శనివారం వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగానికి జరుగుతున్న మోసాలను వివరించారు. రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందలేదన్న రైతులు చెబుతున్నారన్నారు. కూటమి వచ్చాక ఒక్క రూపాయి కూడా అన్నదాతలకు ఇవ్వలేదని మండిపడ్డారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. సూపర్‌సిక్స్ హామీలు మాటల్లోనే గానీ చేతల్లో అమలు కాలేదన్నారు. చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంత్, మండల పార్టీ అధ్యక్షులు వరహాలు నాయుడు, నియోజకవర్గం యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు దన్నా న జనార్ధన్, ఎం వి ఎస్ ఎన్ రాజు, అధికారుల శ్రీనుబాబు, దేవరపోదిలాం సర్పంచ్ చింతాడ చందరావు, లక్ష్మణరావు, బొల్లు గురినాయుడు, తమ్మినకృష్ణ, పెద్దిగోవింద, బంక రామకృష్ణ, నీలం నాయుడు, అప్పారావు, గవిడి సురేష్, ప్రభాత్, వెంకీ, డబ్బాద ఆనంద్, గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### రైల్వే, మెట్రో రైలు ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను

# వేగవంతం చేయండి: కలెక్టర్

**విశాఖపట్నం, జూలై 26, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో చేపట్టనున్న విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు, సాధారణ రైల్వే లైన్ల విస్తరణ, ఇతర పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో మెట్రో రైల్, సాధారణ రైల్వే లైన్ విస్తరణ, ఇతర అవసరాలకు కోసం చేపట్టాల్సిన భూసేకరణ, నోటిఫికేషన్ల జారీ, ఇతర అంశాలపై సమీక్షించారు. విశాఖపట్టణం-గోపాలపట్టణం 3, 4వ లైన్, పెందుర్తి-సింహాచలం నార్త్ స్టేషన్ మధ్యలో నిర్మించాల్సిన ఫ్లైఓవర్ నిర్మాణం, వడ్లపూడి జంక్షన్, గాజువాక-కణితి రోడ్డు, దువ్వాడ-సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చ జరిగింది. ఎంత మేరకు భూమి అవసరం ఇప్పటి వరకు ఏం చర్యలు చేపట్టారు అనే అంశాలపై ఆరా తీసిన కలెక్టర్ మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-1 లో భాగంగా మూడు కారిడార్లలో చేపట్టనున్న పనులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై చర్చించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఫారం-2 నోటిఫికేషన్ల ప్రక్రియను వేగంగా చేయాలని, నివేదికలను నిర్ణీత సమయంలో సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రభావిత కుటుంబాల పునరావాసం, పునర్నిర్మాణ పథకానికి సంబంధించి నిర్వహించాల్సిన సామాజిక సర్వేపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములను గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని



నిర్దేశించారు. స్ట్రక్చరల్ అవసరాలకు అనువైన ప్రయివేటు భూమి 9 ఎకరాల 22 సెంట్లు సేకరణపై వ్యూహాత్మకంగా వ్యవహరించాలని, నిబంధనలను అనుసరించి ముందుకెళ్లాలని సూచించారు. కాలపరిమితిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని హితవు పలికారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బి హెచ్ భవానీ శంకర్, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, టూరిజం అధికారి మాధవి, పలువురు తహశీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్వతీపురం / మన్యం జిల్లా

## డీఎస్పీ మృతికి సంతాపం



**పార్వతీపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** శనివారం రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు డిఎస్ పి ల మృతి పట్ల జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ, జిల్లా రహదారి భద్రత కమిటీ నివాళులు అర్పించింది. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేసింది. మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ వి మాధవ రెడ్డి, ఏఎస్పీ అంకిత సురాన , జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, పాలకొండ డిఎస్పీ ఎం రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాలు ప్రైవేటు సంస్థ లకు ఇవ్వద్దు



**పాలకొండ, జూలై 26,మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ సంస్థ లు లూకు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 26,27 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పిలుపునిచ్చిందని అలాగే రాష్ట్రంలోనే అన్ని డిపోల ఎదుట ఎర్రబ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారని పాలకొండ డిపో ఎన్ఎంయుఏ కార్యదర్శి వావిలపల్లి రాజేష్ తెలిపారు విజయవాడ ఏపీఎస్ఆర్టీసీ గవర్నర్ పేట-2 , పాత బస్టాండ్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే ప్రతిపాదనను విరమించుకోవాలని ఆర్టీసీ ఎండీ గారికి రాష్ట్ర కమిటీ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రభుత్వంలో విలీనం పేరిట ఆర్టీసీలో ఉద్యోగులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిలిపివేత, ఉద్యోగుల సంఖ్య తగ్గిపోవడం, నాలుగేళ్లుగా కొత్త నియామకాలు లేకపోవడం, ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకపోవడం అవసరమైన కొత్త బస్సులు కొనకపోవడం, వంటి కారణాలతో ఉద్యోగులపై పనిభారం పెరిగి తీవ్ర ఆందోళనతో ఉన్నట్లు ఇలాంటి తరుణంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి వేరే ప్రాంతానికి డిపోలను తరలించాలని నిర్ణయం పట్ల ఉద్యోగులు మరింత ఆందోళనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ యొక్క సమస్యలపై పాలకొండ డిపో ఎన్ ఎం యు ఏ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలతో విధులకు హాజరై తమ నిరసన తెలియజేస్తున్నారని డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ఉపాధ్యక్షులు పిఎల్ రావు . డిపో అధ్యక్షుడు ఎస్ టి రావు సిసిఎస్ డెలికేట్ ఎం వైకుంఠంపాల్గొన్నారు

## జన్ మాన్ రహదారులు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి



**పార్వతీపురం, జూలై 26 , మేజర్‌న్యూస్:** పీఎం జన్ మాన్ కింద మంజూరైన రహదారి పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వివిధ ఇంజనీరింగ్ శాఖల క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన్మాన్ కింద పనులు త్వరితగతను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని రహదారులు డిసెంబర్ నాటికి పూర్తి కావాలని అన్నారు అవసరమైన ప్రాంతాల్లో జాతీయ ఉపాధి హామీ కింద అనుసంధానం గల పనులను మంజూరు చేస్తామని చెప్పారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆయన ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడ జరగరాదని, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు పూర్తి కావాలని ఆదేశించారు. జన్ మాన్ క్రింద మంజూరైన అంగన్వాడీ భవనాలు ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు జల వనరుల శాఖ క్రింద జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేసి ఖరీఫ్, రబీ లకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి వి ఎస్ నగేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శివున్నాయుడు వర్ధంతి వేడుకలు



**గరుగుబిల్లి, జూలై 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామములో పార్వతీ పురం మాజీ శాసనసభ్యులు, మరియు మాజీ ఖాదీ బోర్డు చైర్మన్ మరిశర్ల శివున్నాయుడు వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మాజీ శాసనసభ్యులు మరిశర్ల శివున్నా యుడు విగ్రహంకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడుతోపాటు మాజీ సర్పంచ్ మరిశర్ల బలరాము నాయు డు కుటుంబ సభ్యులు,అభిమాను లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు మాట్లా డుతూ పార్వతీపురం శాసన సభ్యులుగా,మరియు ఖాదీ బోర్డు చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్రజలకు తన వంతు సేవలందించా రని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంట్రెడ్డి పద్మావతి, మఠ్రాపు సత్యనారాయణమాస్టారు, గంట తాతబాబు నాయుడు,గుంట్రేడ్డి శంకరరావు,గుంట్రెడ్డి మాధవనాయు డు,గుంట్రెడ్డి సింహా చలంనాయుడు, మరిశర్ల భాస్కరరావు, గుంట్రేడ్డి సురేష్ కుమార్,మరడాన వెంకట నాయుడు,చుక్క వెంకటనాయుడు, మఠ్రాపు వేణుగోపాలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తాం



**సీతంపేట, జూలై 26 , మేజర్ న్యూస్:** సీతంపేట మండలంలోని అడ్డాకులగూడ గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారన్న వార్తలపై ఐటిడిఏ డిప్యూటీ డీయంహెచ్ వో ఆ గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించి కిడ్నీ వ్యాధి ప్రబలించడానికి గల కారణాలను తెలుసుకుంటామని ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్ కె.విజయ పార్వతి అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలు త్రాగుతున్న నీటిని పరీక్షలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రతిరోజు శానిటేషన్ చేయాలని అన్నారు. గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైక్ వీల్‌కి చీర చుట్టుకొని మహిళ మృతి



**భామిని, జూలై 26,మేజర్ న్యూస్:** మండలంలోని ఘణసర వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. వివరా లోకి వెళ్తే పాలకొండ మండలం అన్నవరం కు చెందిన కొండేటి తవిటమ్మ (45) తన భర్త జనార్దన్ తో కలసి గుణుపూర్ లో తన తల్లి సంవత్సరీకానికి వెళ్తుండగా భామిని మండలం ఘణసర సమీపంలో ఆమె చీర కొంగు బైక్ వెనుక చక్రానికి చుట్టుకోవడంతో కింద పడి తీవ్ర గాయాలపాలైంది.రోడ్డు పై వెళ్తున్న వాహనదారులు 108 కి సమాచారం ఇచ్చారు. సంఘటన వద్దకు చేరుకొన్న 108 సిబ్బంది సీతంపేట ఆసుపత్రికి తరలించేందుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. దీనిపై బత్తిలి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహం పాలకొండ ఏరియా ఆసుపత్రికి పోస్ట్ మార్టం కోసం తరలించారు. మృతురాలి భర్త జనార్దన్ పాలకొండ లో టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** జియ్యమ్మవలస మండలం,చినమేరంగి గ్రామంలో నిన్న టీడీపీ కార్యకర్త బస్సు ప్రమాదంలో స్వర్గసులైన విషయం తెలుసుకొని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం వాళ్ల కుటుంబ సభ్యులనీ కలిసి పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే 10000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు. వారితో పాటు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జోగి భుజింగరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు శివ, జనసేన .పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి పెంట శంకర్,ఒట్టి గెడ్డ ప్రాజెక్టు వైస్ చైర్మన్ ముంజేటి ప్రసాద్,ఎక్స్ వైస్ ఎంపీపీ మజ్జి చంద్రమౌళి, టీడీపీ సీనియర్ నాయకులు బొత్స ప్రకాష్, బూత్ ఇంచార్జి ప్రవీణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మూడు కుటుంబాలను దత్తత తీసుకున్న నంద పంచాయతీ కార్యదర్శి




**మక్కువ,జూలై 26 , మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, నంద పంచాయతీ కార్యదర్శి మూడు కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చుటకు దత్తత తీసుకొని ఆదర్శంగా నిలిచారు. మండలంలో నంద గ్రామ పంచాయతీ కార్యదర్శి వి శ్రీకాంత్ మూడు గిరిజన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చుటకు మార్గదర్శక మారుతూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలివడం విశేషం. ఈ మేరకు శనివారం సాలూరు నియోజకవర్గం పి4 కార్యక్రమంలో భాగంగా నంద పంచాయతీ కార్యదర్శి వి విక్రాంత్ ను పి4 ఉత్తమ మార్గదర్శిగా గుర్తించి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్రరావు , ఎంపీడీవో , డిడి స్వరూపరాణి , మండల విద్యాశాఖ అధికారి డి శ్యామ్ సుందరరావు తదితరులు సత్కరించారు.

కావలెను
ప్రముఖ తెలుగు దినపత్రిక
సూర్య లో రిపోర్టర్లుగా
ఈ క్రింది సెంటర్‌లలో
పనిచేయుటకు కావలెను.
1. గజపతినగరం 2. రాజాం
3. భోగాపురం 4. విజయనగరం రూరల్
5. గంట్యాడ 6. సాలూరు
అనుభవం, ఆసక్తి గల వారు ఈ క్రింది
ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు
9110383594

# నిరుద్యోగ భృతి ఎక్కడ?

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో శంబంగి



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 14 నెలల పరిపాలన లో ప్రజలను మోసం చేసి హామీ ఇచ్చిన పథకాలను నిర్వీర్యం చేశారంటూ మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ పై మాజీ ఎమ్మెల్యే శంభంగి ఆరవ వార్డులో ప్రచారం లో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందంటూ శంభంగి మండిపడ్డారు. జగన్మోహన్రెడ్డి పరిపాలన లో ఎన్నో ఒడిదుడుకులు తట్టుకొని, ఆర్థిక పరిస్థితి బాగు లేనప్పటికీ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత గత రైతు ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉన్న పథకాలనే మరో మారు కొనసాగిస్తానని జగన్ మేనిఫెస్టోలో చెప్పినప్పటికీ, చంద్రబాబు నాయుడు మోసపూరిత హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకపోవడంతో ప్రజలు పూర్తిగా మోసపోయారని శంభంగి చెప్పారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు జగన్ ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేస్తానని బూటకపు హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీలను అమలు చేయకుండా అన్ని పథకాలను ఇచ్చేశానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామంటూ కూటమి ప్రభుత్వ నాయకులు గ్రామాల్లోకి వస్తే హామీలు ఇచ్చిన ప్రభుత్వ పథకాలను ఎందుకు అమలు చేయలేదంటూ నాయకులను నిలదీయాలన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఉండి ఉత్తరాంధ్ర ప్రాంతం ఉపాధి తో పాటు వ్యాపార రంగాల్లో కూడా సస్యశ్యామలంగా ఉండేదని, కమ్మ సామాజిక వర్గాలకు మేలు చేకూర్చే విధంగా అమరావతిని అభివృద్ధి చేయడం వలన ఉత్తరాంధ్ర మరోసారి వెనుకబాటుకు గురైందని శంభంగి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రము ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు జగన్ ప్రభుత్వంలో ప్రజలకు అందాయని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేక సూపర్ సిక్స్ పథకాలను నిర్వీర్యం చేయడమే కాకుండా రైతులకు అందవలసిన పెట్టుబడి సాయంతో పాటు మిగిలిన పథకాలు కూడా అమలు కాని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాల అమలు కావడం లేదని, అభివృద్ధి కూడా పూర్తిగా కుంటుపడిందని, జగన్ ప్రభుత్వంలోనే వేసిన రహదారులు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఉండేవని ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందంటూ శంభంగి మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంభంగి వేణుగోపాల్ నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ గొలగాని రమాదేవి, కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వితంతువులకు స్పౌజ్ పింఛన్లు మంజూరు చేయాలి



**నెల్లిమర్ల, జూలై 26, మేజర్ న్యూస్:** అర్హులైన వితంతువులకు స్పౌజ్ పింఛన్లు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు కోరారు. ఈ మేరకు కొండగుంపాం సచివాలయం కార్యదర్శి లెంక తౌడు, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గాదేవికి శనివారం వినతిపత్రం అందించారు. పాపారావు మాట్లాడుతూ మేనెలలో ఎంపిక చేసిన వితంతువులకు స్పౌజ్ పింఛన్లు అందించలేదని చెప్పారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలు కారణంగా అనేక వితంతువులకు పింఛను అందలేదన్నారు. కొండగుంపాం సచివాలయ పరిధిలో 20 మంది వితంతువులు, వృద్ధులకు దరఖాస్తు చేసుకున్నా ఏడాది గడుస్తున్నా ఇంతవరకూ పింఛన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పథకాలన్నీ అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా కొత్తగా ఒక్క సామాజిక పింఛను మంజూరు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో యడ్ల పైడన్న, పోలిపల్లి సూరి, నడిపేన రామూర్తి, పతివాడ సూర్యనారాయణ, మొయిద సూర్యారావు పాల్గొన్నారు.

# బొబ్బిలిలో కార్గిల్ విజయోత్సవ వేడుకలు



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు పెంట స్వామినాయుడు, బొబ్బిలి నియోజకవర్గ కన్వీనర్ మరిశర్ల రామారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల శ్రీనివాస్, విజయనగరం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు లింగాల సూర్యనారాయణ, విజయనగరం జిల్లా బిజెపి కార్యదర్శి ముగడ సాయి అనిల్, ఆధ్వర్యంలో బొబ్బిలిలో కోట జంక్షన్ వద్ద 1999 సంలో కార్గిల్లో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి.. బొబ్బిలి నగర కార్యకర్తలు ముట్లూరు వేణు ( ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్త ) చెలికాని కేశవ, గోనా ప్రసాద్, పూసర్ల శ్రీనివాస్, బొబ్బిలి బిజెపి లీగల్ సెల్ దామెర తరుణ్, కృష్ణమాచారి, విశ్వకర్మ కౌసల్య యొజన జిల్లా కన్వీనర్ ) వల్లూరి రాంబాబు, రుంకాన రఘు, బొబ్బిలి మండలం జాగాన త్రినాధ ( కృష్ణాపురం ) రాంబర్తి శ్రీనివాస్ జగదీష్ (అలజంగి),రాంభద్రపురం మండలం బిజెపి అధ్యక్షురాలు మూడెడ్ల ఆదిలక్ష్మి, తెర్లాం మండలం బిజెపి అధ్యక్షులు మధు, పోలి నాయుడు(బాడంగి మండలం)మరియు పెద్ద సంఖ్యలో బొబ్బిలి నియోజకవర్గంలో దేశభక్తులు,సైనికులు బిజెపి కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాగు నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** భైరి సాగరం నుంచి సాగు నీరు ను శనివారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) న విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ సకాలంలో రైతులు ఉబాలు చేసుకునేందుకు వీలుగా సాగు నీరు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ సాగు నీరు జగన్నాధపురం, కోమటి పల్లి గ్రామంలో ని రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శరత్, అధికారి ప్రతినిధి అల్లాడ భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నాలుగు మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ఆత్మీయ సమావేశం



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బొబ్బిలి, తెర్లాం బాడంగి రామభద్రపురం మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బదిలి అయిన వారు,కొత్తగా జాయిన్ అయిన వారితో శనివారం ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పి ఆర్ డి ఈ అప్పారావు మాట్లాడుతూ బదిలీ పై వెళ్ళిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఎంతో క్రమశిక్షణ తో పనిచేశారని చెప్పారు. అధికారులు చెప్పే పనులను ఎప్పటికప్పుడు సకాలంలో పనిచేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ పనిచేసినా ప్రజలు, అధికారులు ప్రశంసలు అందుకోవాలని, ఈమేరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఎంపీడీవో పి. రవికుమార్, ఏ ఈ రాజశేఖర్, ఎంపీడీవో ఆఫీస్ ఏవో అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన జీవనానికి పరిశోధనలు అవసరం

## అడిషనల్ డిఎంహెచ్ఓ కె.రాణి



**నెల్లిమర్ల, జూలై 26, మేజర్ న్యూస్:** ఆరోగ్యవంతమైన జీవనానికి పరిశోధనలు, నవకల్పనలు ఎంతగానో దోహదపడతాయని అడిషనల్ డిఎంహెచ్ఓ కె.రాణి అన్నారు. గత మూడు రోజులుగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఇన్నోవేషన్స్ ఇన్ హెల్త్ కేర్: స్మార్ట్ అండ్ అడ్వాన్స్ డ్ అప్లికేషన్స్ (ఐహెచ్సిఎస్ఎఎ 2025) సదస్సు శనివారంతో ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా ముందు నాటి పరిస్థితులకు, ఆ తరువాత పరిస్థితులలో మార్పులు వచ్చాయన్నారు. నేడు అంతా స్మార్ట్ లైఫ్ కు అలవాటు పడ్డారన్నారు. ఇటీవల కాలంలో తాను రెండు ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఉపయోగించి 24వేల మందికి ఎక్స్ రేలు తీయగలిగామన్నారు. ప్రభుత్వం కూడా మొబైల్ హెల్త్ యాప్, ఆరోగ్య సేతు, ఆయుష్మాన్ భారత్, ఇ-హాస్పిటల్ వంటి సౌకర్యాలను కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసిందన్నారు. కొత్త విజ్ఞానం పొందడానికి, కేస్ స్టడీస్ నకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథిని వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ఒడిషా టెలికామ్ శాఖ నుంచి అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.మురళీకృష్ణ, డీన్ డాక్టర్ విజయ్ బాబు, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ పీఎస్వీ రమణారావు, విభాగాధిపతి శ్రావణి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల అక్రమ రవాణా ఆపడంలో భాగస్వామ్యం కావాలి



**చీపురుపల్లి జూలై 26 మేజర్ న్యూస్:** ప్రస్తుతం సొసైటీలో జరుగుతున్న పిల్లల అక్రమ రవాణాను ఆపడంలో అందరూ భాగస్వామ్యం కావాలని బెజ్జిపురం యూత్ క్లబ్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ జి ఝాన్సీరాణి పిలుపునిచ్చారు. స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 15 నుండి 30 వరకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ వద్ద యూత్ క్లబ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ఒక్కరు పిల్లలు తప్పిపోకుండా పిల్లల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 18 ఏళ్ల లోపు బాలికలను అక్రమంగా రవాణా చేస్తూ నిర్బంధించి పలురకాల హింసలకు గురిచేస్తూ పనులను చేయించుకుంటున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం కొరకు హెల్ప్ లైన్ నెంబర్ 1098, 1800 10 27 222, నెంబర్ తో పాటు రైల్వే హెల్ప్లైన్ నెంబర్ 139 కొరకు ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సూచనలతో ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎఫ్ ఎస్ఐ బి శ్రీధర్, హెచ్ సి ఎల్ ఎన్ రావు, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ సిహెచ్ పద్మ, వి పద్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనకు ఆటంకం




నెల్లిమర్ల, జూలై 26, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనకు నిరంతరం ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఏపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు ఆరోపించారు. శనివారం ఆయన నెల్లిమర్ల ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, హెచ్ ఎంలు పాఠాలు బోధించకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం ఆటంకం కలిగిస్తుందని చెప్పారు. విద్య ప్రైవేటీకరణను ప్రభుత్వ యంత్రాంగమే నేరుగా ప్రోత్సహిస్తుందని, ఫలితంగా ప్రభుత్వ నిధులతో నడుస్తున్న వివిధ యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలలో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యాబోధన సాఫీగా కొనసాగని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులకు ప్రభుత్వం బోధనేతర పనులు అప్పగిస్తుందని చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు, పుస్తకాల పంపిణీ, శిక్షణా తరగతులు ప్రతి ఏడాది ఏప్రిల్ నెలాఖరిన గాని, జూన్ రెండో వారంలో గాని ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లా మహాసభను జయప్రదం చేయండి



బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్: బొబ్బిలి పట్టణంలో ఆగస్టు 17న జరగనున్న ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు పని చేస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. డెత్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. మహాసభలో ఆశ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎల్.శాంతమ్మ, ఎం.లక్ష్మి, పి కృష్ణవేణి, కె.నాగరత్నం, పి.భార్గవి, సిఐటియు నాయకులు చెంచు లక్ష్మి పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామికి వెండి కిరీటం అందజేత



గరుగుబిల్లి, జూలై 26, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంక టేశ్వర స్వామికి మండల పరిధిలోని గిజబ గ్రామానికి చెందిన కెంగువ రవిశంకర్, మణి దంప తులు వెండి కిరీటమును శనివారం బహుకరిం చారు.ఈమేరకు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ద్వారపురెడ్డి ధనంజయరావు , ప్రధాన కార్యదర్శి డాక్టర్ దొల్లు పారినాయుడులు తదితర సభ్యుల ద్వారా తోటపల్లి దేవస్థానం అధి కారులకు వెండి కిరీటమును అంద జేశారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు భక్తులు ముందుకు రావాలని ఈ సందర్భంగా తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులు కోరారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు తీవ్ర నష్టం: బడ్డు కొండ



పూసపాటిరేగ/భోగాపురం, జూలై 26, మేజర్ న్యూస్: ప్రజలను మోసాలు, అబద్దాలతోనే చంద్రబాబు నాయుడు గద్దె నెక్కడం జరుగుతుందని, తీరా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ విస్మరిస్తున్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రజలు మరోసారి ప్రభుత్వ మోసాలకు బలయ్యారంటూ మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా బడ్డు కొండ ఘాటుగా విమర్శించారు. భోగాపురం మండలంలోని అమటాం రావివలస, గూడెపువలస, దల్లి పేట, బైరెడ్డి పాలెం, రెడ్డిక కంచేరు, చేపల కంచేరు, ముక్కాం, కొండరాజుపాలెం పంచాయితీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రచార కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. బాబు నిర్వహించిన ప్రచార కార్యక్రమాలలో కూటమి ప్రభుత్వ మోసాలపై తూర్పారు పట్టారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి ప్రజలను మోసాలు చేసే గద్దినెక్కారని, గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజలు నమ్మరని పవన్ కళ్యాణ్ తో జతకట్టి మోసపూరిత హామీలను బాండ్ల రూపంలో ప్రచురించి ఎన్నికల్లో మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్ కురాన్ గా భావించాలని ప్రజలను నమ్మబలికి అధికారం చేపట్టాక మరోసారి కూటమి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేసిందంటూ బడ్డుకొండ విమర్శించారు. రాష్ట్రాన్ని సింగపూర్ చేస్తానంటూ చంద్రబాబు ప్రజలను మోసం చేస్తే, ఈ నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అమెరికాలా చేసి నియోజకవర్గానికి 100 పరిశ్రమలు తెస్తానని యువత ఎమ్మెల్యే మాటలకు బలైపోయారు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైకాపా అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజలకు జరిగిన అన్యాయాలను గ్రామాల్లో ఉన్న మహిళలకు వివరించి వారికి మనోధైర్యాన్ని కల్పించాలన్న ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలకు పర్యటించడం జరుగుతుందంటూ బడ్డుకొండ చెప్పుకొచ్చారు. అమ్మ ఒడి పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా రూపకల్పన చేసి తల్లుల కహతాల్లో 15000 చొప్పున వేసి, ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలుగా తీర్చిదిద్ది, వారికి నాణ్యమైన ఆంగ్ల మాధ్యమంతో పాటు పుష్టికరా భోజనాలను అందిస్తే, చంద్రబాబు నాయుడు మాత్రం తల్లికి వందనం పథకం తనయుడు లోకేష్ మదిలో వచ్చిన ఆలోచన అంటూ అబద్ధపు మాటలతో ప్రభుత్వ పాఠశాలలో ప్రచారం చేస్తే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరుపై మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చిన విషయాన్ని బొడ్డుకొండ గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా, ప్రజలకు అండగా ఉంటూ వారికి కావలసిన నాణ్యమైన మందులను తోపాటు ఆహార సామాగ్రిని కూడా అందించి దేశంలోనే జగన్ ఆదర్శంగా నిలిచారన్నారు. మరి కోటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న గ్రామాలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు గాని, సంక్షేమ పథకాలు గాని కనుచూపుమేర కనిపించడం లేదని, ఏమి చేయనప్పటికీ తెదేపా శ్రేణులు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని సంక్షేమ పథకాలు కూడా పూర్తిగా అందిస్తున్నామన్న భ్రమలో ప్రజలను వంచించే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పుకొట్టే విధంగా గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీయాలని అన్నారు. నీలిమారులు నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసిన తాను వేసిన రహదారులు, సచివాలయాలు, గుడులు బడులు ఉన్నాయని, కొత్తగా ఎన్నికైన జనసేన ఎమ్మెల్యే తాను వేయించిన రహదారులపైనే ప్రయాణిస్తున్న విషయాన్ని మరిచిపోరాదని బడ్డుకొండ ఎమ్మెల్యే మాధవికి సూచించారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు తెస్తానని యువతకు మోసం చేసిన మాధవి ఎన్ని పరిశ్రమలు తెచ్చి గ్రామాల్లో ఉన్న యువతకు ఉపాధి కల్పించారో సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా సమన్వయకర్త ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావాడ రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, బీసీ సెల్ వైకాపా జిల్లా అధ్యక్షుడు మహంతి జనార్ధన్ రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాం

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు



విజయనగరం, జూలై 26, మేజర్ న్యూస్ : రెండేళ్ల పదవీకాలంలో గిరిజనుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేశామని, రాష్ట్ర ఎస్టి కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ డివిజి శంకర్రావు తెలిపారు. ఈ నెల 27తో తమ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, ఆయన స్థానిక జెడ్పి అతిదిగృహంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ రెండేళ్లలో చేసిన కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించామని, గిరి శిఖర గ్రామాలకు సైతం వెళ్లి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. సమస్యలను పరిష్కరించడమే కాకుండా, గిరిజనుల హక్కులను కాపాడటానికి ప్రయత్నించామని తెలిపారు. రెండేళ్లు ఏటా క్రమం తప్పకుండా రాష్ట్ర గవర్నర్కు వార్షిక నివేదికలను అందజేశామని చెప్పారు. అంతేకాకుండా తమ సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు ఎస్టి కమిషన్ ఉందన్న భరోసాను రాష్ట్రంలోని గిరిజనులకు కల్పించినట్లు తెలిపారు. గిరిజనులనుంచి ఏ సమయంలో నైనా, ఏ రూపంలోనైనా వినతులను స్వీకరించినట్లు చెప్పారు. అదేవిధంగా నెల్లూరు, చిత్తూరు జిల్లాలో నిర్వహిస్తున్న వెట్టిచాకిరీపై పత్రికల్లో వార్తలను సుమోటోగా స్వీకరించి, దానిని నిర్మూలించేందుకు కృషి చేశామన్నారు. అంతేకాకుండా దానికి మూలాలను సైతం అన్వేషించి, పరిష్కారానికి పలు సిఫార్సులు చేశామని తెలిపారు. పలు గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యాన్ని కల్పించామన్నారు. విద్య, వైద్య సదుపాయాలు సరిగ్గా లేకపోవడం, నిరుద్యోగితతో గిరిజనులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని గుర్తించామని, వాటి పరిష్కారానికి పలు సిఫార్సులను చేశామని తెలిపారు. మైదాన ప్రాంతంలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి కూడా కమిషన్ పనిచేసిందని వివరించారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఎస్టి కమిషన్ ఛైర్మన్గా నియమించిన గత ప్రభుత్వానికి, తమకు అన్నివిధాలా సహకరించి, సిఫార్సుల పట్ల సానుకూలంగా స్పందించిన ప్రస్తుత ప్రభుత్వానికి ఈ సందర్భంగా శంకర్రావు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టీ కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేసిన సిఫార్సులు వివరించారు. ఎస్టీ కమిషన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చేసిన సిఫార్సులు వివరించారు.

# దుకాణదారులు రోడ్లపై వ్యాపారం చేస్తే చర్యలు



చీపురుపల్లి, జూలై 26, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రధాన రహదారిని ఆక్రమిస్తూ దుకాణదారులు వ్యాపారాలు నిర్వహిస్తే అటువంటివారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్ దామోదర్ రావు హెచ్చరించారు. చీపురుపల్లి నుంచి రాజాం వెళ్ళే ప్రధాన రహదారికి ఆనుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్న పలువురు వ్యాపారస్తులు రహదారిని ఆక్రమించిన విషయాన్ని ఆయన పరిశీలించారు. రహదారి, వాహనదారుల భద్రత దృశ్య ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. విజయనగరం నుండి చీపురుపల్లి మీదుగా రాజాం వెళ్లే రోడ్డులో రహదారుల్ని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న పలు దుకాణాల వద్ద రోడ్ కి అనుకొని ఉన్న వాణిజ్య వస్తువులను తొలగించారు. ట్రాఫిక్ నియంత్రణ దృశ్య రోడ్లను క్లియర్ చేసి రహదారి భద్రతా నియమాలు పాటించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు ఆరోగ్య సమస్యల వలన మరణించిన వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సుమారు రూ18,00,000/- ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) శనివారం బొబ్బిలి కోటలో లబ్దిదారులకు అందజేశారు. ఈ మేరకు బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామానికి చెందిన ఆవాల పాపారావు కి రూ5,39,945, బొబ్బిలి పట్టణానికి చెందిన కూర్మనాథం నాగరాజు కి రూ3,00,000, రామభద్రపురం మండలం, కొండకెంగువ గ్రామానికి చెందిన బెవర లక్ష్మణ కుటుంబానికి రూ2,00,000, లో చెక్కులు ను ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు. అలాగే పట్టణానికి చెందిన శ్రీమతి మమ్ముల శాంత కుమారి కుటుంబానికి రూ2,00,000,రామభద్రపురం మండలం, ఎస్.చింతలవలస గ్రామానికి చెందిన మిత్తిరెడ్డి త్రినాథ కి రూ1,01,138, రామభద్రపురం మండలం, కొండకెంగువ గ్రామానికి చెందిన అంపావల్లి మహేష్ కుటుంబానికి రూ1,00,000,బొబ్బిలి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన తాడ్డి హరిబాబు కి రూ96,800, రామభద్రపురం మండలం, ఆరికతోట గ్రామానికి చెందిన యామల గౌరీశంకరరావు కి రూ80,000, రామభద్రపురం మండలం, ఎస్.చింతలవలస గ్రామానికి చెందిన తలచుట్ల భారతి కి రూ75,090,తెర్లాం మండలం, నెమలాం గ్రామానికి చెందిన దూసి రామచంద్రరావు కుటుంబానికి రూ50,000, బాడంగి మండలం, వీరసాగరం గ్రామానికి చెందిన చిన్నారి గొర్లి కావ్యకి రూ50,000 లో చెక్కులు ను ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లింపు కోసం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి న్యాయం చేయాలి:ముప్పాళ్ళ



**బొబ్బిలి, జూలై 26, మేజర్ న్యూస్:** అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లించడానికి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి ఎన్నికల హామీని మూడు నెలల లో అమలు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ మరియు ఏజెంట్లు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణం నాయుడు కాలనీలో శనివారం అగ్రిగోల్డ్ కస్టమర్ మరియు ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మజ్జ సూరప్పుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అగ్రిగోల్డ్ కస్టమర్ మరియు ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిట్ చేసిన డిపాజిట్ దారులకు అండగా ఉండి గత సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి 32 లక్షల మంది డిపాజిట్ దారులకు 5 లక్షల మంది ఏజెంట్లకు అండగా ఉండి భరోసా కల్పించామని అన్నారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లంట గ్రామాల్లో కమిటీలు వేయాలని సంఘాన్ని ప్రతిష్ట చేయాలని కోరారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అప్పట ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి న్యాయం చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన హామీని అమలుచేసి డిపాజిట్ దారులకు నెలల్లో పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమర్ మరియు ఏజెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శంకరరావు , అగ్రిగోల్డ్ కస్టమర్ మరియు ఏజెంట్స్ అసోసియేషన్ బొబ్బిలి డివిజన్ అధ్యక్షులు పోల ఈశ్వర నారాయణ, పార్వతిపురం డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మురుగు పోతున్న వనం గుడి పునర్నిర్మాణం నిధులు !

- శంబర పోలమాంబ వనం గుడి నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు.?
- మంజూరైన సిజిఎఫ్ నిధులతో వనం గుడి పునర్నిర్మాణం.?
- నిధులు మంజూరై ఏడు నెలలైనా ప్రారంభం కాని పనులు.?
- ఇంకా ఆలస్యం జరిగితే నిధులు వెనుకకు మరలే అవకాశం.?
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదేశాల కోసం ఎదురుచూపులు.?
- గుడి కంటే ముందు భక్తులకు షెల్టర్ నిర్మించాలని మంత్రి సూచించినట్టు బోగట్టా.?
- ఎప్పుడో తాతల నాడు దాతల నిర్మించిన వనం గుడికి
- ఏటా రంగులు పులుమడమే తప్పా, దేవాదాయ శాఖ చేపట్టిన అభివృద్ధి శూన్యం.?



**మక్కువ, జూలై 26, మేజర్న్యూస్:** ఉత్తరాంధ్రలో ఎంతో ప్రఖ్యాతగాంచిన , పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , శంబర గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ప్రధానంగా వనం గుడి వద్ద ప్రస్తుతం ఉన్న శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయం ప్రదేశంలో నూతన ఆలయం నిర్మించేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులు మంజూరు చేసింది. ఇందుకుగాను జనవరి 27వ తేదీన కోటి రూపాయలు సిజిఎఫ్ నిధులు మంజూరైనాయి. నిధులు మంజూరై సుమారు ఏడు నెలలు కావస్తున్నా, వనం గుడి పునర్నిర్మాణం పనులకు ఇంతవరకు పునాదిరాయి పడకపోవడంతోభక్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రాక..రాక వచ్చిన ఆలయ అభివృద్ధి నిధులు వెనుకకు మరలి పోతాయేమో అన్న ఆందోళన ఇటు గ్రామస్తుల్లోనూ అటు పోలమాంబ అమ్మవారి భక్తుల్లో నెలకొంది. శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర రాష్ట్ర గిరిజన జాతరగా ప్రభుత్వం గుర్తించి రెండేళ్ల పైబడుతున్న ఇంత వరకు ఏ విధమైన అభివృద్ధి జరగలేదు. ఈ నేపథ్యంలో వనం గుడి పునర్నిర్మాణం కోసం కోటి రూపాయలు సిజిఎఫ్ నిధులు మంజూరు కావడం హర్షదాయకమే. ఏటా జనవరి నెలలో జరిగే జాతర తర్వాత శ్రీ పోలమాంబ అమ్మేవారు వనం గుడిలోనే కొలువు తీరుతారు. ఏడాది పొడవునా అమ్మవారిని దర్శించుకునేందు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు సమీప రాష్ట్రాలైన ఒడిస్సా, చతీస్గడ్ రాష్ట్రలను అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇలా వచ్చిన భక్తులకు గ్రామంలోచెప్పుకోదగ్గ ఆలయాలు కనిపించకపోవడమే గాక కనీసం నిలువ నీడ లేకపోవడం భక్తులు నిరాశ చెందుతున్నారు. ఎప్పుడో దాతలు నిర్మించిన వనం గుడినే ఏటా జనవరి లో జాతర సమయంలో ఆలయ అధికారులు రంగులు దిద్దుతున్నారే తప్పా.!





ఇంతవరకు దేవాదాయ శాఖ నిర్మించిన నిర్మాణాలు కాగడా పెట్టి వెతికిన కనిపించవు. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే ఆలయాలకు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాయ ధర్మాదాయ శాఖ నిర్లక్ష్యం వహిస్తుందని భక్తులు విమర్శ . ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి చొరవతో వనం గుడి పునర్నిర్మాణం కోసం మంజూరైన నిధులతో ఏడు నెలలు కాబోతున్న ఇంకా పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామస్తుల్లోనూ , భక్తుల్లోనూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి . ఆలయం కంటే ముందుగా ,అమ్మ దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో షెడ్డులని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచిస్తున్నట్లు తెలిసింది.? ఈ నేపథ్యంలో మంజూరైన నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి ,షెడ్డులో నిర్మాణాలకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు మంత్రి వర్యులు కృషి చేయాలని పలువురు భక్తులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. వనం గుడి పునర్ నిర్మాణం చేపడితే అమ్మవారికి మరింత వైభవం వస్తుందని పలువురు భక్తులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జోక్యం చేసుకొని మంజూరైన నిధులతో వనం గుడి పునర్నిర్మాణపు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టి , తగు సూచనలు చేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే వనం గుడి , చదురు గుడి ఆలయ ప్రాంగణాల్లో షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుండి ప్రత్యేక నిద్ర మంజూరుకు మంత్రి గుమ్మడి సంధ్యారా దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

## అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం: ఎమ్మెల్యే కోళ్ల

**మక్కువ, జూలై 26, మేజర్న్యూస్:** టీడీపీ సీనియర్ నాయకులు పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిదని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారిలి తెలిపారు శనివారం. లక్కవరపుకోటలో గల తన క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలోనూ కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైనది. అని వెనుకబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతిరాజు గారికి గోవా గవర్నర్ గా పదవి రావడం కింజ రపు రామ్మోహన్ నాయుడు ని కేంద్ర విమానయ శాఖ మంత్రి చేయడం సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పల నాయుడు ని ఎంపీ చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యం. అని ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు,ఆలయాలకు వేల ఎకరాలను దారాదత్తం చేసిన అశోక్ గజపతిరాజు గారిని గత



వైసీపీ ప్రభుత్వం మానసిక ఒత్తిడికి గురిచేసిందిని నీతి నిజాయితీలకు నిలువుటద్ధంలా ఉన్న అశోక్ గజపతి రాజు అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాటు వెధవ,యూస్ లెస్ ఫెలో అంటూ అవమానించారు. అని గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఉత్తరాంధ్రాలను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదు అన్నారు. ఇక్కడ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదు. అని విమర్శించారు గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసింది. అని కానీ నేడు ముఖ్యమంత్రి శ చంద్రబాబునాయుడు గ సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పదములో దూసుకుపోతుందని ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్ కాగ్నిజెంట్ గూగుల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయు. అని విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్,భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఒక్క ఏడాదిలోని సాధించారు అని ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారు. అని ఇలా చెప్పు కుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై ఉత్తరాంధ్ర ప్రజల పై ముఖ్యమంత్రి శ్ నారా చంద్రబాబునాయుడు గచూపిస్తున్న ఆదరణ అభిమానానికి నిదర్శనమని తెలిపారు. ఎమ్మెల్యే తెలిపారు.

## అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేసిన కూటమి ప్రభుత్వం: జోగారావు



**పార్వతీపురం,జూలై 26, మేజర్ న్యూస్:** చంద్రబాబు ప్రభుత్వం చేసిన వంచనను ఏం అర్ నగరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం మండలం, ఏం అర్ నగరం గ్రామంలో నేడు స్థానిక ఎంపీటీసీ బడే రామారావు అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం 14నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదు అని, ఏ పదకమూ రాక తామంతా చాలా ఇబ్బందుల్లో ఉన్నామని బదులువ్వగా, మీ పక్షాన నిలిచి, మీ తరుపున పోరాడి మీకు న్యాయం జరిగేలా చూడాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మమ్మల్ని మీ వద్దకు పంపించి మీ తరఫున పోరాడి మీకు ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మీకు న్యాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరుగుతుందని అందుకే నేను మా నాయకులు అంతా మీ ఇల్లవద్దకు రావడం జరిగినది అని తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రజల సమీక్షలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా ప్రజలను వంచించింది అని తెలుపుతూ మీ అందరికీ కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా హామీలు అమలు జరిగేంత వరకు మీ అందరి పక్షాన నిలిచి పోరాటం చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు ఇవ్వడం జరిగింది అని అందుకు నేడు మేమంతా మీదగ్గరకు వచ్చి మీకు జరిగిన అన్యాయం ప్రభుత్వానికి తెలిసేలా చేసి మీకు తప్పక న్యాయం చేసేంత వరకూ ప్రభుత్వం తో ఈ ప్రతిపక్షం పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ బి రవికుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముప్వల సత్యం నాయుడు, గ్రామ ఎంపీటీసీ బడే రామారావు, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు మడక విశ్వనాథం, యాంద్రాపూ తిరుపతిరావు, బంకపల్లి వాసుదేవరావు, చందాన శివాజీ, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు బలగ నాగేశ్వరరావు, ఏస్ వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్లు యాళ్ళ ప్రతాప్, గండి శంకరరావు, పెండ రమణ, బడే శ్రీరంజన్, గొర్జి రాజు, ఎంపీటీసీ సభ్యులు ఎగిరెడ్డి రమణ, మర్రాపు వాసుదేవరావు, తాడూరు సోములమ్మ, మండల పార్టీ ప్రజా ప్రతినిదులు మజ్జి శేఖర్, చింతల ప్రసాద్, ఉరిటి అప్పల నాయుడు, డి గణేష్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తి



**తెర్లాం,జూలై 26, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కూనా య వలస గ్రామానికి చెందిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం కూనాయ వలస గ్రామానికి చెందిన గిడిజాల చందు ( 24) ఈనెల 22వ తేదీన తన బావ గారిని ఆమెటి గ్రామానికి తన సొంత బైక్ తో దిగబెట్టడానికి వెల్లాడు. అక్కడ అతనిని దింపిన తర్వాత తన ఇంటికి వస్తూ తెర్లాం వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ సమీపంలో వచ్చేసరికి వర్షం పడుతున్న సమయంలో దారి కనిపించక చెట్టుకు ఢీకొని గుంత లో పడి దుర్మరణం పాలయ్యాడు. ఆమిటి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఈనెల 24వ తేదీన అతను కనిపించలేదని మిస్సింగ్ కేసు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు ఎస్సై సాగర్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు .ఈ నేపథ్యంలో శనివారం ప్రమాదవశాత్తు మరణించిన మృతదేహాన్ని కనుక్కొని గుంతలోంచి బయటకు తీసి అతను కుటుంబ సభ్యులను తెప్పించి మృతదేహాన్ని అప్పగించారు. జరిగిన సంఘటనపై అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై సాగర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు .మృతి చెందిన చందుకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. జరిగిన దుర్ఘటనపై తల్లిదండ్రులు భార్య పిల్లలు రోదన వర్ణనాతీతం.

## రావివలసలో బాబు షూరిటీ మోసం గ్యారంటీపై కార్యక్రమం

**గరుగుబిల్లి, జూలై 26, మేజర్ న్యూస్:**రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని రావివల స, లఖనాపురం గ్రామాల్లో శనివారం ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయు డు,రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు,ఉప సర్పం చ్ గుంట్రెడ్డి పద్మావతి,వై యస్ ఆర్ కాంగ్రెస్ నాయకులు ముదిలి గౌరు నాయుడు,మర్రాపు సత్యనారాయ ణ మాస్టారు ,గంట తాతబాబు నాయుడు, గుంట్రెడ్డి రాంబాబు,తది తరులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలన లో సూపర్ సిక్స్ హామీలు అందా యా లేదా అని అడిగి తెలుసుకున్నా రు. ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు వైఫల్యా లపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందన్నారు. అదే విధంగా ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొ న్నారు.

## మండల సర్వేయర్ గా ఖాదర్ బాధ్యతల స్వీకరణ



**మెరకముడిదాం జులై 26 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల సర్వేయర్ గా విజయనగరం ఏడి కార్యాలయం లో పనిచేసిన పి. ఖాదర్ శనివారం మండల సర్వేయర్ గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం తహసిల్దార్ ఎ.సులోచన రాణి మరియు సిబ్బందిని కలవగా వారు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్వేయర్ ఖాదర్ మాట్లాడుతూ భూ సమస్యలుకు త్వరితగతిన పరిష్కారం చూపుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే లలిత కుమారి

**లక్కవరపుకోట, జూలై 26 మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎందరో నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారివ్యాఖ్యానించారు. లక్కవరపుకోట క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను ఆమె బాధితులకు అందించారు. **చెక్కులు అందుకున్న వారి వివరాలిలా:** 1. ములగపాక జోగేశ్వరరావు రూ.50,250 /- 2. గుల్ల వెంకటరావు రూ.5,04,985 /- 3. షేక్ షాజీధా రూ.2,56,000/- 4. గనివాడ శ్రీను రూ. 43200 /- 5. గునూరు సరోజినీ, రూ. 1,53,930/- 6. బొడ్డు నరసింహ, రూ.36,311 /- మొత్తం 10 మందికి రూ.10,44,670 /- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీస్.నాయుడు, మాజీ జెడ్పిటీసీ కోళ్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, గొంప దుర్గా ఉమేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నేరం ఎవరిది.

### తూకం యంత్రానిదా!అధికారులుదా!



- చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ పై ఎమ్మార్వో కి పిర్యాదు.!
- 50 కేజీల బస్తాకి 2కేజీ లు వరకూ తరుగు అంటూ ఆరోపణ.!
- పై అధికారులు పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్ యోగా.!
- మోసపోతున్న రేషన్ డీలర్లు.

**మెరకముడిదాం, జూలై 26 మేజర్ న్యూస్:** చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ ద్వారా రేషన్ డిపోలకు పంపిణీ చేస్తున్న బియ్యం బస్తాలు లో వస్తున్న తరుగు తో మండల రేషన్ డీలర్లు ఆర్థికంగా నష్ట పోతున్నారని , మెరకముడిదాం మండల డీలర్లు అసోసియేషన్ జిల్లా డివిజన్ డీలర్లు సంఘం ఉపాధ్యక్షులు కెంగువ శ్రీను, మండల డీలర్లు సంఘం అధ్యక్షులు సుంకరి జయసింహ శనివారం మెరకముడిదాం ఎమ్మార్వో ఎ. సులోచన రాణి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీలర్లు సంఘం నేతలు మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రజా పంపిణీ రేషన్ షాపులకు పంపిణీ చేసే పేదలు బియ్యం పెద్దల ఫలహారంగా మారిందని ఆరోపించారు. చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద 50 కేజీల బస్తాకు సుమారుగా ఒకటి , రెండు కేజీలు బియ్యం తరుగు రావడంతో డీలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఎమ్మెల్యేస్ పాయింట్లో గోడౌన్ ఇంచార్జ్ తో పాటు పనిచేసే కంప్యూటర్ ఆపరేటర్, నైట్ వాచ్మెన్ కూడా డీలర్లపై పెత్తనం సాగిస్తున్నారని, పేమెంట్ వేసే కోణంలో తరుగుదల ఉందని అడిగితే కంప్యూటర్ ఆపరేటర్ యోగా డీలర్లను బెదిరించే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. అలాగే వేయింగ్ మిషన్ లో బియ్యం వేసేటప్పుడు కంప్యూటర్ ఆపరేటర్ నైట్ వాచ్మెన్ ప్రమేయం తీవ్రంగా ఉందని ఆరోపించారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి బస్తా కు 2కేజీలు చొప్పున తరుగుదల రావడంతో డీలర్లు ఖచ్చితంగా తూకం వేయమని అడిగితే ఎండి ఇచ్చిన కాటాతో తూయటం జరుగుతుందని, ఇష్టం ఉంటే సరుకులు విడిపించవచ్చు లేపోతే వెళ్లిపోవచ్చని గోడౌన్ ఇంచార్జి సన్యాసిరావు సమాధానం ఇవ్వటం పై డీలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వేయింగ్ మిషన్ లో తూకం వేసేటప్పుడు" ఈపాస్ మిషన్ కు కనెక్ట్ చేసి బిల్లు" తీసి డీలర్లకు ఇవ్వాలి. అయితే అలా చేయకుండా పేరుకే వేయింగ్ మిషన్ లో అంటే బల్లకాటాలో వేసి లారీల్లో లోడ్ చేయడం జరుగుతుంది. ఈపాస్ మిషన్ కనెక్ట్ చేసి బిల్లు ఇవ్వకుండా వేయింగ్ మిషన్లో తూకం వేసి ఏమి లాభం అని డీలర్లు ప్రశ్నిస్తే కంప్యూటర్ ఆపరేటర్ "యోగ" బెదిరింపులకు పాల్పడుతున్నారని డీలర్ల ఆరోపిస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ "యోగ" మెరకముడిదాం మండలంలో ఒకరిద్దరు డీలర్లను బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇదిలా ఉండగా వేయింగ్ మిషన్ అనగా బల్లకాట పై కూడా అనుమానాలు ఉన్నాయని డీలర్ల సంఘం బహిరంగంగానే ఆరోపిస్తుంది. ఎప్పుడో పురాతనమైన కాటాను ఇప్పుడు వాడుతూ దానికి బిల్లు ఇవ్వమంటే కుదరదని కంప్యూటర్ ఆపరేటర్ యోగతో పాటు ఇన్చార్జి కూడా బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు. అది జిల్లా మేనేజర్ ఇచ్చిన కాటా అని అందులో తప్పులు జరగవు అంటూ , ఆ కాటాను ప్రశ్నించే హక్కు మీకు లేదని, బెదిరిస్తూ బిల్లు ఇవ్వకుండా తప్పించుకుంటుట్లు డీలరులు ఆరోపిస్తున్నారు. దీంతో చీపురుపల్లి ఆర్డీవో కు, మెరకముడిదాం తహసిల్దార్ ఏ సులోచనరాణికి ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు. ధాన్యం మిల్లర్లు మిల్లింగ్ చేసి బియ్యాన్ని పౌర సరఫరాల సంస్థకు అందించి అక్కడ నుంచి ప్రతి నెల ప్రజా పంపిణీ కోసం స్టేజ్ -1 రవాణా కాంట్రాక్టర్ల ద్వారా ఎఫ్ సి ఐ గోడౌన్లుకు, అక్కడి నుంచి మండల స్థాయి పాయింట్ గొడౌన్లకు (ఎమ్ ఎల్ ఎస్ పాయింట్) తరలిస్తారని తెలిపారు. ఈ రెండు చోట్ల తూకం వేసిన స్టేజ్ -2 కాంట్రాక్టర్ల ద్వారా రేషన్ షాపులకు తరలించాలి. కానీ ఎం ఎల్ ఎస్ పాయింట్లో పనిచేస్తున్న సివిల్ సప్లై కార్పొరేషన్ ఉద్యోగులు తూకం వేయకుండా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని వీరు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. అసలు తరుగు జరుగుతున్నది మిల్లర్ల వద్దా ! వేయింగ్ మిషన్ లోపమా ! లేదా అధికారులు చేతివాటమా ! ఈ మూడింటిలో దేనివల్ల తరుగు వస్తున్నదన్నది అధికారులు తేల్చాల్సిందేనని రేషన్ డీలర్లు పట్టు పడుతున్నారు. సభంధిత అధికారులు స్పందించి ఎం ఎల్ ఎస్ పాయింట్లల్లో తప్పనిసరిగా తూకం వేసిన తర్వాతే రేషన్ డిపోలుకు బియ్యాన్ని తరలించేలా తగు చర్యలు తీసుకోవాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

### తూకం వేసిన తరువాతే డీలర్లకు బియ్యం పంపిణీ: ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్ సన్యాసినాయుడు

మెరకముడిదాం మండల రేషన్ డీలర్లు ఆరోపిస్తున్న ఆరోపణలో నిజము లేదని చీపురుపల్లి ఎంఎల్ఎస్ గోడౌన్ ఇంచార్జ్ సన్యాసినాయుడు" మేజర్ న్యూస్" కు వివరణ ఇచ్చారు. వేయింగ్ మిషన్ పై సరుకులు వేసిన తర్వాతే లారీల్లో లోడ్ చేయటం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రేషన్ డిపోకు కూడా తూకం వేయకుండా బియ్యం సరఫరా చేయలేదని అన్నారు. ఇకపై గోడౌన్ ఇంచార్జ్ యోగ పై వస్తున్న ఆరోపణలు తమ దృష్టికి రాలేదని ఇకనుంచి కంప్యూటర్ ఆపరేటర్ ప్రమేయం లేకుండా చూస్తానన్నారు. వేయింగ్ మిషన్ పై వచ్చిన ఆరోపణకు ఇంచార్జ్ సన్యాసినాయుడు వివరణ ఇస్తూ అది జిల్లా అధికారులు ఎప్పుడో కేటాయించిన తూకం మెషిన్ అని. దానిపై నేను కామెంట్ చేయలేనని అన్నారు .దానిని అనుసరించే తూకం వేయిస్తున్నామని మేము కొత్తగా ఇందులో చేసేదేమీ లేదని అన్నారు. ఇదిలా ఉండగా చీపురుపల్లి ఎమ్మెల్యే పాయింట్ పై వస్తున్న ఆరోపణలలో ఏది నిజం. ఏది అబద్దంఅన్నది రేపటి రెండో కథనం వార్తలో చూడవచ్చు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించండి...!!



గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లాలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఆరోగ్య కార్యకర్త (ఏఎన్ఎం) లను త్వరగా నియమించేలా చర్యలు చేపట్టాలని కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురంలో శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ..గత కొన్నేళ్లుగా తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా నియమింపబడి బాధ్యతాయుతమైన విధులను నిర్వహించడమే గాక, గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వీరు అందించిన సేవలు, విద్యార్థుల ఆకస్మిక మరణాలను అదుపు చేయుటకు ఎంతగానో దోహద పడ్డాయని ఆయన పేర్కొన్నారు. కాగా, వేసవి సెలవల అనంతరం వీరిని విధులలోకి తీసుకోకపోవడం మూలంగా నిరుద్యోగులుగా రోడ్డున పడ్డారని, తద్వారా ఆశ్రమ పాఠశాలల్లోనూ, వసతి గృహాలలోను విద్యార్థులకు అందించాల్సిన ఆరోగ్య సేవలు కరువై, అనారోగ్యాలకు, ఆకస్మిక మరణాలకు గురవుతున్నారని, వెరసి వసతి గృహాల్లో బాలికలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో తల్లిదండ్రుల వద్దకే పరుగులు పెట్టవలసి వస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, ఆకస్మిక మరణాలు నివారించుటకు గాను, ఆరోగ్య కార్యకర్తల సేవలు అత్యవసరమన్నారు. వీటన్నింటి దృష్ట్యా తమను విధులలోకి తీసుకోవాలంటూ మన్యం జిల్లా కలెక్టర్ రేట్ వద్ద వారం దినాలుగా ధర్నాలో పాల్గొంటూ తమ గోడు విన్నవిస్తున్న ఆరోగ్య కార్యకర్తలు అందరిని తక్షణమే విధుల్లోకి తీసుకొని ఆయా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో నియామకాలు చేపట్టవలసిందిగా కోరారు.ఆ ఈ మేరకు ఆరోగ్య కార్యకర్తలు చేపట్టే పోరాటానికి కాంగ్రెస్ పార్టీ 'సంపూర్ణ మద్దతు' అందించనున్నదని చిన్నారావు తెలిపారు.

## సమాజ వ్యతిరేక పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయొద్దు

### దుమ్మంగిలో పల్లెనిద్ర చేసిన ఎల్విన్ పేట సిఐ హరి





గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్: యువత సమాజ వ్యతిరేక పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేయొద్దని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి గ్రామంలో పల్లెనిద్ర చేసిన అనంతరం యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత చెడు మార్గాలలో పయనించకుండా సక్రమమైన మార్గాల్లో పయనించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే పనులను చేస్తే భవిష్యత్తులో మంచి స్థానాలకు ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి విక్రయం, సేవించడం వంటివి చేయకుండా పదిమందికి అవగాహన పరచాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ గురించి తెలుసుకొని సక్రమ మార్గాల్లో పయనించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలకు తావివ్వకుండా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో యువతకు ఎన్నో మంచి అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, ఈ నేపథ్యంలో యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటీరియల్ను కూడా అందిస్తామని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్మంగి పంచాయతీ సర్పంచ్ క్రాంతి కుమార్, ఏఎస్ఐ సునీల్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సుపరిపాలనలో ప్రజలు సుభిక్షం
- ప్రభుత్వ విప్ జగదీశ్వరి, జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్
- కొంకడివరంలో ప్రభుత్వ ఏడాది పాలనపై "తొలి అడుగు



గరుగుబిల్లి, జూలై 26, మేజర్‌న్యూస్: పారదర్శక పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని కురుపాం నియో జకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై మండల పరిధిలోని కొంకడివరం గ్రామంలో శనివారం కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తది తరులు ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయ కులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అదే విధంగా కూట మి ప్రభుత్వ ఏడాది పాలన విజయా లపై సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై ప్రభుత్వ విప్ జగదీశ్వరి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణకుమార్ లు, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు ఇంటింటి ప్రచారంలో అడిగి తెలుసు కున్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసి న పథకాలు గురించి వివరించారు.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన పలు సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టినున్నామని ప్రభుత్వ విప్ జగదీశ్వరి తెలియ జేశారు.అనంతరం ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతోనే అభి వృద్ధి సాధ్యమ న్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగుతుం దన్నారు.రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పెద్ద ఎత్తున సంక్షేమము,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దన్నారు.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు,రాష్ట్ర ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య ,తెలుగు దేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటి నాయుడు (రాంబాబు), డొంకాడ రామక్రిష్ణ, ముదిలిబాబు విజయ వాంకుసం, కొంకడివరం గ్రామ పంచా యతీ సర్పంచ్ అల్లు అప్పల నాయ డు, నల్ల తిరుపతినాయుడు, బొత్స జగదీష్, తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్: ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేసేలా గిరిజనులందరూ పాల్గొనాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు కోరారు. శనివారం గొరద గ్రామంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆగస్టు ఒకటి నుంచి ఎనిమిది వరకు గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి, ఆగస్టు 9న గుమ్మలక్ష్మీపురంలో జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సమావేశానికి అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. తిరుపతిరావు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితాకు సహకరించాలి

- పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణలో తగిన సూచనలు చేయాలి
- జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత



పార్వతీపురం, జూలై 26 , మేజర్‌న్యూస్: జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో బిఎల్ఓలకు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత రాజకీయ పక్షాల ప్రతినిధులను కోరారు. ఒక ఓటరు ఒక నియోజకవర్గంలోనే నమోదై ఉండాలని, వేర్వేరు ప్రాంతాల్లో నమోదై ఉండరాదని అన్నారు. ఎటువంటి డూప్లికేట్ ఓటర్లకు తావివ్వరాదని, ఓటరు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి బదిలీ కాబడినట్లయితే, తన ఓటు హక్కును బదిలీ చేసుకోవాలే తప్పా, కొత్తగా ఆ ప్రాంతంలో ఓటును నమోదు చేసుకోరాదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఎల్ఓలు జాగ్రత్తలు పాటిస్తారని,రాజకీయ పక్షాలు తమ పరిధిలోని ఓటర్ల నమోదు ప్రక్రియలో డూప్లికేషన్ జరగకుండా తగిన సూచనలు చేయాలని అన్నారు. శనివారం ఆమె ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా డీఈఓ లేదా ఈఆర్ఓ స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవిఎం గోదాముల వెలుపల, త్రైమాసికంలో రాజకీయ పక్షాల సమక్షంలో గోదాముల లోపల ఈఆర్ఓ, డీఈఓ తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. పోలింగ్ బూత్‌లో 800 నుంచి 1200 మంది ఓటర్లు ఉండేలా, ఓటరు నివాసం నుంచి 2కి.మీ దూరంలో పోలింగ్ కేంద్రం ఉండేలా హేతుబద్దీకరణకు సంబంధించి ప్రతి ఈఆర్ఓ రాబోయే రెండు నెలల్లోపు పోలింగ్ కేంద్రాలను విలీనం చేయడం/ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రాలకు మార్చడం ద్వారా వివరణాత్మక కసరత్తు చేపట్టాల్సి ఉందన్నారు. కావున రాజకీయ పక్షాలు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ ఆవశ్యకతను గమనించిన ప్రాంతాలను ఈఆర్ఓలు, జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.అలాగే స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేయడంలో బిఎల్ఓలతో సహకరించాలని అన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన సూచనలు, ఓటర్ల జాబితా నాణ్యత, స్వచ్ఛతను మెరుగుపరచడానికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్ ను నియమించాలని తెలిపారు. సవరణ కాలంలో వారు బిఎల్ఓతో అనుబంధంగా ఉంటారని అన్నారు. రాష్ట్రంలోని గుర్తింపు పొందిన 1/4 రాజకీయ పార్టీల బిఎల్ఏలతో ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, నిర్వహించాల్సిన దిద్దుబాట్లను గుర్తిస్తారని అన్నారు. ఎన్నికల సంఘం బూత్ లెవల్ ఏజెంట్ల ఫోటోగ్రాఫ్, మొబైల్ నంబర్‌ను చేర్చడానికి ఫారమ్ %LA-2కు కొన్ని సవరణలు చేసిందన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల భవిష్యత్తు నియామకాలకు ఈ సవరించిన ఫారమ్ తప్పనిసరిగా ఉపయోగి ంచబడుతుందని నిర్ధారించు కోవాలని ఆమె స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం



గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మన్యం జిల్లా సిరపు వెంకట సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా, భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ద్వారపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కురుపాం నియోజకవర్గం సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, కురుపాం ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, కొమరాడ మండల పార్టీ అధ్యక్షులు తెంటు శ్రీకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పప్పల గోపాలకృష్ణ, శివశక్తి బోర్ వెల్స్ శివ ప్రసాద్, గార సాగర్, బిజెపి కొమరాడ మండల అధ్యక్షులు ద్వారపూడి సురేష్, గుమ్మలక్ష్మీపురం బిజెపి నాయకులు అప్పలస్వామి పాల్గొని జిల్లా ఇన్చార్జి సూర్య ప్రకాష్ రెడ్డి ని శాలువతో ఘనంగా సత్కరించారు.

# విద్యుత్ సర్దుబాటు చార్జీలతో అదనపు భారం

- స్మార్ట్ మీటర్లను ఏర్పాటు వద్దు.
- ఆదాని విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి.
: రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ నాయకులు..



**నరసన్నపేట, జూలై 26, మేజర్‌న్యూస్:** ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల పైన భారం మోపిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలపై విద్యుత్ బారాలను మోపడం సరికాదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయంలో స్మార్ట్ మీటర్లను బిగించినప్పుడు కూటమి ప్రభుత్వ నాయకులు స్మార్ట్ మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయమని చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఆదానితో ఏర్పాటు చేసుకున్న సేకి ఒప్పందాన్ని రద్దు చేయమని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాటగా ప్రభుత్వం కొనసాగుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగించవద్దని అన్నారు. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కరెంట్ చార్జీల భారాన్ని పేద ప్రజలపై వేయడం తగదని, స్మార్ట్ మీటర్ల సాగుతున్న దోపిడీని అరికట్టాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని , ఆదానితో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రి పారదర్శకత్వం నిరూపించుకోవాలని అన్నారు. అదేవిధంగా ఒక ప్రక్క పేద ప్రజలు పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కరెంట్ చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్ ను రద్దుచేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ఆగస్టు 5వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొర్ను లచ్చయ్య, లవ కుమార్, భాస్కరరావు, కర్ణ వీరుడు, అప్పారావు, తిరుపతి, ఏఐవైఎఫ్ నాయకులు వసంత రావు, కిషోర్, ప్రభాకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆభరణాలకు వేదిక "ఎస్ఎస్ జ్యువెలరీ"
### ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూలై 26, మేజర్‌న్యూస్:** నగర పరిధి జిటి రోడ్ లో ఎస్ఎస్ జ్యువెలరీ ప్రారంభోత్సవానికి,ఎమ్మెల్యే గొండు. శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఎస్ఎస్ జ్యువెలరీ మార్ట్ ని సినీ నటి ఈషాతో ప్రారంభించి మాట్లాడుతూ నగరంలో అలంకార శోభ కనిపిస్తుందని, అతివలకు కావల్సిన ఆభరణాలు, నగర నడిబొడ్డులో లభించటం మంచి తరుణమని, అందుకు ఎస్ఎస్ జ్యువెలరీ యాజమాన్య సభ్యులు కిల్లంశెట్టి. వెంకట సత్యన్నారాయణ, శ్రీను, సురేష్, సింహాద్రి సీతారాం, పొట్నూరు. మోహన్, పొట్నూరు.వెంకట నవీన్ లకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. అనం తరం నటి ఈషాతో కలసి ఆభరణాలను ఆశక్తిగా తిలకించి, ఎస్ఎస్ జ్యువెలరీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ జ్యువెలరీ యాజమాన్య సిబ్బంది, టీడీపీ నగర నాయకులు, మహిళా నాయకులు, డివిజన్ ఇన్చార్జీలు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ గౌరీ శంకర్రావు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు తాను విన్నవించిన విజ్ఞప్తికి స్పందించి సత్వరమే చర్యలు తీసుకొని భద్రగిరి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకువచ్చి ఖాళీగా ఉన్న బయాలజీ టీచర్ పోస్ట్ నియమించడం అభినందనీయమని గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు అన్నారు.తాను జులై 4న ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సమయంలో పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య గుర్తించినట్లు చెప్పారు. ఇదే విషయాన్ని గుమ్మలక్ష్మీపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. రెండు రోజుల్లోనే స్పందించి గిరిజన విద్యార్థుల సమస్యను తీర్చినందుకు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డాక్టర్ సుధాకర్



**ఆమదాలవలస, జూలై 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్ ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం నుంచి ఈ నియామకానికి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ సుధాకర్ ప్రస్తుతం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఉన్నారు. దీంతోపాటు ప్రభుత్వం ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక చేయడం విశేషం.రాష్ట్రస్థాయిలో సుధాకర్ కు కౌన్సిల్ మెంబర్ గా ఎంపిక చేయడంతో కూటమి నాయకులు, స్నేహితులు అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ నియామకం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కు డాక్టర్ సుధాకర్ ధన్యవాదములు తెలియజేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను వైద్యరంగం అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ తెలియజేశారు. పేదలకు సక్రమంగా వైద్య సేవలను అందించేందుకు ఈ కౌన్సిల్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

# చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం



**శ్రీకాకుళం టౌన్, జూలై 26, మేజర్‌న్యూస్:**

చంద్రబాబు సారథ్యంలో ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌవరం లభించిందని, ఇది కదా .. జిల్లాపై మక్కువంటే అని, శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. ఒక ప్రకటనలో ఎమ్మెల్యే గొండు.శంకర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు, ఇక్కడి నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని, వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పల నాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యమన్నారు. అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమని, ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారదత్తం చేసిన అశోక్ గజపతి రాజుని గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని, నీతి నిజాయతీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజుపై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు వెదవ, యూజ్ లెస్ఫెలో అంటూ అవమానించారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప, ఇక్కడి నాయకులకు గౌవరం ఇవ్వలేదని, అభివృద్ధిని సైతం పట్టించుకోలేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్, కాగ్నిజాంట్, గూగూల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయన్నారు. విశాఖలో ఐటీ సెజ్, ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించారని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారని, ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనమన్నారు.

## వాల్తేరు డిఆర్ఎం లలిత్ బోహ్రాను కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూలై 26, మేజర్ న్యూస్:** వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రాను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం పార్వతీపురం జిల్లాలోని పలు రైల్వే సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నర్సిపురం, బెలగాం స్టేషన్లలో కొన్ని రైళ్ల నిలుపుదల గురించి డిఆర్ఎంకు వివరించారు. గతంలో నర్సిపురం స్టేషన్లో గుంటూరు, దుర్గ్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపే వారని, ఇటీవల వాటిని నిలపకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు డిఆర్ఎంకు తెలియజేశారు. అలాగే కొన్ని కొత్త ట్రైన్లు నర్సిపురం, బెలగాం స్టేషన్లలో ఆగడం లేదని, వాటి నిలుపుదలపై చర్యలు తీసుకుని ప్రజల ప్రయాణాలకు మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన డిఆర్ఎమ్ బోహ్రా, అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## కేజీహెచ్ కార్డియాలజీకి వాసుపల్లి 20,000 విరాళం

- 500 కోట్లతో నాడు జగనన్న కేజీహెచ్ రూపురేఖలు మార్చారు!
- కార్డియాలజీకి 3 కోట్లు కూడా కేటాయించలేరా? బాబు
- పేదల ఆరోగ్యం అంటే ఇంత నిర్లక్ష్యమా!
- తక్షణమే విశాఖ కలెక్టర్ ను సస్పెండ్ చేయాలి!
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖపట్నం, జూలై 26, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఉత్తరాంధ్ర పేదల పెద్ద ఆసుపత్రి ( కింగ్ జార్జ్ ఆసుపత్రి ) లో కార్డియాలజీ విభాగం పూర్తిగా నిర్వీర్యం చేసేసారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్డియాలజీలో గుండె చికిత్సకు అవసరమైన యంత్రాలు తక్షణమే కేటాయించాలని కోరుతూ శనివారం వాసుపల్లి కేజీహెచ్ వినూత్న నిరసన చేపట్టారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పీవీఎన్ మాధవ్ మాస్కుల ధరించివేసి భిక్షాటన చేయించారు. నిధుల్లేక ఏడు నెలలుగా పేదలకు గుండె శస్త్ర చికిత్సలు నిలిచిపోయిన ఉన్నతాధికారులు కళ్ళు మూసుకున్నారంటే చంద్రబాబు ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. మూడు కోట్ల రూపాయల విలువైన యంత్రాలు పాడైపోతే ఇప్పటివరకు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. తన సొంత నిధులతో 20వేల రూపాయలు విరాళం అందిస్తూ, పారిశ్రామికవేత్తల సిఎస్ఆర్ నిధులు, ఎంపీ నిధులు కేజీహెచ్ కార్డియాలజీ విభాగానికి అందించాలని వాసుపల్లి విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సిపి క్రిష్టియన్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రామానంద్, తదితరులతో కలిసి కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణికి రూ.20వేల చెక్కును అందజేశారు. అనంతరం వాసుపల్లి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యం అందించే కేజీహెచ్లో యంత్రాల కొరత ఏర్పడిందని. గత ఆరు నెలలుగా కార్డియాలజీ విభాగంలో హార్ట్లంగ్ మిషన్, టెంపరేచర్ కంట్రోలర్ మిషన్ పనిచేయకపోవడంతో ఎంతో మంది పేదలకు ఆయా ఆపరేషన్లు చేయించుకోలేక పేదలు మృత్యువాత పడ్డారన్నారు. అవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పేదోడి ఆరోగ్యంపై కనికరం చూపలేదని, కూటమి ప్రభుత్వం ఆరు నెలలుగా మూడు కోట్ల నిధులు మంజూరు చేయలేకపోయిందన్నారు. కనీసం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విశాఖలో పేరొందిన సంస్థల నుంచి నిధుల సేకరించలేకపోయిందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు విద్యా.. వైద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసాడనడానికి ఇదే నిదర్శనమన్నారు. గత వైఎస్సార్ సీపీ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం కేజీహెచ్ను 500 కోట్లతో అభివృద్ధి బాట పట్టిస్తే..కేవలం రూ.3 కోట్ల నిధులు విడుదల చేయలేక కూటమి ప్రభుత్వం పేదోడి ప్రాణాలు బలిగిందని చెప్పారు. ఇంత జరుగుతున్నా.. పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే ఉత్తరాంధ్ర నేతలకు అత్యంత గౌరవం



**అచ్చుతాపురం, జూలై 26, మేజర్న్యూస్:** చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే ఉత్తరాంధ్ర నేతలకు అత్యంత గౌరవం. ఉత్తరాంధ్ర ను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడ నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని, వెనకబడిన ఉత్తరాంధ్ర నుండి అశోక్ గజపతిరాజుకి గోవా గవర్నర్ గా పదవి రావడం, కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయా శాఖ మంత్రిని చేయడం, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలశెట్టి అప్పలనాయుడు ను ఎంపీగా చేయడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని, అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిదని, ఉత్తరాంధ్రలో విద్యా సంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారాదాత్నం చేసిన అశోక్ గజపతిరాజుని గత వైసిపి ప్రభుత్వం మానసికంగా క్షోభకు గురిచేసిందని, నీతి నిజాయితీలకు నిలువుటద్దంలో ఉన్న అశోక్ గజపతి రాజు గారిని అక్రమ కేసులు పెట్టి వేధించడంతోపాటు, యూజెస్ ఫెలో అంటూ అవమానించారని, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడ నాయకులకు గౌరవం ఇవ్వలేదని, ఎక్కడ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదని, గత టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తరిమేసిందని, కానీ నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారిద్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టిసిఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్లో విశాఖకు తరలివచ్చాయని, విశాఖలో ఐటీ సెర్చ్, ఎన్టిపిసి గ్రీన్, భోగాపురం ఎయిర్పోర్ట్, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలో సాధించారని, ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై, ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ మరియు అభిమానానికి నిదర్శనం అని తెలిపారు.

### పంచాయతీలకు ఆర్థికంగా

## భారమవుతున్న చెత్త తరలింపు



**రావికమతం, జూలై 26, మేజర్న్యూస్:** థర్మల్ విద్యుత్ కేంద్రాలకు గ్రామపంచాయతీలో సేకరించిన చెత్తను తరలించాలన్న పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు పంచాయతీలకు భారంగా మారాయి. మండలంలో 10 పంచాయతీలో చెత్తను సమీప థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తరలించేందుకు నిర్ణయించారు. మండలానికి సమీపంలో నర్సీపట్నం, కాపులుప్పాడ లలో థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. వీటికి చెత్తను తరలించేందుకు అయ్యే ఖర్చును గ్రామపంచాయతీలు భరించాలని నిబంధన కూడా ఉంది. ఒక లోడ్ చెత్త తరలించేందుకు 15వేల రూపాయలు ఖర్చు అవుతుంది . దీంతో చెత్తను తరలించేందుకు పంచాయతీలు వెనుకడుగు వేస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న జన ఆవాసాలు కారణంగా పంచాయతీలలో డంపింగ్ యార్డ్ లకు ప్రభుత్వ స్థలాలు కరువవుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో సేకరించిన చెత్త థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తరలించాలని నిర్ణయం మంచిదే అయినప్పటికీ నిధులు సర్దుబాటు కాక వివిధ పంచాయతీలో చెత్త పోగులుగా దర్శనమిస్తుంది. ఈ విషయమై పంచాయతీరాజ్ శాఖ పునర్ ఆలోచించి చెత్త తరలింపుకు సులభమైన మార్గం అన్వేషిస్తే గ్రామాలులో పారిశుధ్యం మెరుగు అవుతుంది. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని ఆశిద్దాం.

## మోడల్ స్కూల్ విద్యార్థుల బ్యాగులు తనిఖీ చేసిన ఎస్ఐ



**రావికమతం, జూలై 26, మేజర్న్యూస్:** మండలంలో మరుపాక మోడల్ స్కూల్ విద్యార్థుల బ్యాగులను శనివారం రావికమతం ఎస్ఐ ఎం.రఘువర్మ తనిఖీ చేశారు. గంజాయి, గుట్కా, తదితర నిషేధిత మత్తు పదార్థాలు కు విద్యార్థులు అలవాటు పడకుండా తీసుకునే జాగ్రత్తలలో భాగంగా స్కూల్ బ్యాగులు తనిఖీ చేస్తున్నమని తెలిపారు. తరచూ ఇటువంటి తనిఖీలు నిర్వహించడం వలన విద్యార్థులు భయంతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటారని చెప్పారు. పాఠశాలలో సమీప దుకాణాల్లో కూడా మత్తు పదార్థాలు అమ్మిన యెడల కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. స్కూల్ పరిసరాల్లో చక్కర్లు కొడుతున్న ఆకతాయలుకు ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు.

## టిడిఆర్ బాండ్లు వద్దు పరిహారం చెల్లించాలని పాదయాత్రను జయప్రదం చేయండి



**అచ్చుతాపురం, జూలై 26, మేజర్న్యూస్:** అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు ,భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులు 28 వ తేదీ ఉదయం హరిపాలెం హై స్కూల్ నుండి అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం కు జరుగు పాదయాత్ర లో పాల్గొనాలని నిర్వాసితుల సంఘం కో కన్వీనర్ కె రామ సదాశివరావు పిలుపునిచ్చారు. 1200 మంది నిర్వాసితులకు ప్రభుత్వ నిర్ణయించిన రేట్ ప్రకారం పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు నుండి సుమారు 400 కోట్ల రూపాయల విలువైన భూములను బాండ్లిచ్చి భూములు కొట్టేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది వి ఎం ఆర్ డి ఏ ద్వారా టి డి ఆర్ బాండ్లు ఇస్తామని ప్రభుత్వం మాట మార్చడం దుర్మార్గం అన్నారు. టిడిఆర్లు వద్దని బాధితులంతా ఒకే మాటగా చెబుతున్నప్పటికీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది అని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లిస్తామని నోటిఫికేషన్ విడుదల చేసి ఇప్పుడు టిడిఆర్ బాండ్లు ఇస్తామనడం నిర్వాసితులు మోసం చేయడమే అని అన్నారు. టిడిఆర్ బాండ్ల వల్ల నిర్వాసితులకు తమకు రావలసినటువంటి నష్టపరిహారం కంటే తక్కువ వస్తుందని, టి డి ఆర్ బాండ్ల వల్ల ఒరిగేది ఏమీ లేదని మొత్తుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైన కాదని అన్నారు.దీనివలన నిర్వాసిలంతా రోడ్డున పడతారు ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన నమ్మకుండా పరిహారం కోసమే నిర్వాసిలంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు . టిడిఆర్ వలన మధ్యవర్తులు ,బిల్డర్లు కు ఉపయోగం ఉంటుంది తప్ప నిర్వాసితులకు కాదని వెంటనే టిడిఆర్ ఆలోచన విరమించుకొని 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనిలో భాగంగా సోమవారం హరిపాలెం హైస్కూల్ వద్ద నుండి జరిగే పాదయాత్రలో నిర్వహించడంతో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము , కో. కన్వీనర్ సదాశివరావు, రై సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు , ఎస్ బ్రహ్మాజీ, కుంద్రపు సోము నాయుడు, ఎస్ కన్నము నాయుడు, బుద్ధ రంగారావు, బాబురావు, ఆడారి శ్రీనివాస్ నాయుడు బొడ్డేడా సూరిచందర్రావు కాండ్రేగుల నాయుడు కడారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రీతింగ్ బాల్కనీలతో ప్రమాదాల నుండి రక్షణ

## విపత్తు నియంత్రణ శాఖ డిజి ప్రతాప్



**శ్రీకాకుళం, జూలై 26, మేజర్‌న్యూస్:** షాపింగ్ మాల్స్ లో బ్రీతింగ్ బాల్కనీలు ఏర్పాటు చేసుకుంటే అగ్ని ప్రమాదాల సంభవించే సమయంలో ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడవచ్చని రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ సూచించారు. గత జనవరి 25న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో జరిగిన అగ్నిప్రమాదం అనంతరం రెనోవేట్ చేసిన భవనాన్ని పరిశీలించడానికి విచ్చేసిన డిజి అదే షాపింగ్ మాల్ లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాత్రికేయుల సమావేశంలో డీజీ మాట్లాడుతూ సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది 6 గంటల పాటు తీవ్ర ప్రయత్నం చేసి శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారని తెలిపారు. అయితే షాపింగ్ మాల్స్ అన్ని కాంక్రీట్ బాక్సులుగా నిర్మించి నిర్వహిస్తున్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అగ్ని ప్రమాదాల సమయంలో తీవ్ర పొగ ధాటికి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు. ఆరోజు జరిగిన అగ్నిప్రమాదంలో షాపింగ్ మాల్ సిబ్బంది తీవ్ర ఆవేద వెలిబుచ్చారని తెలిపారు. కాంక్రీట్ బాక్సులలా నిర్మించిన షాపింగ్ మాల్ వల్ల పది రోజుల క్రితం ఇరాన్ లో ఒక ప్రమాదం జరిగి 82 మంది మృతి చెందడం జరిగిందన్నారు. ఇటువంటి సమస్యలకు పరిష్కారంగా ఓపెన్ ప్లేస్ లో బ్రీతింగ్ బాల్కనీలో ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో ఏర్పాటుచేసిన బ్రీతింగ్ బాల్కనీ, మెట్ల మార్గాన్ని పరిశీలించారు. బ్రీతింగ్ బాల్కనీల వల్ల స్మోక్ మేనేజ్మెంట్ కు ఆస్కారం లభిస్తుందని తద్వారా ప్రాణాపాయల నివారించవచ్చని వివరించారు. ముఖ్యంగా ప్రజలు అవగాహన పెంపొందించుకొని కాంక్రీట్ బాక్సుల్లా నిర్మించిన షాపింగ్ మాల్స్ ను బాయ్ కట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇండియా షాపింగ్ మాల్ కు ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ను అందజేశారు.

ఈ పాత్రికేయ సమావేశంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఎన్ నిరంజన్ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ జై మోహన్ రావు, సహాయ ఫైర్ ఆఫీసర్ కే శ్రీనుబాబు, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ రీజనల్ మేనేజర్ పి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరు మార్కెట్ చైర్మన్గా తర్ర బలరాం..



**జలుమూరు, జూలై 26, మేజర్‌న్యూస్:** జలుమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ ఆవరణలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనముగా జరిగినది. చైర్మన్గా తర్ర బలరాం, వైస్ చైర్మన్గా డొక్కా వెంకటరమణ, డైరెక్టర్లుగా తర్ర లచ్చు ము, వైశ్యరాజు జగదీశ్వరరావు, అందవరపు ధర్మరాజు, లక్ష్మీపురం గడ్డయ్య, కోనారి రెయ్యమ్మ, సింగిపురం షణ్ముఖరావు, నందన మహేశ్వరరావు, వరుదు జ్యోతి, టెంక లక్ష్మి, యజ్జల సుశీల,కూ న కరుణ,గార ఉషారాణి, రేగాన రమణమ్మ వీరు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. చైర్మెన్ తర్ర బలరాం మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి నా సాయి శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు పెద్ద పీట వేశారని, రైతులు కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల అభ్యున్నతికి కోరుకునే వ్యక్తి గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, సర్పంచులు, పార్టీ అధ్యక్షులు, పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, కూ టమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి శకం మొదలయింది

### సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే గొండు.శంకర్



**గార, జూలై 26, మేజర్‌న్యూస్:** సుపరిపాలనకు చిరునామా తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రంలో, జిల్లాలో అభివృద్ధి శకం మొదలైందని శాసనసభ్యులు గొండు.శంకర్ శనివారం అన్నారు. , మండలం లోని, గొంటి బలరాంపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా ఎమ్మెల్యే గొండు. శంకర్ పర్యటించి మాట్లాడుతూ సుపరిపాలన టీడీపీతోనే సాధ్యమని, కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతీ గ్రామాన్ని పర్యటించి గ్రామ ప్రజల సమస్యలను తీరుస్తామని, ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ, సమస్యలపై ఆరాతీసారు. కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని, రానున్న కాలంలో అందరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రజాసేవకే నేను రాజకీయంలోకి వచ్చానని, ప్రతీ కార్యకర్తకు, పార్టీతో సంబంధం లేకుండా ప్రజలందరి సమస్యలను నా భుజానవేసుకొని, నా సమస్యగా భావించి పరిష్కారమయ్యేవిధంగా చూస్తానని, గ్రామ ప్రజలు చూపిస్తున్న అభిమానానికి ముగ్దుణ్ణయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష బృందం, ఇతర నాయకులు, ఇన్చార్జ్ లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల్లో భారీ దోపిడి...

### పట్టించుకోని అధికారులు



**జలుమూరు, జూలై 26 ,మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో సుమారు 190 పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ అమ్మకాలలో విపరీతమైన కల్తీ తూనికల్లో తేడాలు జరుగుతున్నా తూనికలు కొలతలు అధికారులు, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ అన్నారు. లీటర్ పెట్రోల్ కు సుమారు నాలుగు రూపాయలు, లీటర్ డీజిల్కు సుమారు మూడు రూపాయల వరకు పెట్రోల్ సంస్థలు కమీషన్ చెల్లిస్తున్నా, డీలర్ల అవినీతి మాత్రం తగ్గడం లేదు. పెట్రోల్ నాణ్యత లోను, కొలతల్లోనూ తేడాలతోనే అమ్మకాలు కొనసాగిస్తున్నారు. జిల్లాలో ప్రతినిత్యము పెట్రోల్ బంకులు వద్ద ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. పలుమార్లు వినియోగదారులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనము లేకపోవడం అత్యంత బాధాకరమని నాయుడు గారు రాజశేఖర్ అన్నారు. వినియోగదారులు ఆందోళనను ఆసరాగా చేసుకుని తూతూ మంత్రపు తనిఖీలు మాత్రమే అధికారులు చేపడుతున్నారని, ఆ బంకులపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని నాయుడుగారి రాజశేఖర్ అన్నారు. ఒక్కొక్క పెట్రోల్ బంక్ నుండి ఏటా మామ్మూళ్ల రూపంలో అధికారులు సుమారు 20వేల నుండి 50 వేల వరకు దండుకుంటున్నారని అన్నారు. ఇది ఎంతవరకు సమంజసం? కల్తీ కి ఆస్కారం అధికారుల నిర్లక్ష్యం మూలంగానే జరుగుతుంది, అధికారులే అవకాశం కల్పిస్తున్నారు. పెట్రోల్ బంక్ యజమానులకు సహకరిస్తూ పెట్రోల్ డీజిల్ అమ్మకాల దోపిడీకి సహకరిస్తున్నారు. వినియోగదారులకు ప్రతిరోజు కోట్ల రూపాయలలో మోసాలు చేస్తున్న పెట్రోల్ బంకుల పై దాడులు నిర్వహించి అవినీతి జరుగుతున్న పెట్రోల్ బంకులపై చర్యలు తీసుకోవాలని యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ డిమాండ్ చేశారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్గా యండ జయమ్మ



**ఆమదాలవలస, జూలై 26, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సరుబుజ్జిలి గ్రామానికి చెందిన యండ జయమ్మ ఎంపికయ్యారు. ఈమె ఎంపికపై సరుబుజ్జిలి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు పార్టీ గౌరవిస్తుందని అన్నారు. నా కుమారుడు, మా గ్రామ నాయకులు పార్టీ కోసం చాలా కష్టపడ్డారని అన్నారు. టిడిపి నాయకులు యండ రామారావు మాట్లాడుతూ పదవుల కోసం ఏ రోజు ఆశించలేదని, తన తల్లికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పదవి మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. మమ్మల్ని గుర్తించి ఈ అవకాశం కల్పించిన ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కి ధన్యవాదములు తెలిపారు. మండల అభివృద్ధిలో కీలకపాత్ర పోసిస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తూ మమ్మల్ని ముందుకు నడుపుతున్న డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్యనారాయణకి ధన్యవాదాలు తెలిపారు. తనకు అన్నివిధాలా సహకారం అందిస్తున్న మండల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలు నిర్వీర్యం

## పోరాటంతోనే దళిత హక్కుల రక్షణ






**అక్కయ్యపాలెం, జూలై 26, మేజర్‌న్యూస్:** డిహెచ్ పిఎస్ జిల్లా ఐదవ మహాసభలో జె. వి. సత్యనారాయణమూర్తి ఎస్సీ,ఎస్టీల కోసం ప్రత్యేకంగా చేసిన చట్టాలు రోజురోజుకు నిర్వర్యమవుతున్నాయని

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి ధ్వజమెత్తారు. నగరంలోని అంబేద్కర్ భవన్ లో శనివారం నిర్వహించిన డిహెచ్ పిఎస్ జిల్లా ఐదవ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.పోరాటాలతోనే ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఆ చట్టంతోపాటు ఇప్పుడు చట్టాలను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రం పట్టించుకోవట్లేదని దుయ్యబట్టారు.అనేకమంది ఎస్సీ,ఎస్టీలు ఎలాంటి విచారణ, బేయిలు లేకుండా జైళ్లలో మగ్గుతున్నారని తెలిపారు.కార్పొరేట్లకే ప్రభుత్వం సింహభాగం నిధులను దోచిబెడుతున్నాయని తెలిపారు. హక్కులను హరిస్తే కుర్చీ లాగేస్తామని హెచ్చరిక చేయాలన్నారు.. సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు కె. లోకనాథం మాట్లాడుతూ రాజ్యాంగం మీద నమ్మకం లేని వారు నేడు దేశాన్ని పాలిస్తున్నారన్నారు. రాజ్యాంగానికి ఉన్న గౌరవం జాతీయ జెండాపై ఉండాలని దాని స్థానంలో కాషాయం జండా ముందు పెడుతున్నారని విమర్శించారు. రాజ్యాంగంలో లౌకికవాదం,సామ్యవాదానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పెద్దపేట వేసారని,ఆ రెండింటినీ తీసేసే కుట్ర నేడు సాగుతుందన్నారు. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి,ఆర్ఎస్ఎస్ మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. అందుకే ప్రజలు 240 సీట్లకే పరిమితం చేసారన్నారు.పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో దళితులపై దాడులు జరుగుతున్నా ఆయన స్పందించడం లేదని విమర్శించారు. బి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.వి. ప్రభాకర్, కె.సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో దళితులకు రావలసిన వాటా దామాషా ప్రకారం రావటం లేదన్నారు.ఎస్సీ,ఎస్టీ నిధులు దారిమళ్లు తున్నాయన్నారు. దళితులపై దాడులు ఆడటం లేదని రాజ్యాధికారంతోనే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రామారావు,అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు,ప్రొఫెసర్ అర్జున్, ప్రొఫెసర్ సూరప్పుడు, భీమ్సేన వార్ అధ్యక్షులు కె. చిన్నారావు తదితరులు ప్రసంగించారు.

## రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్

### ఎస్.ఈ శ్యాం బాబు



**గాజువాక, జూలై 26, మేజర్‌న్యూస్:** రాయితీ తో మీ ఇంటి పై సోలార్ రూ ఫ్ టాప్ అమర్చు కో వచ్చని ఏ.పి.ఈ పి డి సి ఎల్ ఎస్ ఇ జి. శ్యాం బాబు స్పష్టం చేశారు . శనివారం 72 వ వార్డు మెహర్ నగర్ లో సోలార్ రూఫ్ టాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ఎస్.ఈ శ్యాం బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూర్య ఘ ర్ యోజన పథకం ద్వారా ఇంటి యజమానులకు సోలార్ రూ ఫ్ టాప్ ఏర్పాటు చేసు కోవడానికి అవ కాశం కల్పించిందని అన్నారు . సోలార్ రూ ఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఆదా అవుతుంది అని అన్నారు. బ్యాంకులు కూడా రుణాలు మంజూరు చేస్తాయని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో ఈ ఈ బి.కె.నాయుడు , డి.ఈ ఈ పార్ధ సారథి. ఏ.ఈ.ఈ అర్.వి.రామకృష్ణ పాల్గొన్నారు . వార్డు కార్పొరేటర్ ఏ. జె.స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మెహర్ నగర్ ప్రతినిధులు రఫీ , కాళీ ప్రసాద్ , ఈశ్వర్ రావు ,అప్పారావు ,సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో బాల్య సంరక్షణ విద్య మెరుగుకు కృషి చేయాలి




**రావికమతం, జూలై 26, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లో ప్రారంభ బాల్య సంరక్షణ విద్య మెరుగకు కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఎం రాజరాజేశ్వరి పిలుపునిచ్చారు. దొండపూడి మత్సవానిపాలెం అంగన్వాడి కేంద్రాల్లో శనివారం ఆమె ప్రారంభ బాల్య సంరక్షణ విద్యపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆటలు, కథలు, పాటలు, బొమ్మలు ద్వారా బాల బాలికలకు ప్రాథమిక విద్య బోధించాలని తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల మధ్య బాల బాలికలకు గ్రహణ శక్తి అధికంగా ఉంటుందని ఈ సమయంలో బోధించిన విద్య . బాల బాలికల ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. పెద్దలపట్ల గౌరవము, శుభ్రత, అంగన్వాడి కేంద్రాల్లో నేర్పించలన్నారు.. బాల బాలికలకు పోషకాహారం అందించే విధంగా తల్లిదండ్రులను చైతన్య వంతులను చేయాలని సూచించారు.

## ఉపాధ్యాయులపై పని భారం తగ్గించాలి

### :యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిబమ్మిడి శ్రీరామమూర్తి




**శ్రీకాకుళంటౌన్, జూలై 26, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల పై పని భారం తగ్గించాలని పొజిషన్ ఐడీ లు క్రియేట్ చేసి రెండు నెలలుగా బకాయ పడ్డ వేతనాలు చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిబమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట కోశాధికారి బి రవికుమార్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్ పాల్గొని ఉపాధ్యాయులచే బోధన కాకుండా యాప్లకు ప్రాధాన్యతిస్తూ పాఠశాల నిర్వీర్యానికి ప్రభుత్వం పని చేస్తున్నదని దీనిని వెంటనే మార్చుకోకపోతే ఆగస్టు ఒకటి నుంచి అన్ని యాప్ లు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అలాగే రెండు నెలల నుండి జీతాలు లేక రాష్ట్రంలో సుమారుగా 65,000 మందికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని దీనిని పరిష్కరించి వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి సూర్యప్రకాశరావు %+% సురేష్ స్వర్ణకుమారి రవీంద్ర యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి %+% గిరిధర్ రాష్ట్ర కౌన్సిలర్లు పి అప్పారావు వై ఉమాశంకర్,%ూ% బాబురావు ఉమా భాస్కరు కోదండ రామయ్య త్రినాధ్ శ్రీను ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి వెండి ఆభరణాలతో అలంకరణ, అన్న ప్రసాదం వితరణ

**గాజువాక, జూలై 26, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీలో గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో శ్రావణమాసం మొదటి స్థిర వారం సందర్భంగా స్వామివారికి వెండి ఆభరణాలతో ప్రత్యేక అలంకరణ, ప్రతి వారం నిర్వహించే అన్న ప్రసాదం వితరణ జరిగినది. పెదగంట్యాడ కోరాడ వాస్తవ్యులు మిత్తన అప్పల రెడ్డి లక్ష్మి దంపతులు వారి



కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో స్వామివారికి వెండి ఆభరణాలు కిరీటం, వామ హస్తం, కటీహస్తము, శంఖు చక్రాలు తిరునామం, పాదుకలు బహూకరించడం జరిగినది. అనంతరం అన్న ప్రసాదం వితరణ నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు , ప్రదీప్ చంద్ర, తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ,పూజలు నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాస రావు , హరిత దంపతులు, హిందూ ధర్మ రక్ష సమితి అధ్యక్షురాలు కొత్తలంక భువనేశ్వరి శర్మ, విగ్రహ దాతలు పెంటకోట నాగేశ్వరరావు, దేవి టీచర్, అప్పల నరసింహ సావిత్రి, దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు, పెంటకోట రాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త శంకర్, పెంటకోట జయమ్మ ,మరియు ఆలయ సేవకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామరాజు నేరచరిత్రపై విచారించండి

(విశాఖపట్నం,జూలై 26)

పలు కేసుల్లో నిందితుడు, కొన్ని కేసుల్లో బెయిల్‌పై తిరుగుతున్న 'ప్రజాప్రతినిధి' పత్రిక ఎడిటర్ పోలవరపు రామరాజు నేరచరితపై విచారణ చేయాల్సిందిగా పత్రిక ముఖంగా పోలీసు అధికారులకు విన్నవించాడు ఆరిలోవకు చెందిన సందీప్. శనివారం ఉదయం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామరాజు కారణంగా తాను ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేశారు. ఆయన మాటల్లో...

ఇటీవల కొంతమంది వ్యక్తులు నా ఎదుగుదలను ఓర్చుకోలేక నన్ను హంతకుడుని, బెయిల్ పైన తిరుగుతున్నానని అధికారులకు, ఆరిలోవ పరిసర ప్రాంత ప్రజలకు అసత్య ప్రచారాలు చేస్తూ వికృతానందం పొందుతున్నారు.ఒక దినపత్రిక చీఫ్ ఎడిటర్ గా విధులు నిర్వహిస్తున్న నాపై పోలవరపు రామరాజు అనే వ్యక్తి నేను కొనుగోలు చేసిన స్థలంపై అసహ్యకరమైన భాషతో వార్తలు రాసి వివిధ వాట్స్ అప్ గ్రూపుల్లో క్లిపింగ్లు పోస్ట్ చేసాడు.విషయం తెలుసుకున్న నేను సదరు రామ రాజు కి ఫోన్ చేసి ప్రశ్నించగా ఇంటిరా మాట్లాడుదాం అని పిలిచి, నేనుకొన్న స్థలం తన పేరు పైన రిజిస్ట్రేషన్ చేయమని వత్తిడి తెచ్చాడు.ఎందుకని ప్రశ్నిస్తే నీకు అమ్మిన వ్యక్తి అసలు ఓనర్ కాదని, అసలు ఓనర్ వేరే ఉన్నారని నాకు రిజిస్ట్రేషన్ చేయకపోతే నీ మీద కేసులు పెడతానని బెదిరించాడు దాని గురించి నేను దాని పూర్తి వివరాలు తెలుసుకోని, రిజిస్ట్రేషన్ కాన్సల్ చేసుకొంటాను కానీ, మీకు రిజిస్ట్రేషన్ చెయ్యనని బదులు ఇచ్చి వచ్చేసాను. తరువాత ఇద్దరు విలేకరులతో నాకు కబురు పంపి తనకు రిజిస్ట్రేషన్ చేయమని వత్తిడి తీసుకువచ్చారు. నేను కుదరదని చెప్పాను.దాదాపు పది రోజులు తరువాత నాకు పోలీస్ స్టేషన్ నుంచి కబురు వచ్చింది. నేను స్టేషన్ కి వెళ్లగా నాపై ఫిర్యాదు వచ్చిందని, రామరాజు ఇంటికి వెళ్లి నువ్వు బెదిరించావని సిఐ గారు వివరణ అడిగారు. నేను సిఐ గారికి వివరణ ఇచ్చాను. ఈ లోపు నేను సైట్ వివరాలు పూర్తిగా తెలుసుకుని, నాకు అమ్మిన వ్యక్తితో ఇది మీది కాదు వేరే ఓనర్స్ ఉన్నారు నేను రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసుకుంటాను నా సొమ్ములు నాకు ఇవ్వమని అడగగా, ఈలోపు రామరాజు నా కమ్మిన వ్యక్తి దగ్గరికి వెళ్లి మీరు నాకు వీడియోలో నేను చెప్పినట్టు మాట్లాడండి మాట్లాడితే తిరిగి సందీప్ మీద కేసు పెడదామని అతని బెదిరించాడు. తప్పుడు రిజిస్ట్రేషన్ చేశావు కాబట్టి మీ మీద కేసు ఉంటుందని రామరాజు చెప్పగా, అందుకు అతను అంగీకరించి నాపైన రామరాజు చెప్పినట్టు తప్పుడు ఆరోపణలు వీడియో రికార్డు చేసి మాట్లాడాడు. నా ఒత్తిడి మేరకు నా కమ్మిన వ్యక్తి నా రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ కు అంగీకరించగా నేను రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించుకున్నాను.



దాదాపుగా ఎనిమిది నెలల తర్వాత నా పైన కేసు నమోద్కైన విషయం నాకు తెలిసింది. నేను ఈ విషయం తెలియగా సిపి గారిని కలిసి మొత్తం జరిగిన విషయం చెప్పగా మరియు దానికి సంబంధించిన పత్రాలన్నీ జత చేసి ఇవ్వగా మేము విచారణ చేస్తామని బదులిచ్చారు. నేను కొనుగోలు చేసే క్యాన్సిలేషన్ చేసుకున్న స్థలాన్ని రామరాజు అనే వ్యక్తి కొనుగోలు చేయగా నేను దాని వివరాలు సేకరించగా అవి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అని వారసులు కూడా సంతకాలు చేయకుండా రిజిస్ట్రేషన్ చేయబడిరదని నేను తెలుసుకున్నాను. నేను మోసపోవడం తప్పైనప్పుడు,రామరాజు భార్య పేరుపైన చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా వప్పవుతుందని నాఅభిప్రాయం. దానిపైన విచారణ జరపాలని కూడా నా మనవి.చివరిగా పోలవరపు రామరాజు అనే వ్యక్తి అసలు ఎవరిని విచారించగా న్యాయస్థానాల్లో పలు కేసుల్లో ముద్దాయి అని అందులో రెండు కేసుల్లో ఆరు నెలల పాటు న్యాయస్థానం శిక్ష విధించిందని తెలుసుకున్నాను. నా దృష్టిలో వచ్చిన 7 కేసుల్లో అతను ముద్దాయని ఈయన జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లో తప్పుడు ఆరోపణలతో అధికారుల పైన, పలుకబడి కలిగిన వారి పైన తప్పుడు కేసులు పెట్టి, బెదిరింపులకు పాల్పడతాడని నేను చాలామంది ద్వారా తెలుసుకున్నాను.గతంలో నేను ఒక పొలిటికల్ పార్టీ లీడర్ మీద అభిమానంతో నేను తిరిగేవాడిని,ఆ సమయంలో నా పైన కూడా పలు రాజకీయకారణాలతో కేసులు ఉండేవి. అవి ఏవి కూడా నా పైన నిరూపణ కాలేదు. సదరు విషయం మీ అందరికీ తెలియపరుస్తూ నాపై చేసే అసత్య ప్రచారాలు నమ్మొద్దని, నేను చట్టానికి లోబడి ఉంటానని తెలియపరుస్తున్నాను. పత్రిక పేరును అడ్డంపెట్టుకుని అందరినీ బెదిరిస్తూ సమాజంలో అనేక అరాచకాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తిపై అధికారులు,పోలీసులు సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నానని సందీప్ వెల్లడిరచారు.

## కార్గిల్ విజయ దినోత్సవంలో ఎమ్మెల్యే ఈశ్వరరావు




**శ్రీకాకుళం, జూలై 26, మేజర్‌న్యూస్:** సైనికుల సేవలను గౌరవించడం దేశమాతను వందనం చేయడంతో సమానమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. కార్గిల్ విజయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో మాజీ సైనికుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశ రక్షణలో సైనికుల త్యాగాలు దేశ ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలిచాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతీయ జెండాకు వందనం చేయడం, వారి త్యాగాలను భావితరాలకు అందించేలా కార్యక్రమాలు నిర్వహించడం మనందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. కార్గిల్ వీరులకు సన్మానం, రక్తదాన శిబిరం. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని సందర్శించి, యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, ఎన్‌సీసీ సభ్యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు దేశ భక్తిని అలవర్చుకోవాలి



**పలాస, జూలై 26, మేజర్‌న్యూస్:** విద్యార్థులు దేశ భక్తిని అలవర్చుకోవాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి కోరారు.పలాస డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్గిల్ యుద్ధ చరిత్రను,భారత సైనికుల త్యాగాలను ఆమె వివరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవానుల ధైర్యసాహసాలను స్మరించుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పారు.విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకుని,దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కొవ్వొత్తుల తో విద్యార్థులు,అధ్యాపకులు కలిసి వీర జవానులకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్.గణపతి రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కార్గిల్ విజయ్ దివాస్ ప్రాముఖ్యతను,సైనికుల నిస్వార్థ సేవలను ఆయన కొనియాడారు.దేశ సరిహద్దులను కాపాడటంలో సైనికుల పాత్ర ఎంతో కీలకమని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,సిబ్బంది,విద్యార్థులు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

## గోవా గవర్నర్ అశోక్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** గోవా రాష్ట్రానికి నూతన గవర్నర్గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, మరియు ఇతరులతో కలిసి ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై అభినందనలు తెలిపారు.

## ప్రపంచంలో మొదటి ఇంటర్ కాంటినెంటల్ కార్డియాక్ రోబోటిక్ సర్జరీ విజయవంతం

**విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** ప్రపంచ వైద్య రంగంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో నిర్వహించిన సొసైటీ ఆఫ్ రోబోటిక్ సర్జరీ వార్షిక సమావేశంలో స్వదేశీగా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా రెండు క్లిష్టమైన ఇంటర్‌కాంటినెంటల్ రోబోటిక్ టెలీ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సలు దాదాపు పది వేల కిలోమీటర్ల దూరం ఉన్న రెండు దేశాల వైద్య బృందాలను అనుసంధానించాయి. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ లో ఉన్న ఐఆర్సీఏడీ ప్రధాన కేంద్రం నుంచి భారత్‌లోని ఇండోర్లో ఉన్న శ్రీ అరబిందో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఐఆర్సీఏడీ నేషనల్ సెంటర్ కు నిర్వహించిన ఈ ఇంటర్‌కాంటినెంటల్ టెలీ సర్జరీలు ఎస్ఎస్ఐ మంత్ర వ్యవస్థ కచ్చితమైన శస్త్రచికిత్సను ఖండాంతరాల్లో అందించగల శక్తిని నిరూపించాయి. మొదటి శస్త్రచికిత్సగా గ్యాస్ట్రిక్ బైపాస్ ను, ఐఆర్సీఏడీ ఇండియా అధ్యక్షుడు, మోహక్ బేరియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్ (ఇండోర్) వ్యవస్థాపకుడు డాక్టర్ మోహిత్ భండారి సుమారు 44 నిమిషాల్లో పూర్తి చేశారు. రెండో శస్త్రచికిత్సగా రోబోటిక్ అట్రియల్ సెప్టల్ డెఫెక్ట్ క్లోజర్ ని, ఎస్ఎస్ ఇన్నోవేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రత్యక్ష టెలీ శస్త్రచికిత్సను ప్రఖ్యాత రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ హుసామ్ హెచ్ బల్కీ మోడరేట్ చేశారు. ఆయన ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ మినిమలీ ఇన్వేసివ్ కార్డియోథొరాసిక్ సర్జరీ అధ్యక్షుడిగా, యూనివర్శిటీ ఆఫ్ చికాగో మెడిసిన్‌లో ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా, రోబోటిక్, మినిమలీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతు పాపారావు..



**నరసన్నపేట, జూలై 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి చెందిన చింతు పాపారావు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమింపబడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు అధికారిక నియామక పత్రాన్ని పాపారావుకు జిల్లా ఇన్చార్జ్ విజయానంద రెడ్డి, జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, ఎచ్చర్ల శాసనసభ్యులు ఎన్. ఈశ్వరరావు చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా చింతు పాపారావు మాట్లాడుతూ జిల్లాలో బిజెపి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ ఇచ్చిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తానని అన్నారు. తనకి అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అట్టాడ రవి బాబ్జి, శవ్వాన ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని లారీ యాజమానులకు జరిమానా



**అచ్యుతాపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై జరిమానాలు విధించినట్లు సీఐ నమ్మి గణేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ అచ్యుతాపురం జంక్షన్లో ఫ్లైఓవర్ నిర్మాణం పనులు జరుగుతున్నందున ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడు తున్నామన్నారు. అయినప్పటికీ పలువురు భారీ వాహనచోదకులు నిబంధనలు పాటించ కుండా ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నందున ట్రాపిక్ కు అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీనిపై పలుమార్లు సూచించనప్పటికీ ఫలితం లేక పోవడంతో లారీ యాజమానులకు జరిమానాలు విధించామన్నారు. ఇకపై నిబంధనలు పాటించని వాహనాలపై మరింత కఠినంగా వ్యవహరిస్తా మని హెచ్చరించారు.

## ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**దేవరాపల్లి, జులై 26, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 4,96,890 చెక్కులను మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా శనివారం అందజేశారు. మండలంలోని తిమిరాం గ్రామానికి చెందిన కోర్రాన సురేష్ కు రూ. 1,80,000 ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కంచిపాటి భువనేశ్వర్ కుమార్ కు 40 వేలు, పెద్దాడ అప్పలరాజుకు 45 వేలు, మారేపల్లి గ్రామానికి చెందిన నెక్కల్ల భాను చంద్రశేఖర్ 40 వేలు చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దొగ్గ దేముడు నాయుడు, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, కొమర బాబురావు, చింతా సాంబమూర్తి, రాయపురెడ్డి ఈశ్వరరావు, వెంకన్నదొర, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్ట్, స్వింగ్ మిషన్ ఆపరేటర్(టైలరింగ్)

**భీమునిపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్ భీమిలిపట్నంలో ఉచితంగా అసిస్టెంట్ బ్యూటీ తెరపిస్ట్, మరియు స్వింగ్ మిషన్ ఆపరేటర్ ( టైలరింగ్) రెండు నెలలు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది కళాశాల ప్రిన్సిపల్ డా. సి హెచ్. మురళీకృష్ణ తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాలు నిండినటువంటి మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు అని నోటిఫికేషన్ విడుదల చేశారు ఆసక్తి గల అభ్యర్థులు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్. అన్నపూర్ణ 9014758949 ను సంప్రదించవలసినదిగా కోరారు.

# గంజాయి అక్రమ రవాణా మూలాలను పరిశోధించాలి.?

- గంజాయి ఇక్కడ ఇచ్చేదెవరు? అక్కడ తీసుకునేదెవరు ?
- ఎక్కడ నుంచి వస్తుంది? ఎక్కడకి వెళ్తోంది?..
- ఎక్కడ దొరికినా విశాఖ ఏజెన్సీకి ముడిపెట్టడం ఎంతవరకు సబబు?
- గంజాయిని అరికట్టాలన్న ప్రభుత్వనిర్ణయం అభినందనీయం
- ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బాలరాజు

**చింతపల్లి, జూలై 26, మేజర్‌న్యూస్:** గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, రవాణా జరుగు మూలాలను పూర్తి స్థాయిలో బయట పడాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని చేయడానికి ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నానని అన్నారు.. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ప్రజలు, యువతపై తీవ్ర ప్రభావాన్ని చూపి స్తున్నాయి అనడంలో ఎలాం టి సందేహం లేదన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు జాడ లేకుండా చూడ డానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు అభినంద నీయమే అయినప్పటికీ, అందుకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పూర్తి స్థాయి లో సహకరించాలన్నారు. అయితే, గంజాయి, మత్తు పదార్థా లు తరలిస్తున్న వారిని పట్టుకొంటు న్న అధికారులు అక్రమ రవాణా, మూలాల్లోకి వెళ్లకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది అన్నారు. మూలాలు నాశనం అయినప్పుడు మాత్ర మే, గంజాయి, మత్తు పదార్థాలను పూర్తిగా అరికట్టడానికి వీలవు తుందన్నారు. కీలక అంశంపై అధికారులు దృష్టి పెట్టకపోవడం చాలా బాధా కరమని ఆయన అన్నారు.ఈ పరిస్థితిలో గంజాయి, మత్తు పదార్థాల రహిత రాష్ట్రం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యలు ఏమేరకు ఫలితాలు ఇస్తాయి ? అన్న అంశాన్ని లోతుగా ఆలోచించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం దేశంలో విశాఖ ఏజెన్సీ పేరు ప్రముఖంగా వినిపిస్తోందని, ఎక్కడ గంజాయి దొరికినా,అది విశాఖ ఏజెన్సీ నుంచి వస్తోంది అని అంటుంటే బాధ కలుగు తుంద న్నారు. ఇది గిరిజనుల మనో భావాలపై దెబ్బ తీస్తుంది అని ప్రభుత్వం గుర్తించాలన్నా రు. కాగా అరెస్ట్ అయిన వారు ఇచ్చిన సమాచారం ఆధారం గా దర్యాప్తు జరిపి, గంజాయి రవాణా చేయ డానికి, గంజాయి ఎవరు ఇస్తున్నా రు? ఎక్కడ నుంచి వస్తోంది? ఎక్కడకి వెళ్తోంది? ఎవరు ఆర్డర్ చేశారు ? అన్న అంశాల పై దర్యాప్తు సంస్థలు, వ్యవస్థ లు పూర్తి స్థాయిలో దృష్టిసారించడం లేదన్నారు.



కోట్లు విలువ చేసే గంజాయి రవాణా వెనుక ఉన్న వారి పేర్లను అధికారు లు ఎందుకు బహిర్గతంచేయడం లేదు ?.రవాణాదారులను అరెస్ట్ చేసి అసలు వ్యక్తులను వదిలేస్తే ఎలా? అని ఆయన అన్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్నవారి వెనుక ఉన్నది ఎవరు? వాటి మూలాలు బయటపడ నంతకాలం అక్రమ రవాణా జరుగు తూనే ఉంటుందన్నారు ఈ క్రమం లోనే గంజాయి రవాణా చేయడానికి వాడుతున్న వాహనాలు మామూలు వాహనాలు కాదని ప్రత్యేక అరలు, సౌకర్యాలు పెట్టి గంజాయి తరలి స్తున్నారని పోలీసులు చెబుతున్నా రు ? ఇంత ఖర్చు పెట్టి గంజాయి అక్రమ రవాణా చేయడం అమాయక గిరిజనుల వల్ల సాధ్యం కాదని అన్నా రు. గిరిజన ప్రాంతం అన్నా, గిరిజను లు అన్నా, ప్రకృతి సంపదకు నిల యాలనీ, కష్టపడి, అటవీ సంపదను కాపాడుకుంటూ నిజాయితీ గా బ్రతకడం మా జీవన విధానం అని అన్నారు. విశాఖ ఏజెన్సీ పై పడిన గంజాయి ముద్ర తొలగిపోవాలని కోరుతున్నా ననిఅన్నారు.అలాగే గంజాయి ఆయిల్ పట్టుకుంటు న్నారు ? ఆయిల్ తయారు చేసే మెషిన్ లు ఎక్కడివి ? అవి ఎలా వస్తు న్నాయి ? ఇలాంటి విషయా లు ఎందుకు బయట పెట్టటం లేదు? అనే అనుమానాలను నివృత్తి చేసి, ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందని, అప్పుడే ఆ బాధ్యత నెరవేరు తుందని ఆశిద్దాం అని ఆయన అభిప్రాయం వ్యక్తంచేశారు.

## ఘనంగా ప్రగడ కోటయ్య 110వ జయంతి



**అచ్చుతాపురం, జూలై 26, మేజర్‌న్యూస్:** చేనేత రంగ అభివృద్ధికి అంకితంగా సేవలందించిన ఉద్యమ నాయకుడు, సహకార సంఘాల స్థాపకుడు ప్రగడ కోటయ్య 110వ జయంతిని అచ్చుతాపురం మండలంలోని శ్రీ భద్రావతి చేనేత పారిశ్రామికుల సహకారం ఉత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర చేనేత సంఘాల ప్రధాన కార్యదర్శి పప్పు రాజా రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా చేనేత అధ్యక్షులు మాడెం సూరి అప్పారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు వానపల్లి సూరిబాబు, మాడెం ఈశ్వరావు, పప్పు గణేష్, నీలం రాంబాబు, కట్టా దుర్గేష్, వానపల్లి రమణ, కాకి వీరాస్వామి, మాడెం అప్పలరాజు, మెనేజర్ మాడెం అప్పారావు, అమూదూరి అప్పలరాజు, మాదాబత్తుల రాజు, పొన్న కోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.పలువురు మహిళా సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రగడ కోటయ్య సేవలను స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ – “చేనేత రంగ పునరుజ్జీవానికి కోటయ్య ఆశయాలే మార్గదర్శకం. ఆయన సేవలు అజరామరంగా నిలుస్తాయి” అని పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలుఅందజేస్తున్న ఏకైక ప్రభుత్వం

### తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఈశ్వరి



**చింతపల్లి, జూలై 26, మేజర్‌న్యూస్:** ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రాజకీయ పార్టీలక తీతంగా అభివృద్ధి, సంక్షేమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. రాజకీయ కురువృద్ధుడు సొలబం క్రినాయుడు కుటుంబంలో ఈ మధ్య చోటు చేసుకున్న విషాదకర సంఘటన నేపథ్యంలో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బెన్నవరం చేరుకున్న ఆమె క్రి నాయుడు సహా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామంలో అన్నవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు గంగరాజు ఆధ్వర్యంలో నిర్వ హించిన సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆ కుటుంబాలకు అందుతున్న పథకాలను గురించి తెలుసు కున్నారు. అదే క్రమంలో పథకాలు పొందేందుకు అడ్డంకిగా ఉన్న విషయాలను ఆయా కుటుంబాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందూరు రాజు, సీనియర్ నాయకుడు కుందూరు వెంకటరావు, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మద్యం షాపును తొలగించాలంటూ
## ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి




**పాతపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని కాలనీకి చెందిన మహిళలు ప్లకార్డులతో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావడంతో స్థానిక మహిళలంతా కలిసి అక్కడకు వచ్చి నిరసన తెలి పారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఎక్సైజ్ సీఐ కె.కృష్ణారావును పిలిపించి హౌసింగ్ బోర్డు కాలనీలోని మద్యం షాపును అక్కడ నుంచి తొల గించాలని చెప్పడంతో మహిళలు వెనుదిరిగారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మహిళలు.

## బాబు ష్యూరిటి- మోసం గ్యారంటీ కార్యక్రమంలో
## :మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని వెంకటాపురం పంచాయతీ కొండలపైన గిరిజన గ్రామమైన హడ్డివాడ నందు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలు వారి అసమర్థ పాలన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పాలనలో జరిగిన అభివృద్ధి గుర్తు చేశారు. గిరిజనులు కూడా సంక్షేమ పథకాలు అంటూ ఏమి తాముకు అందలేదని, కూటమి పాలనలో మోసపోయామని ఆమె వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## మూలపేట పోర్టును సందర్శించిన డీజీ



**సంతబొమ్మాళి, జూలై 26, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్టును రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ) మాదిరెడ్డి ప్రతాప్ శనివారం సందర్శించారు. పోర్టు పనులను పరిశీలించి వివరాలను సేకరించారు. అనంతరం పోర్టు సిబ్బందితో మాట్లాడారు. ఈయనతో పాటు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మోహన్ రావు, నౌపడ ఎస్సై నారాయణస్వామి పోర్ట్ జిఎం శంకర్ ఉన్నారు.

## బాబు సూరిటి మోసం గ్యారెంటీ



**సారవకోట, జులై 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో ధర్మ లక్ష్మీపురం దోస పురం నవతల మాలువ గ్రామాలలో వైఎస్ఆర్సిపి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాసు ఆదేశాల మేరకు శనివారం అధ్యక్షులు వి వంశీకృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమము నిర్వహించారు కూటమి ప్రభుత్వము సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలిలోకి వదిలేసి ప్రజలను మోసగించి మాయమాటలు చెప్పి గెలుచుకొని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు బాడన కృష్ణారావు ఈ సాయి షణ్ముఖరావు కోరుకొండ శంకర్ బాబు జె అనిరుద్రుడు పల్లి శ్రీహరి సాదు కిరణ్ కుమార్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ గల్లంకి వెంకట్రావు మాజీఎంపీటీసీ ఎం కాంతారావు డి ఎల్ డి ఏ మాజీ చైర్మన్ నక్క తులసీదాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాల శ్యామసుందర్రావు మండల పార్టీ ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య పార్టీ నాయకులు కరణం గోవిందరావు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ముద్రించిన కర పత్రాలు ఇంటింటికి పంచి పెట్టారు.

## చంద్రబాబు సారథ్యంలో
## ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూలై 26, మేజర్‌న్యూస్:** చంద్రబాబు సారథ్యంలోనే ఉత్తరాంధ్ర నేతలకు అత్యున్నత గౌరవం లభిస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలోనే కాదు అక్కడి నాయకులను ప్రోత్సహించడంలో కూడా తెలుగు దేశం పార్టీ ముందుంటుందన్న విషయం మరోసారి స్పష్టమైందని అన్నారు. వెనబడిన ఉత్తరాంధ్ర నుంచి అశోక్ గజపతి రాజు కు గోవా గవర్నర్ గా పదవి రావడం,కింజరాపు రామ్మోహన్ నాయుడుని కేంద్ర విమానాయాన శాఖ మంత్రిని చేయడం,సామాన్య కుటుంబం నుంచి వచ్చిన సాధారణ కార్యకర్త కలిశెట్టి అప్పలనాయుడును ఎంపీగా చేయడం తెలుగు దేశం పార్టీకే సాధ్యమని అన్నారు. అశోక్ గజపతి రాజు కు గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణం లాంటిదని చెప్పారు. ఉత్తరాంధ్రలో విద్యాసంస్థల స్థాపనకు, ఆలయాలకు వేల ఎకరాలను దారదత్తం చేసిన అశోక్ గజపతి రాజు కు గత వైసీపీ ప్రభుత్వం మానసిక క్షోభకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి నిజాయతీలకు నిలువుటద్దంలా ఉన్న అశోక్ గజపతి రాజు పై అక్రమ కేసులు పెట్టి వేధించడంతో పాటు వెధవ,యూజ్ లెస్ ఫెలో అంటూ అవమానించడం చాలా బాధాకరం అని అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రను దోచుకోవడమే తప్ప ఇక్కడి నాయకులకు గౌవరం ఇవ్వలేదని,ఇక్కడి ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదని వాపోయారు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పరిశ్రమలను కూడా ఉత్తరాంధ్ర నుంచి జగన్ రెడ్డి అండ్ ముఠా తరిమేసిందని, కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు టీసీఎస్,కాగ్నిజాంట్, గూగూల్ డేటా సెంటర్లు విశాఖకు తరలివచ్చాయని గుర్తు చేశారు. విశాఖలో ఐటీ సెజ్,ఎన్టీపీసీ గ్రీన్, భోగాపురం ఎయిర్ పోర్ట్,విశాఖ స్టీల్ ప్లాంట్,విశాఖ రైల్వే జోన్ ఇలా ఉత్తరాంధ్రకు ఒక్క ఏడాదిలోనే సాధించారని తెలిపారు. ఉత్తరాంధ్ర పరిశ్రమల అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి నిధులు కేటాయించారని,ఇది ఉత్తరాంధ్ర జిల్లాలపై,ఉత్తరాంధ్ర ప్రజలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ఆదరణ, అభిమానానికి నిదర్శనం అని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు.

## డిపార్ట్‌మెంటల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**పాతపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** డిఆర్ఓ వెంకటేశ్వరరావు ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని డీఆర్‌వో ఆదేశించారు. శ్రీ శివాని ఇంజనీరింగ్ కాలేజ్ చిలకపాలెం ఎచ్చెర్ల, కోర్ టెక్నాలజీస్ నరసన్నపేట పరీక్షా కేంద్రాల్లో నిర్వహింపబడతాయి. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ప్రాథమిక చికిత్స, పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సెల్‌ఫోన్లకు ఎలక్ట్రానిక్ పరికరాలు అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు తీసుకొని వచ్చుటకు అనుమతి లేదని, పరీక్షా కేంద్రాల వద్ద కఠిన తనిఖీలు జరుగుతాయని హెచ్చరించారు. అభ్యర్థులను ఉదయం పరీక్షలకు 8:30 నుండి 9:15 వరకు, మధ్యాహ్నం పరీక్షలకు 1:30 నుండి 2:15 వరకు మాత్రమే లోపలికి అనుమతించనున్నట్లు డీఆర్‌వో తెలిపారు. నిర్దేశిత పరీక్షా సమయానికి గంటన్నర ముందుగా కేంద్రంలోనికి అనుమతిస్తారు. పరీక్షల్లో అవకతవకలు జరిగితే సంబంధిత సూపరింటెండెంట్‌లే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ పరీక్షలు ఆగస్టు 1వ తేదీ వరకు కొనసాగనున్నాయి. పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో, ఉదయం 10:00 నుండి 12:00 వరకు, మధ్యాహ్నం 3:00 నుండి 5:00 వరకు జరుగుతాయని ఏపీపీఎస్సీ అధికారులు వివరించారు. ప్రత్యేక అవసరాలు గల అభ్యర్థులకు అదనంగా 20 నిమిషాల సమయం, స్క్రైబ్ సదుపాయం కల్పిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అధికారులైన బి. భోగేశ్వరి, పి. పద్మప్రియ, ఇతర శాఖల ప్రతినిధులు, లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి అమలులో
## మండలాన్ని యూనిట్‌గా తీసుకోండి



**కొత్తూరు, జులై 26, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు లో పంచాయతీ, మరియు మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవాలని మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరును సమీక్షించేందుకు నేరడి పంచాయితీ కేంద్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందానికి మండల వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు లో కూలీలు వేతనాలు బట్టి 40 శాతం మెటీరియల్,60శాతం లేబర్ కాంపొనెంట్ గా తీసుకొని ఏ పంచాయతీలో అవసరమైన పనులకు తీర్మాణం చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు ఆ పంచాయితీ వారే చేసుకొనే విధంగా నిర్ణయం తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర బృందానికి వైస్ యంపిపి లోతుగెడ్డ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం వలన పంచాయితీలు, మండలాల అభివృద్ధి కి నష్టం జరుగుతుందని, అదేవిధంగా మండలాలు, పంచాయతీ లు యూనిట్ గా తీసుకొంటే వాటికి మేలు జరుగు తుందని ఆయన కేంద్ర బృందానికి వివరించారు. ఈ విధంగా చర్యలు చేపడితే స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు అవుతుందని అన్నారు. ఈ విషయం పై సెంట్రల్ టీం సానుకూలంగా స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అన్నారని వైస్ యంపిపి వెల్లడించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని వైస్ యంపిపి కోరారు. నేరడి పంచాయతీ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు అమలు తీరును కమిటీ పరిశీలించింది. ముఖ్యంగా ఉపాధి , వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగం , విద్య , వైద్యం తదితర పథకాలను కేంద్ర బృందం పరిశీలించింది. కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రాజక్ట్ అధికారి కిరణ్ కుమార్, యంపిడిఓ నీరజ, మండల స్థాయి అధికారులు తో పాటు వైస్ యంపిపి యల్ తులసీ వర ప్రసాదరావు, పడాల వెంకట కృష్ణ ఆదినారాయణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో కళ్యాణమండపాలు పూర్తి చేయండి

### మేయర్ కు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి



**భీమునిపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 3వ డివిజన్లో పెండింగ్ లో ఉన్న కళ్యాణమండపాలను పూర్తి చేయాలని జీవిఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు వినతిపత్రం ద్వారా కోరారు. శనివారం మేయర్ ను గంటా నూకరాజు జీవిఎంసీ కార్యాలయంలో కలసి 3వ వార్డులో పెండింగ్ లో ఉన్న పలు పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా గొల్లలపాలెం కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయం దగ్గర నిర్మిస్తున్న కళ్యాణ మండపం మధ్యలో ఆగిపోయిందని ఇది పూర్తి చేయాలని కోరారు. అదేవిదంగా అప్పికొండవీధిలో నూతనంగా కళ్యాణ మండపం కావాలని స్థానికులు కొన్ని ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నారని అన్నారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు అంచనా వ్యయం, ప్లానింగ్ అంతా రెడీ అయిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వలన జాప్యం అవుతుందని అన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్లో స్థానికులు శుభకార్యాలు చేసుకోవడానికి సరైన ఫంక్షన్ హాల్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువలన మధ్యలో ఆగిపోయిన గొల్లలపాలెం కళ్యాణమండపం, నూతనంగా నిర్మించవలసిన అప్పికొండ వీధి కళ్యాణమండపం ఈ రెండింటికి కావలసిన నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని గంటా నూకరాజు కోరారు.

## ఎర్ర బాడ్జీలతో నిరసన తెలిపిన ఎన్ఎంయు కార్మికులు




**నర్సీపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ సంస్థకు ఇవ్వాలనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ నర్సీపట్నంలోని ఆర్టీసీ డిపోలో శనివారం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలిపారు. రాష్ట్రంలోని గవర్నర్ పేట 1 పాత బస్టాండ్ స్థలాలను లులు మాల్ సంస్థకు అప్పగించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండు రోజులపాటు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని నిర్ణయించినట్లు ఎన్ఎంయు డిపో కార్యదర్శి జి ఎస్ నారాయణ తెలిపారు. శనివారం ఉదయం నుండే ఎన్ఎంయు కార్మికులు ఎర్రబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షులు ఆర్ ఎం రాజు, పీకే రావు, కే ఎస్ రావు, మూర్తి, సంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇడదాసరి పేటలో జీవీఎంసీ స్థలమును ఆక్రమించి నిర్మించిన షెడ్డును తొలగింపు



**భీమునివట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ కమీషనర్ వారి ఆదేశాలు మేరకు జోన్-I భీమిలి పరిధిలో ఇడదాసరిపేట ప్రాంతం వద్ద గల లే అవుట్ (ఎల్. పి. నెం.58/2006)కు చెందినటివంటి లే అవుట్ నందు ఉన్న జీవీఎంసి వారికి చెందిన లేఔట్ రిజర్వ ఓపెన్ 49 సెంట్లు స్థలమునందు ఒక వ్యక్తి ఆక్రమించి నిర్మించిన రేకుల షెడ్డు ను ఈ దినము జోనల్ కమీషనర్ జోన్-1 వారు ఆధ్వర్యములో అసిస్టెంట్ సిటీ ప్లానర్ వారు మరియు సిబ్బంది కలిసి సదరు కట్టడమును తొలగించుట జరిగింది. జీవీఎంసీ వారికి చెందిన స్థలములను ఆక్రమించిన యెడల వారిపై తగిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూలై 26, మేజర్‌న్యూస్:** టిడ్కో గృహాలకు విద్యుత్ సరఫరాతో పాటు కోసంగిపురం జంక్షన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.పలాస మండలం బొడ్డపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న టిడ్కో గృహాలు వద్ద రూ. 4.50 కోట్లు వ్యయంతో నిర్మాణం చేపట్టిన సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ ను శనివారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి నాలుగు వేలు విద్యుత్ కనెక్షన్లుకు విద్యుత్ సరఫరా చేస్తున్నారని,రానున్న సమయంలో ఎంఐజి లే అవుట్,రామకృష్ణ పురం గృహాలు,కోసంగి పురం జంక్షన్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని చెప్పారు. వ్యాపారులు,ప్రజలకు ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సరఫరా చేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పలాస విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో రూ. 2.70 కోట్లు వ్యయంతో సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం సూర్యఘర్ పథకం పై ప్రత్యేక దృష్టి సారిస్తుతుందని,రాయితీ పై సూర్య ఘర్ పథకం ద్వారా ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఇ ఎన్ కృష్ణమూర్తి,పలాస విద్యుత్ శాఖ ఇఇ జి యజ్ఞేశ్వరరావు,డిఇ ఐ కృష్ణమూర్తి, డిఇ పి ఆనంద్ ఎఇలు వివేకానంద నాగభూషణ రావు,ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు,మల్లా శ్రీనివాసరావు,టంకాల రవిశంకర్ గుప్తా, వంకల కూర్మరావు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచేందుకే బంగారు కుటుంబాలు ఎంపిక



**పలాస, జూలై 26, మేజర్‌న్యూస్:**ఢకూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచేందుకే బంగారు కుటుంబాలు ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నామని పలాస ఎంపిడిఓ వసంత కుమార్ అన్నారు.పలాస మండలం అమలకుడియా,అల్లుకోల గ్రామాల్లో శనివారం బంగారు కుటుంబాల ఎంపిక పట్ల గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేదలను గుర్తించి అటువంటి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం,విద్యా,వైద్య రూపంలో సహాయం అందించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఇప్పటికే గ్రామాల్లో పేదలను గుర్తించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి,డిప్యూటీ ఎంపిడిఓ మెట్ట వైకుంఠ రావు,పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతం పట్టభద్రుల దినోత్సవం

### 3513 మంది విద్యార్థులకు స్నాతకోత్తర పట్టాలు అందజేత



**పిఎం పాలెం, జులై 26, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పట్టభద్రుల దినోత్సవాన్ని (గ్రాడ్యుయేషన్‌డే) ను శనివారం ఘనంగా నిర్వహించారు. విశాఖ ప్రాంగణం నుంచి 2024-25 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 3377 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 136 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి), అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు 48 మంది విద్యార్థులకు బంగారు పతకాలను పట్టభద్రుల దినోత్సవంలో అందజేశారు. ఉత్తమ పరిశోధనలకు గాను ఈసిఇ విభాగం అధిపతి డాక్టర్ పి.భరణి చంద్ర కుమార్ అవార్డు అందుకోగా, జీవ శాస్త్ర విభాగం నుంచి డాక్టర్ పి.శాంతిలత ఉత్తమ పరిశోధకురాలిగా అవార్డు అందుకున్నారు. పట్టభద్రుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హజరైన బోష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రం అధిపతి, సంస్థ ఉపాధ్యక్షుడు ఎన్.నారాయణ్ మాట్లాడుతూ దేశంలో యువ నైపుణ్యాలకు అవకాశాలకు మధ్య 80 శాతం అంతరం ఉందన్నారు. ప్రతి తరంలో సాంకేతికత మారుతున్న విధంగా ప్రస్తుత తరంలో కృత్రిమమేధ కొత్త అవకాశాలకు తలుపులు తెరిచిందని పేర్కొన్నారు. కేవలం ఇంజనీరింగ్ మాత్రమే కాకుండా ఫార్మశీ, లా, వైద్య రంగాలలో కృత్రిమ మేధ వినియోగం పెరుగుతోందన్నారు. ప్రపంచంలో యువతరం అధికంగా గల భారత దేశం రానున్న రోజులలో కీలక పాత్ర పోషించనున్నదని తెలిపారు. పరిశ్రమలు, కార్పోరేట్ రంగం, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు నేటితరం పరిష్కారం చూపాలని అందుకు నూతన సాంకేతికతపై పట్టు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ విలువలతో కూడిన బోధనతో పాటు అత్యున్నత స్థాయి పరిశోధకులను ప్రోత్సహించడం తమ లక్ష్యం అని తెలిపారు. ర్యాంకింగ్‌ల కోసం అడ్డ దారులు తొక్కకుండా నిజాయితీ గల విశ్వవిద్యాలయంగా విద్యార్థుల సమాజ ప్రగతి కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడిరచారు. కృత్రిమ మేధ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగాలు పెద్ద ఎత్తున కోల్పోతున్నా అంతే స్థాయిలో నూతన అవకాశాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు. యువతరం ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్త అవకాశాలను అందుకుని ఉద్యోగాలను సృష్టించే దిశగా ఆలోచన చేయాలన్నారు. సంపాదించడం ఒక్కటే లక్ష్యంగా కాకుండా సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇచ్చే బాధ్యత గల నవతరం దేశానికి అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎమ్. గంగాధర రావు, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 26, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు 2025-2026 సంవత్సరానికి గాను శాసనసభ శాసనమండలి సంయుక్త కమిటీలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా లిరాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ సభ్యులుగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ని నియమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీలో సభ్యునిగా నియమింపబడినందున వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేయడానికి అవకాశం కలిగిందని, ఈ అవకాశాన్ని కల్పించినందుకు శాసనసభ సభాపతికు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాలకు చంద్రబాబు తూట్లు



**మెలియాపుట్టి, జూలై 26, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు చంద్రబాబు తూట్లు పొడవడంతో రాష్ట్రంలోని పేదల బాధలు వర్ణానాతీతమని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని ఎత్తయిన కొండలలో హద్దివాడా గిరిజన గ్రామములో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు. వైసిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వీడియో రూపంలో వివరించారు. చంద్ర బాబు 142 హామీలు ఇచ్చారని, వాటిని నమ్మిన సామాన్య ప్రజానీకం గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోవడం దారుణమన్నారు. హామీలు బుట్టదాఖలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ప్రజలకు సంక్షేమం అందక, గ్రామాలు అభివృద్ధి చెందక రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందన్నారు. సంపద సృష్టి స్తానని చెప్పిన చంద్రబాబు కూటమి నాయకుల వరకే సంపద సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు.జగనన్న పాలనలో గిరిజనుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేశారు అన్నారు. మరలా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయముని రావు, భాస్కర్ దాస్ వైసీపీ నాయకులు , గిరిజనులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయ ఏవోగా నారాయణరావు



**కోటబొమ్మాళి, జూలై 26, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారిగా ఏపిపిఆర్ఎంఈఏ సంఘం జిల్లా అద్యక్షుడు కిల్లారి నారాయణరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పనిచేసిన మంగరాణి గత నెల30న ఉద్యోగ విరామణ చెందడంతో ఆమె స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు. నారాయణరావు ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మర్యాదపుర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కూటమి సుపరి పాలనతో తొలి అడుగు



**డుంబ్రిగుడ, జూలై 26, మేజర్‌న్యూస్:** మండలంలో అరమ పంచాయతీ బడిమెల గ్రామంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర ఇంటింటికెళ్లి కరపత్రాలను అందజేస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని గిరిజన కుటుంబాలకు వివరించారు. సీసీరోడ్లు, తాగునీరు, గృహాలు మంజూరు చేసి కష్టాలను తీర్చాలని గ్రామస్థులు వేడుకున్నారు. అయిదేళ్ల వైకాపా పాలనతో గ్రామాలు అభివృద్ధి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అభయమిచ్చారు. టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరావు, మాజీ సర్పంచి సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జి నాగరాజు, నాయకులు కోగేశ్వరరావు, వెంకటరావు, సిద్దు, బాలుదొర పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల భారానికి వ్యతిరేకంగా పోరాడుదాం!

### సిపిఐ పార్టీ పిలుపు

### స్మార్ట్ మీటర్లు వద్దు ప్రజలపై భారం మోపకండి



**గోపాలపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న స్మార్ట్ మీటర్ పై పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపునిచ్చింది చంద్రబాబు తలకెత్తుకున్న నాటి ప్రపంచ బ్యాంకు విధానాలే - నేటి మోడీ ప్రజా వ్యతిరేక 2022 విద్యుత్తు బిల్లు విధానాలు స్మార్ట్ మీటర్లు వద్దని ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(యం.యల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్రచురించిన కరపత్రం విడుదల చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వివిధ వర్గాల ప్రజలకు 176 వాగ్దానాలు చేసింది. మొత్తం ప్రజలందరికీ సంబంధించిన వాగ్దానాలు అందులో రెండు ఉన్నాయి. విద్యుత్తు బిల్లుల భారాలు తగ్గింపు ఒకటి కాగా పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించడం రెండవది. హామీలను అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ ఘోరంగా విఫలం అయింది. పైగా విద్యుత్ చార్జీలను తగ్గించక పోగా 2023-2024 ఇంధన వినియోగ సర్దుబాట్లు చార్జీల పేరుతో 9,412 కోట్ల రూపాయల భారాలను రాష్ట్ర ప్రజలపై వేసింది. ఇందులో ముందుగానే యూనిట్ కి 40 పైసలు చొప్పున ఎలాంటి అనుమతులు లేకుండా ట్రూ అప్ చార్జీలతో పాటు 2023లో 2024లో రన్నింగ్ లోనే అదనంగా వసూలు చేశారు. అలా వసూలు చేసిన 2869 కోట్ల రూపాయలు పోను ఇప్పుడు 6543 కోట్ల రూపాయలను ట్రూ అప్ చార్జీలుగా ఇప్పుడు వసూలు చేస్తున్నారు. ఈ టిడిపి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం యొక్క బందిపోటు దోపిడీ ఇక్కడితో ఆగలేదు. స్మార్ట్ మీటర్ల పేరుతో మరో దోపిడీ తెరమీదకు ప్రజలపై వేల కోట్ల రూపాయలను భారాలను వేస్తూ, తెచ్చింది. స్మార్ట్ మీటర్లు కేవలం ఆర్థిక భారాన్ని సంబంధించినది మాత్రమే కాదు, అది మన గృహ విద్యుత్తు వినియోగాన్ని సుదూరం ప్రాంతం నుండి కంట్రోల్ చేయగలిగే ఒక పరికరం. ఇది అన్ని రకాలుగా ప్రజలకు నష్టదాయికం అందుకే ఈ స్మార్ట్ మీటర్లు భూతాన్ని వ్యతిరేకించాల్సి అవసరం ప్రజల అందరికీ ఉంది. టిడిపి అధికారానికి రాకముందు ట్రూ అప్ చార్జీలను వ్యతిరేకించడమే కాకుండా, రైతుల పొలాల్లోని విద్యుత్తు మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగింపును టిడిపి జనసేన పార్టీలు వామపక్ష పార్టీలకు మించి తీవ్రంగా వ్యతిరేకించాయి. నేటి విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని, తెలుగుదేశం మీకు అండగా ఉంటుందని పిలుపునిచ్చాడు. కానీ టిడిపి కూటమి అధికారానికి వచ్చాక ఈ విషయంపై వైసిపి అడుగుజాడల్లోనే నడుస్తున్నది. అంతకు మించిన విద్యుత్తు బారాలను వేస్తున్నది. తాము పగలగొట్టాలన్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇప్పుడు పొలాలకు, షాపులకు, ఇళ్లకు బిగించేందుకు వారి సిద్ధమై, ఓటేసిన ప్రజలను పచ్చి మోసం దగా చేస్తున్నారు. బరితెగించి, బాహాటంగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న నయవంచనకు వ్యతిరేకంగా ట్రూ అప్ చార్జీలను ఈ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ప్రజలపై మోపుతున్న ఈ భారాలను తిప్పికొడుతూ ప్రజలందరూ ఈ ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ ప్రత్యక్ష ఆందోళనా కార్యక్రమాలకు దిగాలని కె. నిర్మల, సిపిఐ(యం.యల్) న్యూడెమోక్రసీ విశాఖ - విజయనగరం జిల్లాల ఏరియా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.

## తప్పుడు హామీలుతో మోసం చేశారు




**కోటబొమ్మాళి, జూలై 26, మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు తప్పుడు హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు ప్రజలకు మోసం చేశారని మండల వైసిపి నాయకులు అన్నారు. వైయస్సార్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ పిలుపు మేరకు బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ, రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని , చిన్న హరిశ్చంద్ర పురం గ్రామంలో నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గడచిన ఎలక్షన్లో బాబు ఇచ్చిన మోసపూరిత హామీలు పైన, రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, ప్రజలను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హేమసుందరరాజు, ఎంపీపీ రోణంకి ఉమామల్లయ్య, జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నటపు రామారావు, సర్పంచ్ గురువిల్లి కేశవరావు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ వి డి ఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్ల స్టాల్స్ సందర్శించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి ,జూలై 26, మేజర్‌న్యూస్:** షేర్ పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం షేర్ 30 వసంతాల సందడి 30 వేల సంకల్పాల సవ్వడి ఆవిర్భావం నుంచి ఆత్మవిశ్వాసం వరకు షేర్ మహిళల మహోత్సవాల విజయ ప్రయాణం 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణమండపంలో శారద వ్యాలీ డెవలప్మెంట్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా షేర్ మాక్స్ లోని మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను సందర్శించి వారిని ఉత్తేజపరిచే విధంగా కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ శారదా వాలి డెవలప్మెంట్ సొసైటీ సమితి నీ శారదా నది పరివాహక ప్రాంతంలో పుట్టినిదిగా 30 ఏళ్లుగా సజీవంగా అభివృద్ధి చెందుతూ 30 వేల మంది వరకు చేరిందంటే ఆ శారదమ్మా తల్లి అనుగ్రహం అని అన్నారు. స్త్రీని ఆదిపరాశక్తిగా పోలుస్తూ స్త్రీ ఎక్కడైతే గౌరవింపబడతారో, ఎక్కడైతే స్త్రీ అభిమానింపబడతాదో ఆ సమాజం, ఆదేశం, ఆ భూమి అభివృద్ధి చెందుతుంది అన్నారు. స్త్రీ శక్తి కూడా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నిలబడాలని పంచాయతీలో 33% రాజ్యాంగం లో పొందుపరిచారు. చట్టసభల్లో కూడా 33% రిజర్వేషన్ కల్పించే విధంగా అడుగులు పడాలని అన్నారు. శ్రీ శక్తిని గొప్ప ఆర్థిక శాస్త్రవేత్తగా, భూదేవంత ఓర్పు సహనం ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి డి ఎస్ సంఘ సభ్యులు, మరియు పలువురు రైతులు కు టమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు



**పరవాడ, జూలై 26, మేజర్‌న్యూస్:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటి రామ్ కీ కమర్షియల్ హబ్ లో కొలువై ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజలలో శనివారం మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దర్శించుకున్నారు.మూడు రోజులు పాటు జరగనున్న అమ్మవారి వార్షికోత్సవాల్లో భాగంగా రామ్ కీ యాజమాన్యం ఆహ్వానం మేరకు బండారు విశిష్ట అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలుస్వీకరించారు. ఎమ్మెల్యే బండారుకు విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లాల్ కృష్ణ తో పాటు యాజమాన్య పెద్దలు ఘన స్వాగతం పలికారు .వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో స్వాగతించి గోత్రనామాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ప్రతియేటా రాజరాజేశ్వరి అమ్మవారి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.బండారుతో పాటు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు,తెదేపా నాయకులు రొంగలి గోపాలకృష్ణ,మేడిశెట్టి బాలాజీ నాయుడు, లోకి రెడ్డి అభి నాయుడు,బంధం వెంకటరమణ,ఇందల కొండలరావు,కలిదిండి రామకృష్ణరాజు,గొర్లి శ్రీనివాస్,పైల చిన అక్కునాయుడు,గొర్లి శ్రీనివాసరావు,బొండా తాతారావు,దాట్ల గణేష్ రాజు,గండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కసింకోట ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ కాలేజీకి మంచి రోజులు

## ఇకపై అన్ని ఖర్చులు భరించేందుకు ముందుకు వచ్చిన ఏపీ ఈపీడీసీఎల్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 26, మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కృషితో కసింకోట ఆర్ఇసిఎస్ పాలిటెక్నికల్ కాలేజీకి మంచి రోజులు వచ్చాయి గతంలో ఆరేసిఎస్ సహకార రంగంలో ఉన్నప్పుడు ఏర్పాటుచేసిన పాలిటెక్నికల్ కాలేజీని ఆర్ ఎ సి ఎస్ నిధులతో నడిపేవారు అయితే ఇటీవల ఆర్ఇసిఎస్ ఏపీ ఈపీడీసీఎల్ లో మిలీనమైన తర్వాత పాలిటెక్నికల్ కాలేజీ నడపడానికి నిధులు లేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక పలు ఇబ్బందులు పడుతూ ఉంటే స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషితో ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ ,జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ లతో ప్రత్యేకంగా సమావేశమై పాలిటెక్నికల్ కాలేజీ నిర్వహణ మొత్తం ఏపీ ఈపీడీసీఎల్ చూసుకునే విధంగా ఒప్పించారని స్థానిక జనసాని పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ నాయకులు శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆర్ ఇ సి ఎస్ పాలిటెక్నికల్ కాలేజీని నడిపించేందుకు ఏర్పాటు చేయడంపై తామంతా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కసింకోట ఆర్ఇసిఎస్ పాలిటెక్నికల్ కాలేజీకి మంచి రోజులు వచ్చేయని హర్షం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి బావి తెలుగుదేశం నాయకులు గొంతుని శ్రీను, నూకలమ్మ దేవస్థానం చైర్మన్ పీల గొల్ల బాబు, జనసేన నాయకులు జగదీష్ బంటు రవి దూలంగోపి తదితరులు పాల్గొన్నారు .

# ఆపరేషన్ లంగ్స్ తో ఆక్రమణల తొలగింపు

## - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు




**విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:**మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల లే అవుట్ లలో ఆక్రమణకు గురైన ఓపెన్ స్పేస్ లను ఆపరేషన్ లంగ్స్ (లంగ్స్ - లైఫ్ టు అర్బన్ గ్రీన్ స్పేసెస్ ) తో చేపట్టిన కార్యచరణలో శనివారం నగరంలో 15 రిజర్వు ఓపెన్ స్పేస్ లలోని ఆక్రమణ లు గుర్తించి వాటిని పట్టణ ప్రణాళిక విభాగం తొలగించిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శనివారం తెలిపారు. జూలై 24వ తేదీన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి పట్టణ ప్రణాళిక విభాగం పై సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆ సమీక్షలో విశాఖ నగరంలో అన్ని జోన్లలో లేఔట్ లో ఉన్న ఓపెన్ స్పేస్ లను ఆక్రమణలకు గురవుతున్నందున వాటిని గుర్తించి కాపాడే దిశగా ప్రత్యేక ఆపరేషన్ కార్యక్రమం చేపట్టి ఆక్రమణలు తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు కమిషనర్ , మేయర్ గా తను ఆదేశాలు జారీ చేయడం అయినదని మేయర్ తెలిపారు. విశాఖ నగర మేయర్ ఆదేశాలకు అనుగుణంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ప్రత్యేక బృందం శనివారం ఆపరేషన్ లంగ్స్ పేరుతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు తెలిపారు. ఈ ఓపెన్ స్పేస్ ఆక్రమణల తొలగింపులు జోన్ 1 లో సంగివలస, జోన్ -2 నందు ప్రశాంతి నగర్, టీచర్స్ లే అవుట్, డి. ఆర్ .కె .రాజు టౌన్ షిప్ లే అవుట్, కొమ్మాది, జోన్ -2 నందు గ్లోబల్ స్కూల్ వెనుక వైపు కొత్త పాలెం, మధురవాడ మరియు ఏ.ఎస్. ఆర్.నగర్, జోన్ -3 నందు ఈస్ట్ పాయింట్ కాలనీ, హెచ్.బి. కాలనీ లే అవుట్ మరియు నక్కవాని పాలెం లే అవుట్, జోన్ -5 నందు మంత్రిపాలెం లే అవుట్ , జోన్ -6 నందు లంకెలపాలెం మరియు శివాజీ నగర్ లే అవుట్ మరియు గోదావరి టౌన్ షిప్ నరవ తో కలిపి మొత్తము 15 రిజర్వు ఓపెన్ స్పేస్ ల లోని ఆక్రమణలను గుర్తించి సంబందిత పోలీసు వారి సహకారము తో సదరు ఆక్రమణలను శనివారం ఒక్కరోజులోనే ఆపరేషన్ లంగ్స్ కార్యచరణ చేపట్టి పూర్తిగా తొలగించడమైనదని చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర్ రావు తెలిపారు. ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో సంబందిత జోనల్ కమీషనర్లు, సహాయ ప్రణాళికాధికారులు, ప్రణాళికా విభాగము సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు తెలిపారు.

# నేడు దేవి స్వీట్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం




**విశాఖపట్నం, జూలై 26, మేజర్‌న్యూస్:** వందేళ్లకు పైగా ఘన చరిత్ర ఉన్న విజయనగరం వారి దేవి స్వీట్స్ మూడవ బ్రాంచ్ విశాఖ నగరంలోని సీతమ్మదార లో ఆదివారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా సంస్థ అధినేత హల్వాయి భరత్ కుమార్ మాట్లాడుతూ తన తాతగారు అయినటువంటి హల్వాయి విశ్వనాధ్ ప్రసాద్ వంద సంవత్సరాల క్రితం విజయనగరంలో దేవి స్వీట్ షాప్ ప్రారంభించారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు కస్టమర్ల అభిమానాన్ని విజయనగరం వారి దేవి స్వీట్స్ పొందుతూ వచ్చినట్టు చెప్పారు. తాము తయారు చేస్తున్న నాణ్యత తో కూడిన రుచికరమైన స్వీట్లను విశాఖ ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖలో జగదాంబ వద్ద తమ బ్రాంచ్ ఉందన్నారు. కస్టమర్ల కోరిక మేరకు సీతమ్మధారలోని నూతన బ్రాంచ్ ను ఆదివారం ప్రారంభిస్తున్నట్లు వివరించారు. తమ సంస్థ అభ్యున్నతకు తోడ్పాటు అందిస్తున్న ప్రతి కస్టమర్ కు ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. మా విజయనగరం వారి దేవి స్వీట్స్ నూతన బ్రాంచ్ ను ప్రారంభానికి పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్టు విశ్వనాథ్ భరత్ తెలిపారు. కాగా దేవి స్వీట్స్ నూతన బ్రాంచ్ ప్రారంభానికి 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారి దంపతులకు హల్వాయి విశ్వనాథ్ భరత్ ఆహ్వానించారు.

# జర్మనీలో ఉద్యోగ అవకాశాలు

## - ఎస్సీ, ఎస్టీ మహిళలకు అరుదైన అవకాశం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 26, మేజర్‌న్యూస్:** జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ మహిళలకు జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి. రమానందం ఒక ప్రకటనలో తెలిపారు. బీ.ఎస్సీ నర్సింగ్ లేదా జీ.ఎన్.ఎం. కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు జర్మన్ భాషలో శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు గరిష్టంగా 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి. అలాగే, బీ.ఎస్సీ నర్సింగ్ అభ్యర్థులు కనీసం 2 సంవత్సరాల క్లినికల్ అనుభవం కలిగి ఉండాలి. జీ.ఎన్.ఎం. కోర్సు పూర్తి చేసిన వారు కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. అభ్యర్థులు తమ అర్హత ధ్రువీకరణ పత్రాలను స్కాన్ చేసి ఆగస్టు నెల 7 వ తేదీ లోగా scwelfareanakapalli@gmail.com కు పంపాలని, మరిన్ని వివరాలకు 9281438910 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విజన్ ప్రణాళికపై ప్రత్యేక సమావేశం




**అనకాపల్లి ప్రతినిధి, జూలై 26, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధ్యక్షతన నియోజకవర్గం విజన్ ప్రణాళిక సమావేశంను శనివారం స్థానిక ఎస్సార్ శంకరన్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో నిర్వహించారు. అనకాపల్లి నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు కొరకు జరిగిన ఈ సమావేశంలో ఆర్డీవో అయేషా, ఎమ్మార్వో లు అప్పారావు, తిరుమల రావు,ఎంపీడీవో ఆశాజ్యోతి,మరియు అనకాపల్లి కసింకోట మండలాధికారులు, తదితరులు పాల్గొన్నారు.